

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-6-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 142 పేజీలు: 16 వెల: 6.50


సీఫుడ్స్‌లో అమ్మోనియా గ్యాస్ లీక్: ఏడుగురి మృతి 5లో

సొలిసిటర్ జనరల్‌గా తుషార్ మెహతా పునర్నియామకం

## శత్రువును నిర్జించే 3 భారీ యుద్ధనౌకలు

### నావికాదళంలోకి ప్రవేశపెట్టిన ప్రధాని మోడీ

### పూర్తి స్వదేశీ సాంకేతికతతో రూపకల్పన

### దేశీయ రక్షణ సామర్థ్యానికి నిలువెత్తు నిదర్శనం: ప్రధాని




ఆదివారం కోల్‌కతాలోని శ్యాంప్రకాష్ ముఖర్జీ పోర్టులో మూడు నౌకలను కమిషనింగ్ కార్యక్రమంలో ప్రధాని మోడీ, నేవీ చీఫ్ కృష్ణ స్వామినాధన్, గవర్నర్ రవి, సిఎం సువేందు అధికారి

**కోల్‌కతా, జూన్ 21:** భారత రక్షణ రంగంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆత్మనిర్భర్ భారత్ సంకల్పంతో పూర్తి స్వదేశీ సాంకేతికతతో తయారైన మూడు అత్యాధునిక యుద్ధనౌకలు ఒకేసారి భారత నౌకాదళంలోకి అడుగుపెట్టాయి. దేశీయ రక్షణ సామర్థ్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఐఎన్ఎస్ దూనగిరి, ఐఎన్ఎస్ సంశోధక్, ఐఎన్ఎస్ అగ్రయ్ యుద్ధనౌకలను ప్రపంచ హైడ్రోగ్రఫీ దినోత్సవ సందర్భంగా కోల్‌కతాలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోర్టులో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా వైభవంగా కమిషనింగ్ చేశారు. ఈ మూడు నౌకలు యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక కార్యకలాపాల్లో నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ బెంగాల్ గడ్డపై ప్రశంసల జల్లు కురిపించారు. భారతదేశ ఆలోచనలకు కొత్త దిశానిర్దేశం చేసి, దేశ పునరుజ్జీవనానికి ఊతమిచ్చిన గొప్ప భూమి బెంగాల్ అని కొనియాడారు. శతాబ్దాలుగా సముద్ర మార్గం ద్వారా భారతదేశాన్ని ప్రపంచంతో అనుసంధానించడంలో ఈ ప్రాంతం కీలక పాత్ర పోషించిందన్నారు. స్వయంసమృద్ధ, సురక్షితమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ఇదొక మైలురాయని ఆయన అన్నారు. జూన్ 21న ప్రపంచ హైడ్రోగ్రఫీ దినోత్సవం రోజే, దేశంలోనే అత్యంత అధునాతన హైడ్రోగ్రఫీ నౌక ఐఎన్ఎస్ సంశోధక్‌ను నౌకాదళంలోకి ప్రవేశపెట్టడం ఒక అద్భుతమైన కాకతాళీయమని మోడీ చెప్పుకొచ్చారు. కొన్నేళ్ల క్రితం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జాతికి అంకితం చేసినప్పుడు సముద్ర శక్తిలో భారత్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి నేటి వరకు సాగిన ఈ ప్రయాణం >>2



ఆదివారం కోల్‌కతాలో జరిగిన యోగా దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోడీ - '2'లో



ఆదివారం విజయవాడలో జరిగిన యోగా దినోత్సవంలో రామ్‌దేవ్ బాబాతో కలిసి యోగాసనాలు వేసిన సిఎం చంద్రబాబు

# గ్రామాల్లో యోగా మందిరాలు

- సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం
- ఆగస్టు 15 నుంచి రాష్ట్రమంతా సంజీవని
- భారత్ శక్తిని ప్రపంచానికి చాటుతున్న ప్రధాని మోడీ
- తిరుపతిలో యోగాంధ్ర 2027
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని చొరవతో 190 దేశాల్లో యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రపంచానికి భారత్ విశ్వగురు ప్రపంచానికి మార్గనిర్దేశం చేయగలిగేది భారత్ అని వ్యాఖ్యానించారు. యోగా దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సిఎం చంద్రబాబు యోగాంధ్ర లోగో ఉన్న చొక్కా ధరించి పాల్గొన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో ప్రముఖ యోగా గురు రామ్ దేవ్ బాబా వివిధ ఆసనాలు వేయించారు. ప్రాణాయామం, అనులోమ, విలోమ పద్ధతుల్లో సిఎం చంద్రబాబు >>2



## బోయపాడు చేపల మృతిపై విచారణ జరపండి

### డి.సిఎం పవన్ ఆదేశం

**విజయవాడ జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా బోయపాడు తీర ప్రాంతంలో చేపలు మృతి చెందినట్లు వచ్చిన సమాచారంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ వాకబు చేశారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏపి కాలుష్య నియంత్రణ మండల సభ్య కార్యదర్శిని ఆదేశించారు. చేపల మృతికి గల కచ్చితమైన కారణాలను అన్వేసించేందుకు శాస్త్రీయ పరిశోధనలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి, మత్స్య శాఖ అధికారులు, మెరైన్ సైంటిస్టులకు సూచించారు. దీనిపై నిపుణులతో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. చేపలు మృతి చెందిన ప్రాంతంలో నీటి నమూనాలు, మృతి చెందిన చేపల శాంపిల్స్ సేకరించి ఇప్పటికే పరీక్షల నిమిత్తం పంపారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో విచారణ పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి దిశానిరేద్శం చేశారు. సముద్ర జీవ వైవిద్యంన, పర్యావరణ సమతుల్య పరిరక్షణ, మత్స్యకారుల జీవనపోధి సంరక్షణ. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశాలుగా ముందుకు తీసుకువెళ్తుందని తెలిపారు. బోయపాడు తీరంలో పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని శాస్త్రీయ నివేదికలు అందిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




## ప్రశాంతంగా 'నీట్'

### 185 కేంద్రాల్లో పరీక్ష రాసిన విద్యార్థులు

**విజయవాడ, జూన్ 21,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నీట్ యూజీ పునఃపరీక్షకు ఆదివారం ప్రశాంతంగా ముగిసింది.రాష్ట్రవ్యాప్తంగా 27 పట్టణాల్లోని 185 కేంద్రాల్లో నీట్ రీఎగ్జామ్ నిర్వహించారు.. ఈ పరీక్షకు 65,790 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉంది. అయితే దాదాపు అంతా పరీక్షకు హాజరైనట్లు భావిస్తు న్నారు. సాధారణ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.15 వరకు, దివ్యాంగ అభ్యర్థులు సాయంత్రం 6.20వరకు పరీక్ష రాసేఅవకాశంకల్పించారు. విజయవాడలో అత్య ధికంగా 31 కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిం చారు.. విశాఖలో18, కర్నూలులో16, గుంటూరులో 14, కాకినాడలో 11 కేంద్రాలు, తిరుపతి, రాజమహేంద్రవరం, నెల్లూరులో 9, కడపలో 8, అనంతపురంలో 7, విజయ నగరం, ఒంగోలు, ఏలూరులో 6 చొప్పున నీట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా. అన్ని చోట్ల కట్టుదిట్టమైన ఏర్పాట్లు నడుమ పరీక్ష జరిగింది.

## బ్రహ్మానాయుడుపై మరో కేసు నమోదు

**వినుకొండ రూరల్.21 ప్రభాతవార్త:** అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించిన వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాదులోని గండిపేటలో నకిలీ పత్రాలు సృష్టించి ఉన్నత అధికారుల సంతకాలు ఫోర్జరీ ప్రభుత్వ నకిలీ జీవోలు సృష్టించి ,సుమారు 1500 కోట్ల విలువైన ,పది ఎకరాల ప్రభుత్వ భూమిని, స్వాహా చేశారని ఆరోపణల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే, కోర్టులో బ్రహ్మనాయుడుని హాజరపరచగా 14రోజులు రిమాండ్ అనంతరం బ్రహ్మనాయుడుని షర తులతో కూడిన బెయిల్‌పై >>2

# రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

### నేటి నుంచి కీలకాంశాలపై నివేదికలు విడుదల

### 4 అంశాలపై స్వయంగా రిలీజ్ చేయనున్న సిఎం చంద్రబాబు



ఆదివారం ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదలపై మంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష జరుపుతన్న దృశ్యం

**విజయవాడ, జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రగతి నివేదిక 2024-26పేరుతో విడుదల చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులను ఆదేశించారు. 2024లో అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసంపై ఇచ్చిన 7 శ్వేత పత్రాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులా ఈ ప్రోగ్రెస్ రిపోర్టులు ఉండాలన్నారు. 7 శ్వేత పత్రాలతో పాటు... మరో 3 ముఖ్యమైన అంశాలపై ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదల చేయాలని నిర్ణయించారు. ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదలపై మంత్రులు, అధికారులతో క్యాంపు కార్యా లయంలో ఆదివారం ముఖ్యమంత్రి >>2

# సాయికృష్ణ అదృశ్యంపై విచారణకు సిట్

### టీమ్ చీఫ్‌గా ఐజి రవిప్రకాష్

### టాస్క్‌ఫోర్స్ పోలీసుల పాత్రపై దర్యాప్తు బృందం దృష్టి

### మాజీ సిఐ నాగరాజు అరెస్టుకు రంగం సిద్ధం



**విజయవాడ క్రైం,జూన్ 21,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సాయికృష్ణ అదృశ్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఐ నాగరాజు కేసు విచారణ నిమిత్తం ప్రత్యేక సిట్ బృందాన్ని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ పోలీసులు సింగ్‌నగర్‌లోని ఆయన నివాసంలో నాగరాజును ప్రశ్నిస్తున్నారు. పలువురు నుండి ఈ బృందం ఇప్పటికే స్టేట్‌మెంట్‌లు రికార్డు చేసింది. సంఘటనకు సంబంధించి పలు కీలకమైన సిసి పుటేజిలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సిట్ చీఫ్‌గా ఐజీ రవిప్రకాష్,సభ్యులుగా పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్, బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ ఎల్.సుధాకర్‌లను దర్యాప్తు అధికారులుగా నియమించారు. ఇదిలా ఉండగా ఇప్పటికే మహిళా స్టేషన్‌ఎసిపి దైవప్రసాద్ ఈ కేసుకు సంబంధించి ఫిర్యాదురాలైన >>2

# ఎగసిన 'కాపు' సెగ!

### ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్

### పవన్ వ్యాఖ్యలపై బొత్స ఫైర్

### పాదయాత్ర చేస్తా: అంబటి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్21,ప్రభాతవార్త:** కాపుల కోటలో పాగా వేసేందుకు వైఎస్ఆర్సిపి పావులు కదుపుతోంది.కూటమి 15 ఏళ్ల పాటు పాలన అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలతో రేగుతున్న అలజడిని నుంచి వైసిపి ప్రత్యామ్నాయ వ్యూహం పన్నుతోంది.రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఇది మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అండగా ఉన్న కాపు ఓటు బ్యాంకు కాపాడుకునేందుకు కాపు సామాజిక వర్గ వైసీపీ నేతలు సమయుత్తమవుతున్నారు. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వెంకటాయపాలెంలో లంచ్ బేటీ నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన వైసీపీ కాపు నేతల రౌండ్ టేబుల్ సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. అందులో భాగంగా కాపు సామాజిక వర్గానికి సంబంధించి పలు తీర్మానాలను చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాపుసామాజిక వర్గానికి అండగా వుంటామని ప్రకటిస్తూ కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. భవిష్యత్తు కార్యాచరణను కాపు సామాజిక వర్గ నేతలు ప్రకటించారు.రాష్ట్రంలో మరో రెండు ప్రాంతాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. అందులో భాగంగా తిరుపతి, విశాఖలలో సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. కాపు కార్పొరేషన్ 9000 కోట్లు రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేస్తూనే మరోపక్క సంచలనం రేగిస్తున్న సాయి కృష్ణ అదృశ్యంపై నేరుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సంఘటనపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టాస్క్ ఫోర్స్ పేరుతో మూడు బృందాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసి కాపు సామాజిక వర్గానికి అండగా నిలవాలని సమావేశం తీర్మానించింది. రౌడీలంటూ పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బొత్స ఫైరయ్యారు. పాలకులు జాగ్రత్తగా మాట్లాడాలని రౌడీ షీట్ >>2

# ఇటు శాంతి.. అటు వార్నింగ్

- అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో కొనసాగుతున్న శాంతి చర్చలు
- మాట వినకపోతే గట్టి దెబ్బ కొడతానంటూ ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- హార్ముజ్‌ను అధీనంలోకి తీసుకొంటామని హుంకరింపు
- మళ్లీ ఉద్రిక్తతలు పెరగడంపై ప్రపంచ దేశాల ఆందోళన





**స్విట్జర్లాండ్, జూన్ 21:** స్విట్జర్లాండ్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు ఒక వైపు కొనసాగుతుంటే, మరోవైపు ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర స్థాయిలో వార్నింగ్ ఇచ్చారు. లెబనాన్‌లో ఇరాన్ ప్రాక్సీ హిజ్బుల్లాను వెంటనే ఆపాలని, లేదంటే గత వారం చేసినట్లే, ఈ సారి మరింత తీవ్రంగా ఇరాన్‌ను దెబ్బతీస్తామని హెచ్చరించారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌లో విధ్వంసం సృష్టిస్తామని, హార్ముజ్‌ను ఆధీనంలోకి తీసుకుంటామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ట్రూత్ సోషల్ మీడియాలో ఆయన ఈ పోస్ట్‌చేశారు. ప్రాంతీయ భద్రత, హోర్ముజ్ జలసంధి, ఇరాన్ అణు కార్యక్రమం, పలు రంగాలలో కాల్పుల విరమణలపై విస్తృత చర్చలు నడుస్తున్న సమయంలో ఈ హెచ్చరికలు రావడం గమనార్హం. ప్రస్తుతం చర్చలు లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులపైనే ఆధారపడి ఉన్నాయి. ఇరాన్, పాకిస్తాన్, ఖతార్‌లతో జరిగిన చర్చల అనంతరం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ లెబనాన్‌లో కాల్పులవిరమణ పరిరక్షించేందుకు ట్రంప్ ప్రభుత్వం పురోగతి సాధించిందని, పరిస్థితి ఇప్పటికీ >>2

## టెన్త్ ఉత్తీర్ణులకు సీపెట్‌లో ప్రవేశాలు

**విజయవాడ జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్, టెక్నాలజీలో మూడేళ్ల వ్యవధి గల డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు సీపెట్ డైరెక్టర్ శేఖర్ తెలిపారు. ఈ కోర్సులకు ఫీజు రియింబర్స్‌మెంట్ సదుపాయం ఉందని కోర్సులు పూర్తి చేసిన వారికి ప్లాస్టిక్స్ రంగంలో బహుళజాతి సంస్థలు, అనుబంధ కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. నెలకు >>2



మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో యోగాలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము



గువాహటి యోగా కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్



యోగాసనాలు వేస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్




ఆదివారం విజయవాడలో జరిగిన యోగా దినోత్సవంలో రామ్‌దేవ్ బాబా, మంత్రి లోకేష్ యోగాసనాలు తిలకిస్తున్న సిఎం చంద్రబాబు

# గ్రామాల్లో యోగా మందిరాలు

>> యోగాభ్యాసం చేశారు. అలాగే యోగాభ్యాసంలో భాగంగా వివిధ ఆసనాలను సిఎం చంద్రబాబు సునాయాసంగా వేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఐజిఎం స్టేడియం విద్యార్థి, యువతీ, యువకులతో నిండిపోయింది. వివిధ స్థాయిల్లోని అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. యోగాసనాలు వేశారు. ఉదయం ఐదు గంటల నుంచి రామ్ దేవ్ బాబా ప్రజలతో యోగ సాధన చేయించారు. సమాజహితం కోసం బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రజలతో సిఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రశాంత వాతావరణంలో యోగా గురువు రామ్ దేవ్ బాబాతో కలిసి యోగాభ్యాసం చేయడం ఎన్నటికీ మరువలేం. యోగాకు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ప్రధాని మోడీ ప్రపంచానికి భారతదేశ శక్తిని చాటుతున్నారు..దేశాన్ని అగ్రభాగాన నిలుపుతున్నారు. ప్రధాని చొరవతో 190 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రపంచానికి భారత్ విశ్వగురు... ప్రపంచానికి మార్గనిర్దేశం చేయగలిగేది భారతదేశం. ఫిజికల్, మెంటల్ ఫిట్ నెస్ పెంచేది యోగానే. యోగాను ప్రజలకు దగ్గర చేసిన రామ్ దేవ్ బాబా కృషి అమోఘం. సాంకేతికత.. ఆధ్యాత్మికత కాంబినేషన్‌తో వెళ్తేనే భవిష్యత్. ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్ సాధించేందుకు కృషి చేద్దాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.ప్రశాంత వాతావరణంలో యోగా గురువు రామ్ దేవ్ బాబాతో కలిసి యోగాభ్యాసం చేయడం ఎన్నటికీ మరువలేను.యోగాకు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు.అన్నారు.పధాని మోడీ ప్రపంచానికి భారత దేశ శక్తిని చాటుతున్నారు... దేశాన్ని అగ్రభాగాన నిలుపుతున్నారు. సాంకేతికత.. ఆధ్యాత్మికత కాంబినేషన్‌తో వెళ్తేనే భవిష్యత్. ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యం.ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్ సాధించేందుకు కృషి చేద్దాం.యోగాంధ్ర2025లో విశాఖలో నిర్వహించి రికార్డులు సృష్టించాం.పధాని మోదీ సమక్షంలో గిన్నిస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం.

వచ్చే ఏడాది తిరుపతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తాం.1.33 లక్షల సెంటర్లల్లో కోటి మందికి పైగా యోగా సాధన చేస్తున్నారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలు నిర్మిస్తాం.యోగా కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తాం.స్టాండర్డ్ యోగా ప్రోటోకాల్స్ రూపొందించేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తాం.యోగాంధ్ర కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తాం. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం. రసాయన రహిత ఆహారాన్ని స్వీకరిస్తే అనారోగ్యం దరి చేరదు.రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతాం.సంజీవని ప్రాజెక్టును ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం.వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేస్తాం.సంజీవనిలో యోగాను చేరుస్తాం.రోజుకో గంట యోగా, ధ్యానం, ప్రాణాయామం చేయాలి.. ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరమే రాదు. కార్యక్రమం అనంతరం వ్యసన ముక్త భారత ప్రచార యాత్ర వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యోగా ప్రాధాన్యత,ఇతరంశాలను వివరించే సంపుటిని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నగర వాసులు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమానికి హాజరయ్యారు.

**>>యోగా కోసం ప్రత్యేక పోర్టల్..**

చంద్రబాబు ఈ కార్యక్రమంలో తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ యోగాంధ్ర2025లో విశాఖలో నిర్వహించి రికార్డులు సృష్టించాం. ప్రధాని మోడీ సమక్షంలో గిన్నిస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. నేను 30 ఏళ్ల నుంచి యోగా అభ్యాసం చేస్తాను. ప్రతి రోజూ బిజీగా ఉంటాను.. రకరకాల సమస్యలను ఫేస్ చేయాల్సి వస్తుంది. కానీ యోగాసాధన చేయడం వల్ల అన్ని ఇబ్బందులను అధిగమించగలుగుతున్నాను. టెక్నాలజీకి ఆధ్యాత్మికతత తోడైతే అన్ స్టాపబుల్. నేటి తరం టెక్నాలజీని అడాప్ట్ చేసుకున్నట్టే... యోగాను.. ఆధ్యాత్మికతను అడాప్ట్ చేసుకోవాలి."అని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 1.07 కోట్లమంది పౌరులు, 2.5 లక్షల మంది శిక్షకులు యోగాలో పాల్గొన్నందుకు రెండు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ దక్కాయి. వాటిని అధికారులు వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, కందుల దుర్గేష్, అచ్చెన్నాయుడు, సవిత, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు, మున్సిపల్ వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్, ఆయుష్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పతంజలి ఆయుర్వేద సహవ్యవస్థాపకులు ఆచార్య బాలకృష్ణ, వివిధ కార్పొరేషన్స్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నగర వాసులు పెద్ద ఎత్తున ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో యోగాసనాలు ఆచరించడంతోపాటు పెద్దఎత్తున కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అంతా 'యోగముద్ర'లోనే

## ప్రపంచ వ్యాప్తంగా 12వ అంతర్జాతీయ యోగాడే

## కోల్‌కతా వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

## వివిధ రాష్ట్రాల్లో 'యోగా' చేసిన గవర్నర్లు, సిఎంలు

**న్యూఢిల్లీ,జూన్ 21:** ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం అట్టహాసరంగా జరిగింది. భారత్‌తోపాటు ప్రపంచదేశాల్లోకూడా ఈ 12వ యోగాడేను సంపూర్ణ ఆరోగ్యజీవితానికి యోగా అన్న సందేశంతో నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి, టైమ్స్ స్క్వేర్, చైనాలోని బీజింగ్ ఇతర ముఖ్యనగరాల్లోకూడా యోగాడే నిర్వహించారు. అంతేకాకుండా ప్రపంచదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాల ఆవరణల్లో కూడా 12వ గ్లోబల్ యోగాడేను ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది భారతదేశపు ప్రధాన జాతీయ వేడుకకు పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రక రెడ్ రోడ్ వేదికైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సభకు స్వయంగా హాజరై, వేలాది మంది ఉత్సాహవంతులైన ప్రతినిధులు, సాధారణ ప్రజలతో కలిసి సామూహిక యోగాసనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలతోపాటు గవర్నర్లు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక నినాదంతో (థీమ్) నిర్వహించారు. వయసుతో సంబంధం లేకుండా శారీరక చలనశీలత, మానసిక ప్రశాంతత, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడంలో యోగా ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రధాని నొక్కిచెప్పారు. రెడ్ రోడ్‌పై ఏర్పాటు చేసిన భారీ బహిరంగ వేదిక నుంచి మోడీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ యోగా అనేది ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని అనుసంధానించే ఒక గొప్ప సామూహిక శక్తిగా ఎదిగిందని కొనియాడారు. మనం 20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి కంటే 40 ఏళ్ల వయసు వచ్చేసరికి మరింత శారీరక ఫ్లెక్సిబిలిటీని సాధించడమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.

కోల్‌కతా నగరం ఈ ప్రధాన జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కావడంతో, నగరవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ వేడుకల సన్నాహకంగా నగరంలో ముందస్తుగా దౌడ్ సే ధ్యాన్ (పరుగు నుండి ధ్యానం వైపు) మారథాన్, డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్యంగా గంగానదిపై 500 పడవల్లో ఒకేసారి యోగాసనాలు వేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు చేసిన ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సహా పలువురు ఉన్నతాధికారులు రాజకీయాలకు అతీతంగా పాల్గొని యోగా విశిష్టతను చాటారు. భారతదేశం ప్రతిపాదించిన ఈ యోగా సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా డిజిటల్, భౌతిక రూపాల్లో విస్తరించింది. విదేశాల్లోని దాదాపు 210 భారతీయ దౌత్య కార్యాలయాల సమన్వయంతో అంతర్జాతీయంగా 2,500కి పైగా ప్రధాన నగరాలు, సాంస్కృతిక కేంద్రాలలో యోగా ఉత్సవాలు జరిగాయి. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం కూడా ఈ దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించింది.

దేశంలోని కర్ణాటక, ఢిల్లీతో పాటు అన్ని రాష్ట్రాల్లోనూ స్వచ్ఛత, ఫిట్‌నెస్ కార్యక్రమాలతో ముడిపెట్టి సామూహిక యోగా సెషన్లను ఏర్పాటు చేశారు. ఖరీదైన పరికరాలు అవసరం లేకుండా, కేవలం శ్వాసపై నియంత్రణ, శారీరక సమతుల్యత ద్వారా ఒత్తిడిని తగ్గించి, నిద్రలేమి సమస్యలను దూరం చేసే యోగా విధానం ప్రస్తుత ఆధునిక వేగవంతమైన ప్రపంచంలో మానవాళికి ఒక సంజీవనిలా మారుతుందని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉంటే బెంగళూరు జైలులో 4000 మంది ఖైదీలు యోగా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశ సర్వోన్నత న్యాయస్థానంలో కూడా పలువురు న్యాయవాదులు, సిబ్బంది, న్యాయమూర్తులు 12వ అంతర్జాతీయ యోగా డేలో పాల్గొన్నారు. చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్‌తోపాటు పలువురు సీనియర్ న్యాయమూర్తులుకూడా యోగాభ్యాసాలుచేసారు. ఆసియా,యూరోప్‌దేశాలు కూడా భారతీయ యోగా సంస్కృతికి ప్రాధాన్యతనిచ్చాయి. జపాన్, చైనా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో 12వ అంతర్జాతీయ యోగాడేను యోగా ఆచరణాత్మకంగా నిర్వహించడం గమనార్హం.

# మరో కేసు నమోదు

>> విడుదలయ్యారు. శనివారం నరసరావుపేట నుండి వినుకొండ వస్తుండగా విఠంరాజుపల్లివద్ద పోలీసులు మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుని అడ్డుకున్నారు. ఈ సందర్భంలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలకు పోలీసులకు కొంత వాగ్వాదం జరిగింది, మాజీఎమ్మెల్యే సుమారు గంటలపాటు అంతరాయం జరిగింది. ఈక్రమంలో బొల్లాపైఅను మతిలేని ర్యాలీ, గుంపులుగుంపులుగా కార్యకర్తలు రోడ్లపైరావడంతో, పోలీసులు కేసు నమోదు చేసినట్లువినుకొండపట్టణ సిఐ ప్రభాకర్ తెలిపారు.

# సీపెట్‌లో ప్రవేశాలు

>> రూ.18 వేల నుంచి రూ.25 వేల వరకు జీతం అందేలా ఉద్యోగ అవకాశాలను సీపెట్ కల్పిస్తుందని తెలిపారు. పరిమిత సీట్లు మాత్రమే ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు ఇతర వివరాలకు 93985 35697 నంబరును సంప్రదించాలని సూచించారు.

## వారం - వర్జ్యం

22-06-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, ఆరుద్ర కార్తె
అష్టమి మ.3.45
ఉత్తరఫల్గుణి ఉ.10.25
వర్జ్యం : రా.7.21-రా.9.03
దు.మ.12.35-మ.1.27
(2)మ.3.12-సా.4.04
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** స్త్రీ సంతాన విషయమై విశేషంగా శ్రమించి సత్ఫలితాలు సాధిస్తారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి. బంధువుల కలయిక.

**వృషభం:**మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**మిథునం:**అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం:** సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పొందుతారు. ఋణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. వాహన సౌఖ్యం.

**సింహం:** శ్రేయోభిలాషుల సూచనమేరకు నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. మీ వారికి సహాయసహకారాలు అందిస్తారు.

**కన్య :** లీజులు, అగ్రిమెంట్లు పొడిగింపునకు ప్రయత్నం చేస్తారు. ఇంటియందు శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**తుల :** ఉద్యోగులు ఉన్నత పదవులు పొందుతారు. పారిశ్రామిక రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు పొందుతారు.

**వృశ్చికం:**ప్రయాణాలలో వస్తుభద్రతకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వండి. కొన్ని సందర్భాలలో తప్పని వృధా ప్రయాణాలు.

**ధనుస్సు:** రిజిస్ట్రేషన్స్, ఇన్సూరెన్స్, లైసెన్స్‌ల పునరుద్ధరణ వంటివి సజావుగా సాగిపోతాయి. బంధువుల కలయిక.

**మకరం:** కొద్దిపాటి మానసిక ఆందోళనకు గురిచేసినా, ఆచరణలో చెడుఫలితాలను ఇవ్వదు. స్పెక్యులేషన్ మధ్యస్తంగా ఉంటుంది.

**కుంభం:** ముఖ్యమైన జటిలమైన సమస్యలు పరిష్కారమవుతాయి. మీమీద నమ్మకమును, గుడ్‌విల్‌ను ఋజువుచేసుకుంటారు.

**మీనం :** రాజకీయ విభేదములకు ఆస్కార మున్నది, జాగ్రత్తవహించండి. స్వంత విషయములలో ఇతరుల జోక్యమును రానీయకండి. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 3 భారీ యుద్ధనౌకలు

>> కేవలం కొత్త యుద్ధ నౌకలది మాత్రమే కాదని, పెరుగుతున్న భారత స్వావలంబన ప్రయాణం అని ఆయన అభివర్ణించారు. "ఏ దేశానికైతే బలమైన సముద్ర శక్తి ఉంటుందో, ఆ దేశానికి బలమైన ఆర్థిక, వ్యూహాత్మక ప్రభావం ఉంటుంది. ఈ వాస్తవాన్ని భారత్ బాగా అర్థం చేసుకుని, అందుకు తగ్గట్టుగా సిద్ధమవుతోంది," అని మోడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేవల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్ఎన్ రవి, రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి తదితరులు పాల్గొన్నారు. జిఆర్ఎస్ఇ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అయిన కమోడోర్ పిఆర్ హరి (రిటైర్డ్) కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అడ్మిరల్ స్వామినాథన్ తన ప్రసంగంలో, గతంలో నావికాదళానికి అప్పగించిన అదే తరగతికి చెందిన ఫ్రిగేట్ (యుద్ధనౌక)తో పోలిస్తే, ఐఎన్ఎస్ దునగిరి నిర్మాణానికి 33 శాతం తక్కువ సమయం పట్టిందని పేర్కొన్నారు. అలాగే, ఐఎన్ఎస్ అగ్రయ్ వంటి యుద్ధనౌకల నిర్మాణంలో ప్రైవేట్ షిప్‌యార్డ్‌లు పోషించిన పాత్రను ఆయన అభినందించారు.

**మూడు నౌకల ప్రత్యేకతలు**

**దూనగిరి:** ఇది అత్యాధునిక స్టెల్త్ యుద్ధ నౌక. బ్రహ్మోస్ క్షి పణులు, మధ్యశ్రేణి గగనతల క్షి పణి వ్యవస్థ వంటి శక్తిమంతమైన ఆయుధాలు, సెన్సార్లతో దీన్ని తీర్చిదిద్దారు. సుదీర్ఘ సముద్ర కార్యకలాపాలకు అనువుగా, బహుముఖ ఆధిపత్యం ప్రదర్శించేలా దీనిని రూపొందించారు.

**సంశోధక్:** ఇది ఒక భారీ సర్వే నౌక. తీరప్రాంత, లోతైన సముద్ర జలాల్లో హైడ్రోగ్రాఫిక్ సర్వేలు నిర్వహించడానికి, రక్షణ, పౌర అవసరాల కోసం సముద్ర గర్భ డేటాను సేకరించడానికి ఇది ఉపయోగపడుతుంది. అటానమస్ అండర్‌వాటర్ వెహికల్స్, రిమోట్లీ ఆపరేటెడ్ వెహికల్స్ వంటి అధునాతన వ్యవస్థలు ఇందులో ఉన్నాయి.

**అగ్రే:** ఇది అర్నాల తరగతికి చెందిన జలాంతర్గామి విధ్వంసక నౌక. తీరప్రాంత జలాల్లో శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసేందుకు దీన్ని రూపొందించారు. తేలికపాటి టార్పెడోలు, స్వదేశీ రాకెట్ లాంచర్లు, అత్యాధునిక సోనార్ వ్యవస్థలు దీని ప్రత్యేకతలు.

# ప్రోగ్రెస్ రిపోర్టులు

>> సమీక్షించారు. రెండేళ్ల క్రితం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి, విద్యుత్ రంగం, శాంతి భద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ రంగాలపై ముఖ్యమంత్రి శ్వేత పత్రాలు విడుదల చేశారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రాష్ట్రాన్ని రెండేళ్లలో వికాసం వైపు ఎలా తీసుకెళ్లింది... రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతలా పురోగతి సాధించింది... వంటి అంశాలను తాజా ప్రోగ్రెస్ రిపోర్టులో పొందుపరచాలని ముఖ్యమంత్రి చెప్పారు. రెండేళ్లలో చాలా శాఖల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, గవర్నెన్స్‌లో తెచ్చిన సంస్కరణలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాన్ని ఎలా గాడిలో పెట్టామో చెప్పడంతో పాటు ఫేక్ న్యూస్‌కు చెక్ పెట్టడమే ప్రోగ్రెస్ రిపోర్టుల ఉద్దేశమన్నారు. నాటి 7 శ్వేత అంశాలతో సహా ఈసారి కొత్తగా డెవలప్మెంట్, గవర్నెన్స్, వెల్ఫేర్ అంశాలపైనా రిపోర్టులు విడుదల చేయాలని సిఎం స్పష్టం చేశారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, టూరిజం అంశాలతో డెవలప్మెంట్ ప్రోగ్రెస్ రిపోర్ట్... ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా తెచ్చిన పాలసీలు, అనుసరించిన విధానాలు, చేపట్టిన సంస్కరణలతో "గుడ్ గవర్నెన్స్ ప్రోగెస్ రిపోర్ట్... సంక్షేమం, పి4 వంటి వాటితో "వెల్ఫేర్ - ఎంపవర్మెంట్ ప్రోగ్రెస్ రిపోర్ట్ ఈసారి విడుదల చేయనున్నారు. వీటిలో ఫైనాన్స్, డెవలప్మెంట్, వెల్ఫేర్, గవర్నెన్స్... ఈ 4 అంశాలకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టును ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. 6 పేపర్లు మంత్రులు రిలీజ్ చేసిన తర్వాత... మిగిలిన 4 పేపర్లు ప్రజల ముందుంచాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూలై 18కల్లా మొత్తం అన్ని రిపోర్టులు విడుదల చేసేలా ప్రణాళికను సిద్ధం చేయాలని సిఎం సూచించారు. ఇవన్నీ విడుదల చేసిన తర్వాత... అన్నీ కలిపి పుస్తక రూపంలో తీసుకురావాలని సిఎం ఆదేశించారు. ప్రతీ ఏడాది ప్రోగ్రెస్ రిపోర్టులు తప్పనిసరిగా ఇవ్వాలని ఈ సందర్భంగా చెప్పారు. ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో ముందుగా సోమవారం విద్యుత్ రంగంపై ప్రోగ్రెస్ రిపోర్ట్ విడుదల చేయనున్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పలువురు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# ఇటు శాంతి.. అటు వార్నింగ్

>> సున్నితంగానే ఉందని చెప్పారు. విస్తృత ప్రాంతీయ సంధిని సాధించడానికి ట్రంప్ కట్టుబడి ఉన్నారని, లెబనాన్ కాల్పుల విరమణ ఒక పరిష్కారం దిశగా కీలకమైన అడుగుగా భావిస్తున్నట్లు వాన్స్ చెప్పారు. అమెరికాను చిరాకు పరిచే విధానాలను ఇరాన్‌విడిచిపెడితే, ఆ దేశంతో కొత్త అధ్యాయం ప్రారంభించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగాఉన్నట్లు ప్రకటించారు. అయితే, ఇరాన్ షరతులు నెరవేరితే తప్పా, చర్చల తదుపరి దశకు వెళ్లేందుకు సిద్ధంగా లేదు. కీలకమైన చర్చల్లో అణు కార్యక్రమానికి సంబంధించిన అంశాలు, లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడుల్ని ఆపడం కీలకంగా మారాయి. ఇజ్రాయిల్, హిజ్బుల్లా మధ్య దాడులు ఆపడంతో అమెరికా విఫలమైందని ఇరాన్ నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ప్రపంచ చమురుకు కీలకంగాఉన్న హార్ముజ్ జలసంధిపై నియంత్రణ సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తుండటం చర్చల్ని సంక్లిష్టంగా మార్చాయి.

**స్విట్జర్లాండ్‌లో శాంతి చర్చలు షురూ...**

శాంతి ఒప్పందానికి సంబంధించి తుది, సాంకేతిక అంశాలపై చర్చించేందుకు అమెరికా ఇరాన్‌లు రెడీ అయిన సంగతి తెలిసిందే. స్విట్జర్లాండ్ (స్విస్) వేదికగా జరగనున్న ఈ చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆదివారం స్విట్జర్లాండ్ చేరుకున్నారు. మిగతా అమెరికా ప్రతినిధులైన స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ ఇప్పటికే స్విస్‌లో ఉన్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా స్విట్జర్లాండ్ చేరుకున్నారు. ఈ చర్చల్లో ఇరాన్, అమెరికాతోపాటు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్తాన్, ఖతార్ కూడా పాల్గొంటున్నాయి. ఈ చర్చల్ని సాంకేతికపరమైన అంశాలుగా పేర్కొంటున్నారు. ఆదివారమే ఈ చర్చలు జరిగే అవకాశం ఉంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ చర్చలకు నిరాకరించింది. చర్చలు సానుకూలంగా సాగుతాయని ఆశిస్తున్నట్లు జేడీ వాన్స్ చెప్పారు. ఇరాన్ అణుకార్యక్రమంతోపాటు ప్రాంతీయ భద్రత ప్రధానంగా ఈ చర్చలు జరుగుతాయి. ఇరాన్‌లోని అణుకేంద్రాలను ఐక్యరాజ్యసమితి కమిటీ తనిఖీ చేసేందుకు అనుమతించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. ఖతార్‌లో నిలిపివేసిన ఆరు బిలియన్ డాలర్ల ఇరాన్ నిధులను తీసుకునేందుకు అమెరికా అంగీకరించనుంది. ఈ నిధుల్ని ఇరాన్ మానవతా అవసరాల కోసమే వాడాలని అమెరికా షరతు. ఈ డబ్బులతో ఆహారం, మందులు వంటివి మాత్రమే ఇరాన్ కొనుగోలు చేయాలి. హార్ముజ్ జలసంధి నిర్వహణ విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. ఇదే సమయంలో లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. వీటిన్నింటిపై ఈ రోజు చర్చలు జరిపి, సాంకేతికంగా ఒక ఒప్పందానికి రావాల్సి ఉంది.

# ఎగసిన 'కాపు' సెగ!

>> వుంటే చంపేస్తారా అలా చేయమని రాజ్యాంగం చెప్పిందా అని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. కాపు నేతలను రౌడీలు అనడం సరికాదని ఒకవేళ ఆ పదాన్ని వాడాలనుకుంటే పవన్ కల్యాణ్‌కే వర్తిస్తుందని పేర్కొన్నారు.

కాపు, తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరు కాపు వర్గాలకు అండగా నిలిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతీయ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించేందుకు అధునాతన క్లౌడ్ ఫండింగ్ విధానాన్ని తీసుకురావాలని తీర్మానించారు. కార్పొరేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తూ, సామాన్య మరియు ఆక్వా రైతులను అప్పులపాలు చేస్తున్న ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ ఆత్మీయ కలయిక కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాదని, రాబోయే రోజుల్లో భారీఎత్తున కాపు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాకోర్టులో తేల్చుకుంటామని నేతలు ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్రంలో సాగుతున్న రెడ్ బుక్ రాజకీయం,కాపు సామాజికవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని సాగుతున్న అణచివేతపై వైకాపా కాపు ప్రజాప్రతినిధులు,ముఖ్య నేతలు వ్యూహాత్మక సమరశంఖం పూరించారు.వైకాపా పాలనలో ఖికాపు నేస్తంఖి కింద మహిళల ఖాతాల్లో రూ.2,000 కోట్లు జమ చేసిన ఉదంతాన్ని గుర్తు చేస్తూ.. నేడు మహిళా సాధికారతను కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆరోపించారు. ఈ సమావేశానికి రాష్ట్రవైసీపీ ముఖ్య నాయకులు అంబటి రాంబాబు, పేర్ని నాని గుడివాడ అమర్నాథ్, కురసాల కన్నబాబు, తోట నరసింహం,కదిరి బాబురావు, ధర్మ శ్రీ, జ్యోతుల చంటిబాబు, సుంకర పావని, అంబటి మురళి, కొట్టు సత్యనారాయణ,జక్కంపూడి రాజా, రౌతు సూర్య ప్రకాష్, జి ఎస్ రావు, మాకినీడి శేషు కుమారి, బిహెచ్ రావు,,వంగా గీత, వంటెద్దు వెంకన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సాయికృష్ణ అదృశ్యంపై విచారణకు సిట్

>> విజయలక్ష్మి ఆమె బంధువుల స్టేట్‌మెంట్‌లను రికార్డు చేసారు. అంతేకాక తొలుత సాయికృష్ణను తీసుకువచ్చిన టాస్క్‌ఫోర్స్ ఎసిపిని కూడా విచారించారు. కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో సంఘటన జరిగినప్పుడు ఉన్న కానిస్టేబుళ్ళను కూడా విచారించినట్లు సమాచారం.అంతేకాక కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో నేరారోపణలు ఎదుర్కొంటున్న వారిపై థర్డ్ డిగ్రీ అమలు పర్చడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏర్పాట్లను కూడ ఆయన పరిశీలించారు. సదరు స్టేట్‌మెంట్ల ట్యాంపరింగ్‌కు అవకాశం లేని విధంగా కేంద్ర హోంశాఖ రూపొందించిన 'ఈ సాక్ష్య' టూల్ ద్వారా విచారించిన వారి వాంగ్మూలాలను వీడియో రికార్డు చేశారు. అయితే ఘటన జరిగినప్పుడు పాలుపంచుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంత మంది కానిస్టేబుళ్లు మాత్రం సెలవులో వెళ్లినట్లు తెలియవచ్చింది. సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో అవసరమైతే అదనపు సిబ్బంది,సాంకేతిక సహాయం,ఫోరెన్సిక్ మద్దతు తదితర వనరులను ఇతర విభాగాల నుండి తీసుకునే స్వేచ్ఛను ప్రభుత్వం కల్పించింది. రాష్ట్రంలోని అన్ని శాఖలు,ఫోరెన్సిక్ సంస్థలు,సంబంధిత అధికారులు సిట్‌కు పూర్తి సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం.

**విద్యుత్ దహన వాటికలో రికార్డుల స్వాధీనం**

సాయికృష్ణను విద్యుత్ దహన వాటికలో తగులబెట్టారని ఆరోపణలు ఎదుర్కుంటున్న నేపథ్యంలో అక్కడ కూడ పటమట సిఐ పావన్ కిషోర్ కృష్ణలంకలోని స్వర్గపురికి వెళ్లి కంప్యూటర్‌లో ఆయా తేదీలలో దహనం చేసిన మృతదేహాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆపరేటర్ భాషా,కాటికాపరి శివ సెల్‌ఫోన్‌లను సైతం స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారిస్తున్నారు. మే 23 నుండి 26 వరకు రాత్రి 8 గంటల సమయంలో రెండు అనాథ మృతదేహాలను పోలీసులు స్వర్గపురికి తెచ్చారని ఈ సందర్భంగా సిబ్బంది తెలిపినట్లు సమాచారం. వాటిని అక్కడ ఉంచేందుకు తొలుత నిరాకరించడంతో డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ సిఫార్సుతో ఫ్రీజర్‌లో ఉంచి 24 మధ్యాహ్నం దహనం చేసినట్లు తెలిపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సిఐ నాగరాజుకు శానిటరీ ఇనస్పెక్టర్‌కు మధ్య ఈ విషయంపై వాదనలు జరిగినట్లుగా పోలీసు అధికారులకు వారు చెప్పినట్లు సమాచారం. ఇదిలా ఉండగా సిఐ నాగరాజు ఇంటికి వెళ్లి పోలీసులు ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేస్తున్నారు. బందరు రోడ్డులోని రమేష్ హాస్పటల్ సమీపంలో ఉన్న ఒక హోటల్‌లో సిఐ నాగరాజు పేరున 23వ తేదీన రూం తీసుకున్నట్లుగా ఈ బృందం విచారణలో తేలడంతో దాని గురించి కూడ మాజీ సిఐ నాగరాజును ప్రశ్నించినట్లు తెలియవచ్చింది.మాజీ సిఐ నాగరాజు అరెస్ట్‌కు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు చిక్కిన ఆన్‌లైన్ ట్రేడింగ్ నేరగాళ్లు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట అమాయకులను ముంచుతూ అందినంత దోచుకుంటున్న ఓ ముఠాను సైబరా బాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 26.57 లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. దీనికి సంబ ంధించిన వివరాలను సైబరాబాద్ సైబర్ క్రైం ఎసిపి రవీందర్ రెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. సైబరాబాద్ పరిధిలో నివసించే శ్రీకా ంత్ రెడ్డి అలియాస్ సురేష్ రెడ్డికి గుర్తు తెలియని వ్యక్తులు ఎలెరా క్యాపిటల్ డెస్క్ పేరిట వాట్సాప్ సందేశాలు పంపి ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో దం డిగా లాభాలు వస్తాయని నమ్మించారు. అనంతరం అతడిని తెలివిగా మోసం చేసి విడతలవారిగా 95 లక్షల రూపాయలను కాజేశారు. మొదట గా 46 లక్షల రూపాయలు పెట్టుబడిగా తీసుకుని రెండు లక్షల నాలుగు వేల రూపాయల లాభం చూపారు. అయితే ఇదంతా సెల్‌పోన్ స్క్రీన్ పై కనిపించినా దానిని డ్రా చేసుకునే అవకాశం ఇవ్వలేదు. అనంతరం మరోదఫా 49 లక్షల రూపాయలు వసూలు చేసి బోర్డు తిప్పేశారు. దీని పై బాధితుడి ఫిర్యాదు మేరకు సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టగా ఇది ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసంగా తేలి ంది. దీనిపై విచారణ చేయగా వైజాగ్‌లోని గాజువాకకు చెందిన ఒక ముఠా ఈ గోల్‌మాల్‌కు పాల్పడినట్లు తేలింది. ఈ ఏడుగురు ఇతర ప్రాంతాలలో వుండే బడా సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు ఇచ్చినట్లు తేలింది. ఈ నేరానికి పాల్పడిన వారిని రపర్తి గౌతం (ఇతను ఎ8 నిందితు డు), సేనాపతి పెంటయ్య (ఇతను ఎ9 నిందితుడు), బొడాల సాయికుమార్ (ఇతను ఎ10 నిందితుడు), మురపాకుల కుమార్ (ఇతను ఎ11 నిం దితుడు), విజ్జిపు సత్యనారాయణ (ఇతను ఎ13 నిందితుడు), మంత్రి సాయికుమార్ (ఇతను ఎ14 నిందితుడు) ఊట నారాయణ (ఇతను ఎ15 నిందితుడు)గా గుర్తించారు. ఈ ముఠా మనీలాండరింగ్‌కు పాల్పడు తున్నట్లు తేలింది.

# నేడు ఈదురుగాలులతో కూడిన వానలు

**విజయవాడ.జూన్ 21, ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ, దాని పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్ నుండి తెలంగాణ వరకు ద్రోణి కొనసాగుతుందన్నారు.వీటి ప్రభావంతో సోమవారం మేఘవృతమైన వాతావరణంతో పాటు చెదురుమదురుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు.. కురిసే అవకాశం ఉందన్నారు. బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కా పురం, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు. కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొ న్నారు. విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావృతమై ఉరు ములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు,శ్రామికులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లా లన్నారు.ఇక ఆదివారం ఏపీలో కోస్తా,ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు వానలు పడ్డాయి.

# సిఎం చంద్రబాబుకు ముసలితనమే లేదు: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,జూన్ 21, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయోత్సవ సభలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. కూటమి ప్రభుత్వ నాయకులు ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో పనిచేస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువకుడిలా శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం అందరూ కలిసి పనిచేస్తామని, రాష్ట్ర అభివృద్ధి కోసం మరో 30 ఏళ్లు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండేలా ప్రజలు ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. "కష్టం నేను పడతాను" అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడుతున్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

చంద్రబాబు నాయుడికి అసలు ముసలితనమే లేదని, ఆయన ఒక నవయువ కుడిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు ఎలాగైనా మంచి చేయాలనేదే మన సీఎం నిరంతర ఆలోచన అని ఆయన స్పష్టం చేశారు.

## తిరుమల సమాచారం



### యోగాభ్యాసంతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం: టిటిడి ఇఒ రవిచంద్ర

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, ప్రశాంతతను పెంపొందించుకోవచ్చని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర తెలిపారు. శ్రీవారి సేవలో నిత్యం నిమగ్నమై లక్షలాది మంది భక్తులకు సేవలందించే టిటిడి ఉద్యోగులు యోగను అలవర్చుకుంటే ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన జీవితం గడపడంతో పాటు వారి కుటుంబాల్లోనూ సంతోషం వెల్లివిరుస్తుందన్నారు.అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం టిటిడి పరిపాలనా భవనం పరేడ్ మైదానంలో యోగ కార్యక్రమం జరిగింది. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర యోగ ప్రాముఖ్యతను వివరించారు. గత 14 రోజులుగా క్రమశిక్షణతో యోగ సాధన చేసిన ఉద్యోగులు, సిబ్బందిని ఈవో ప్రత్యేకంగా అభినందించారు. తాను కూడా ఒకప్పుడు బలవంతంగా యోగ ప్రారంభించినప్పటికీ, అది క్రమంగా అలవాటై ఆరోగ్యవంతమైన జీవనశైలికి దారి తీసిందని తన అనుభవాన్ని పంచుకున్నారు. టిటిడి జెఇఒ డాక్టర్ ఎ. శరత్ మాట్లాడుతూ గతంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఒక రోజు మాత్రమే నిర్వహించేవారని, ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆదేశాల మేరకు జూన్ 7 నుండి 21 వరకు 14 రోజుల పాటు టిటిడి సంస్థల్లో విస్తృత స్థాయిలో యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఉద్యోగులందరూ ఇదే స్ఫూర్తితో యోగను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ధ్యాన మూలమిదం జగత్' సీడీ, పుస్తకావిష్కరణ, స్విమ్స్ వారు రూపొందించిన బ్రోచర్ ను టిటిడి ఈవో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందు పూజా కార్యక్రమం, జ్యోతి ప్రజ్వలనతో యోగ దినోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం "ధ్యాన మూలమిదం జగత్","యోగ - ఒక పరిచయం" సీడీ మరియు పుస్తకాన్ని ఈవో ఆవిష్కరించారు. ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన యోగాసనాలను అధికారులు, సిబ్బంది, విద్యార్థులు సమిష్టిగా అభ్యసించారు. గత 14 రోజుల యోగ శిక్షణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఇఒ ప్రశంసా పత్రాలు అందజేశారు. టిటిడి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పిఆర్ఒ (ఎఫ్ఏసీ) నీలిమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఇన్‌చార్జి కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్, సివిఎస్ఒ కె.వి. మురళీ కృష్ణ, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేన్సర్‌ను పారద్రోలే పవిత్ర యజ్ఞం

## దేశంలోనే పేరొందిన సమగ్ర కేన్సర్ ఆస్పత్రిగా 'బసవతారకం' సేవలు

## హైదరాబాద్‌లో నేడు రజతోత్సవాలు

## హాజరుకానున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** క్యాన్సర్ చికిత్సను సామాన్యులకు అందు బాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రారంభమైన బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న వారి జీవితాలు మధ్యలోనే ముగిసిపోకూడదన్న ఆలోచనతో దివంగత నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో 1988లో ఈ కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. వైద్య రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, ప్రవాస భారతీయులు, దాతల సహకారంతో ట్రస్ట్ ఏర్పాటుకు పునాదులు పడగా, 2000 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిచే 100 పడకలతో ఆస్పత్రి ప్రారంభమైంది. అనంతరం సేవల విస్తరణకు అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 650 పడకల సామర్థంతో దేశంలోనే ప్రముఖ సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనా కేంద్రంగా ఎదిగింది. గత పాతికేళ్లగా సేవాభావం, మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందిస్తూ బసవతారకం ఆస్పత్రి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది రోగులు బసవతారకం ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ప్రతేడాది 3 లక్షల మందికి పైగా అవుట్‌పేషెంట్లు, సుమారు 90 వేల మంది ఇన్‌పేషెంట్లకు ఆస్పత్రి సేవలందిస్తోంది. ఇప్పటివరకు 8 వేలకుపైగా క్యాన్సర్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించగా, 86 బోన్ మ్యారో మార్పిడి చికిత్సలు నిర్వహించారు. క్యాన్సర్ చికిత్స కోసం ఆస్పత్రిని ఆశ్రయించే వారిలో 65 శాతం మందికిపైగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే ఉన్నారు. ఆయా రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన సుమారు 250 మంది వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు సేవలందిస్తున్నారు. దాతృత్వం, వైద్య నిపుణుల ప్రతిభ, సమాజం వైపు నుంచి లభించే మద్దతు, ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ క్యాన్సర్‌పై సమర్థవంతమైన పోరాటం చేయవచ్చని ఈ సంస్థ తన 25 ఏళ్ల ప్రస్థానంతో చాటిచెప్పింది. ఈ వైద్యసంస్థ రజతోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవోటెల్‌లో నిర్వహించనున్నారు. నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైద్య నిపుణులు, దాతలు, ఆస్పత్రి సేవలతో అనుబంధం కలిగిన అతిథులు హాజరు కానున్నారు.

# ఈతకు దిగి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి

**విజయవాడ,జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా లావేరు గ్రామానికి చెందిన యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పోతిరెడ్డి మురళీ (24) ఉండవల్లి కరకట్ట వద్ద విషాదకరంగా మృతి చెందాడు. విప్రో సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మురళీ ప్రస్తుతం తన ఇంటి నుండే వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారు.తన స్నేహితుడి సోదరికి విజయవాడలో ఆదివారం నీట్ పరీక్ష రాయాల్సి ఉంది. దాంతో తన మిత్రుడు,అతని సోదరితో పరీక్ష రాయించడానికి మురళీ విజయవాడకు వచ్చారు.ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఉండవల్లి కరకట్టలోని ఎత్తిపోతల పథకం వద్ద సరదాగా ఈత కొట్టేందుకు నీటిలోకి దిగగా ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చేపట్టగా మురళీ మృతదేహం లభ్యమైంది. తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మురళీ అకాల మరణంతో లావేరు గ్రామంలో మరియు స్నేహితుల వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.



# వేంకటేశ్వర సుప్రభాతం.. గోవిందనామ స్మరణతో చంద్రబాబు యోగా సాధన

**విజయవాడ, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ సమక్షంలో పలువురు యోగాసనాలు సాధన చేశారు. రెండు చోట్ల 7వేల మంది కూర్చొని యోగాసనాలు వేసేలా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మంత్రి లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మంత్రి లోకేశ్ రాందేవ్ బాబు ప్రాణాయామం చేయించారు. వేంకటేశ్వర సుప్రభాతం గోవిందానమా స్మరణతో సీఎం యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రోజు అరగంట వ్యాయానం చేయాలని ప్రతి రోజూ మెడిటేషన్ ప్రాణామాయం చేస్తే ఆసుపత్రికి వెళ్లే అవసరం లేకుండా జీవించవచ్చున్నారు. విజవయాడ అంబేద్కర్ కళావేదికలోనూ యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, యువతీ యువకులు యోగాంధ్రలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో నిరుపేద రోగులకు ప్రాణదాతగా సేవలందిస్తున్న వేంకటేశ్వర ప్రాణదానం ట్రస్ట్‌కు దాతలు విరాళాలందిస్తున్నారు. హైదరాబాద్‌లోని షేక్‌పేట్ వేంకటేశ్వరస్వామి ఆలయ వ్యవస్థాపకుడు, చైర్మన్ అన్నే శ్రీనివాసరావు కోటి రూపాయలు విరాళాన్ని అందజేశారు. విరాళానికి సంబంధించిన డిడిని ఆదివారం తిరుపతిలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర కు అందించారు. ఈ సందర్భంగా ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు ఉదారంగా కోటి విరాళం అందించిన దాత అన్నే శ్రీనివాసరావును ఇఒ అభినందించి, వారి సేవాభావాన్ని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు ఎన్. సదాశివరావు, దాత కుటుం బ సభ్యులు పాల్గొన్నారు.

# టిటిడి అదనపు ఇఒ కార్యాలయం తిరుపతికి మార్చండి

## బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి గిరిధరకుమార్

**తిరుపతి,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో రోజురోజుకూ పెరుగుతున్న ఖర్చులు, ఇతరత్రా వ్యవహారాలతో దర్శనం కోసం కేటాయించిన అదనపు ఈఒ కార్యాలయాన్ని తిరుమల నుండి అలిపిరి (తిరుపతి)కి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ గిరిధరకుమార్ తెలిపారు. ఈ మేరకు సిఎం చంద్రబాబునాయుడుకు, ప్రభుత్వానికి లేఖ రాశారు. ప్రభుత్వ పొదుపు చర్యలకు అనుగుణంగా ఘాట్‌రోడ్డు రద్దీ తగ్గిస్తూ భక్తుల సౌకర్యాన్ని పెంపొందించడం కోసం ఈ ఆలోచన చేయాలన్నారు. తిరుమలలో మరుసటి రోజు దర్శనం కోసం ముందు రోజు సిఫార్సు లేఖలను సమర్పించే ప్రస్తుత విధానానికి సంబంధించి అత్యంత నిర్మాణాత్మకమైన సూచన చేశారు.

ప్రస్తుతం ఈ ప్రక్రియ తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయం తిరుపతికి తరలిం చడం ద్వారా అనేక దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.

# ప్రతి ఇంట్లో యోగా సాధన జరగాలి

## యోగాకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధానిదే: మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త-వైద్యం:** యోగాతోనే దేశ ఆర్థికాభివృద్ధి చెందుతుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల్లూరు గాంధీ బొమ్మ సమీపంలోని స్వతంత్ర పార్క్‌లో ఆదివారం జరిగిన యోగా వేడుకల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. వాకర్స్, కరాటే విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి అయిన యోగాకు ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో గుర్తింపు తేవడం భారతీయులందరికీ గర్వకారణమని, దీనికి కృషి చేసిన ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని సచివాలయాల్లో యోగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం చేకూరుతుందని, ప్రజలు



ఆదివారం యోగాడే వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారాయణ

ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్ర, దేశ ఆర్థికా భివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. 2024 నాటికి అస్తవ్యస్తంగా ఉన్న స్వతంత్ర పార్క్‌ను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంపిక చేసిన 45 పార్కుల్లో చేర్చి, పచ్చదనంతో అద్భుతంగా పునరుద్ధరించామని వెల్లడించారు. పార్క్‌ను ఇంత అందంగా తీర్చిదిద్దిన, కమిషనర్‌తో పాటు మున్సిపల్ అధికారులను,స్థానికులకు ప్రతిరోజూ యోగా నేర్పిస్తున్న ట్రైనర్ విక్రమ్‌ను మంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో రోజూ కొద్ది నిమిషాల పాటు యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ నందన్, అదనపు కమిషనర్ హిమ బిందు,స్థానిక నాయకులు పోకలరవి తది తరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో నెల్లూరును నెం.1 చేస్తా: మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త - వైద్యం:** నెల్లూరులో కార్పొరేట్‌ను మించిన రీతిలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయి. విద్యా వ్యవ స్థలో మంత్రి నారా లోకేష్ తెస్తున్న విప్లవాత్మక మార్పుల్లో భాగంగా నెల్లూరు నగరంలోని మూలాపేట బాలికోన్నత పాఠశాలను 20 కోట్ల సీఎస్సార్ నిధులతో డిఎస్సార్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి అంతర్జాతీయ ప్రమాణాలతో అద్భుతంగా తీర్చిది ద్దుతున్నారు. స్కూల్ ఆధునీకరణ పనులను, అత్యాధునిక ప్లే గ్రౌండ్‌ను మంత్రి నారాయణ ఆదివారం స్వయంగా పరిశీలించి, దాతలను అభినందించారు. అనంతరం డిఈఓ బాలాజీరావు, ఉపాధ్యా యులతో అడ్మిషన్లపై సమీక్ష నిర్వహించారు. పాఠశాల నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సొంత నిధులు, సీఎస్ఆర్ ఫండ్స్‌తో ప్రభుత్వ స్కూల్స్ ను ఆధునీకరిస్తుంటే అవినీతి జరిగిపోతోందని వైఎస్ఆర్సిపి నేతలు మాట్లాడటం హాస్యా స్పదమని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం మూసేసిన వీఆర్సీ స్కూల్‌ను తెరిపించి 1100 మంది పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు.అదే తరహాలో మూలాపేట స్కూల్‌లో తొలి విడతగా 24 వేల చదరపు అడుగుల నిర్మాణం పూర్తి చేసి, ఈ ఏడాది నుంచే నర్సరీ నుండి 10వ తరగతి వరకు తరగతులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. మరో 13 పాఠశాలలను కూడా అభివృద్ధి చేసి విద్యావ్యవస్థలో నెల్లూరును దేశంలోనే నంబర్ వన్‌గా నిలబెడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిఈఓ బాలాజీ రావు, ఎంఈఓ తిరుపాలయ్య, సర్వశిక్ష అభయాన్ పీడీ సుబ్బయ్య, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబును కలిసిన దర్శకుడు మెహర్ రమేష్

**విజయవాడ,జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** చలన చిత్ర దర్శకుడు మెహర్ రమేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసారు. మెహర్ రమేశ్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కీలక పదవి లభించింది. ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఆయనను ఏపీలోని కూటమి ప్రభుత్వం ఇటీవల నియమించింది. మెహర్ రమేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ భేటీ అనంతరం మెహర్ రమేశ్ సోషల్ మీడియా ద్వారా తన ఆనందాన్ని పంచుకున్నారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన పేరును ప్రతిపాదించి, మద్దతు ఇచ్చారని ఆయన పేర్కొ న్నారు. ఈ సందర్భంగా చంద్రబాబును ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రానికి గాడ్‌ఫాదర్ అంటూ మెహర్ రమేశ్ అభివర్ణించారు.రాష్ట్రంలో చలనచిత్ర, టీవీ, నాటక రంగాల అభివృద్ధికి ఈ కార్పొరేషన్ పనిచేస్తుంది. ఈ కీలక బాధ్యతను తనకు అప్పగించడం పట్ల మెహర్ రమేశ్ సంతోషం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, తన కుమార్తె వివాహానికి హాజరుకా వాల్సిందిగా



ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానించారు.

# పవన్ ఓ ప్యాకేజీ స్టార్

## పోలీసులు యమకింకరుల్లా తయారయ్యారు: ఆర్.కె.రోజా




**పుత్తూరు, జూన్ 21 ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రజల కోసం పార్టీ పెట్టలేదని, ప్యాకేజీల కోసమే పెట్టాడని వైసిపికి చెందిన పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా ఆరోపించారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని సంఘటనల పట్ల పవన్‌కల్యాణ్ స్పందించిన తీరుపై ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసలు పవన్‌కల్యాణ్ రాజకీయాలకే పనికిరాడని పేర్కొన్నారు.

ఆదివారం నియోజకవర్గంలోని వడమాలపేట మండలంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పవన్‌కల్యాణ్ చేస్తున్న రాజకీయాలను ఎండగట్టారు. విజయవాడ వద్ద కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కాపు కులానికి చెందిన గాదె సాయికృష్ణను పోలీసులు లాకప్‌డెత్ చేసిన సంఘటనలో పవన్ కల్యాణ్ రెండు నాల్కల ధోరణితో వ్యవహరించారన్నారు. సాయికృష్ణ లాకప్‌డెత్‌పై సిబిఐ విచారణ వేసేంత వరకూ తాము వదిలిపెట్టమని హెచ్చరించారు. జనసేన పార్టీకి చెందిన వాళ్లయినా, తన కులానికి చెందిన వారైనా అన్యాయంగా చనిపోతే తనకు ఏమీ పట్టనట్టుగా వుంటాడన్నారు. ప్రజల కోసం రాజకీయాలు చేయడని, కేవలం ప్యాకేజీల కోసం రాజకీయాలు చేస్తాడని ఎద్దేవా చేశారు. వైసిపి అధినేత వై.ఎస్.జగన్మోహనరెడ్డి గట్టిగా మాట్లాడడం వల్లే సాయికృష్ణ తల్లికి న్యాయం జరిగిందని తెలిపారు. జగనన్న సీన్‌లోకి వచ్చిన తర్వాతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాకప్ డెత్ చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజును సస్పెండ్ చేసి, కేసు విచారణకు ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించారన్నారు.

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

## కలెక్టర్ హిమాన్ను శుక్ల

**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 21, ప్రభాతవార్త:** శ్వాస మీద ధ్యాస నిలిపి ప్రతి రోజు యోగా చేయండి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు పట్టణంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో జేసి మొగిలి వెంకటేశ్వర్లతో కలసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పాల్గొన్నారు. యోగా గురువుల సూచనల మేరకు హాజరైన పలువురు ప్రముఖులతో పాటు ప్రజలందరూ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. ఇది మన రాష్ట్రం, దేశానికే కాక ప్రపంచానికే గర్వకారణం. యోగా అనేది మన భారతీయ సంస్క ృతికి ప్రతీక మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి మార్గదర్శి అని చెప్పవచ్చునన్నారు. ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరిచే శరీర శుద్ధి, మనస్సు నియంత్రణ, ఆత్మ సాధన అనేవి యోగా సాధనలో ఉన్నాయన్నారు. ఇలాంటి మహత్తరమైన యోగా కార్యక్రమానికి ఈరోజు పెద్ద సంఖ్యలో హాజరైన వారందరినీ అభినందిస్తున్నాను. మీరు చూపిన ఆసక్తి యువతలో చైతన్యం, ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు మార్గం చూపుతుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. మీ ఇంట్లోనే ఒక అరగంట యోగ సాధన చేస్తే ఆరోగ్యమే కాక మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని, ఈ యోగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని యోగా, ధ్యానం, వాకింగ్ వంటి మంచి అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఏదైనా కొత్త అలవాటు చేసుకోవాలంటే దానిని కనీసం 21 రోజుల పాటు నిరంతరంగా ఆచరించాలని నిపుణులు చెబుతున్నారు. ధూమపానం వంటి చెడు అలవాట్లను మానుకోవడంలోనూ, యోగా వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవడంలోనూ ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ప్రజల్లో యోగాపై మంచి అవగాహన ఏర్పడిందని చెప్పారు. మరో కొన్ని రోజులు ఇదే ఉత్సాహంతో కొనసాగితే యోగా ప్రజల దైనందిన జీవితంలో భాగమవుతుందని పేర్కొన్నారు.



ప్రస్తుతం ఉదయం వేళల్లో వాకింగ్‌కు వచ్చే అనేక మందిని చూస్తున్నామని, వారిని ఎవరూ బలవంతం చేయకపోయినా అది వారి జీవనశైలిలో ఒక భాగంగా మారిందని చెప్పారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఏదో ఒక ఆరోగ్యకరమైన శారీరక కార్యకలాపాన్ని తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. గత 13 రోజులుగా యోగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది విశేష కృషి చేశారని కలెక్టర్ అభినందించారు. ముఖ్యంగా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా సమన్వయం చేస్తూ వివిధ ప్రాంతాల్లో నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. మనం అందరం ప్రతి రోజు యోగా సాధన చేసి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించుకుందామన్నారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు.

**సర్టిఫికెట్ల ప్రధానం:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన యోగా పోటీలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారితో పాటు యోగా గురువులను, విన్యాసాలను చేసిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సర్టిఫికెట్లను అందించి, సన్మానం చేశారు.

**ప్రత్యేక ఆయుష్ వైద్య శిబిరాలు ఏర్పాటు:** ఈ సందర్భంగా హోమియోపతి, యునాని, ఆయుర్వేద వైద్య విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు, అవగాహన స్టాళ్లను సంబంధిత అధికారులు ఏర్పాటు చేశారు. శిబిరాలను సందర్శించిన సుమారు 400 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే ఆయుష్ వైద్య విధానాల ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస రాజు, మెప్మా పీడి కిరణ్ కుమార్, డిఎం హెచ్ఓ డా.సుజాత, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయూమ్, జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వార్త

చేయక తప్పని పనిలో కూడా జాప్యం చేస్తే కాలం ఆ పనిని నిష్ఫలంగా మార్చివేస్తుంది.

- జి.ముర్రే


# గాంధీ సరో'వరం'

భాగ్యనగర అభివృద్ధి చరిత్రలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు అత్యంత కీలకంగా మారనుంది. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమంలో భాగంగా బాపుఘాట్ ప్రాంతంలో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టుకు దాదాపు ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండబోవు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక, పర్యావరణ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని తలపోసింది. తాజాగా అందుకు అవసరమైన 83 ఎకరాలకుపైగా భూమిని బదలీ చేసేందుకు కేంద్ర రక్షణ శాఖ అనుమతించడాన్ని స్వాగతిద్దాం. హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు కలిగేలా మూసీనదిని కాలుష్యరహితంగా మార్చి కొత్త పర్యాటక కేంద్రాలను సృష్టించేందుకు ఈ సరోవర్ ప్రాజెక్టు దోహదపడుతుందన్నది ప్రభుత్వ వ్యూహం. ప్రభుత్వ ప్రతిపాదిత ప్రణాళికల ప్రకారం గాంధీ సరోవర్‌లో మహాత్మా గాంధీ నిలువెత్తు విగ్రహం, మ్యూజియం, విజ్ఞాన కేంద్రం, హ్యాండ్లూమ్ శిక్షణ కేంద్రం, ధ్యానసిద్ధి గ్రామం, పర్యాటక విశేష ప్రాజెక్టుగా రూపొందుతుంది. జంటనగరాల ప్రజలకే కాకుండా దేశవ్యాప్త పర్యాటకులకు ఈ ప్రాజెక్టు ద్వారా గాంధీజీ స్ఫూర్తిని మదిలో నింపే ప్రయత్నం మంచి ఆలోచనే. ఈ ప్రాజెక్టును గొప్ప సాంస్కృతిక చిహ్నంగా, వివాదారహితంగా రూపుదిద్దుకోవాలంటే కేవలం కాంక్రీట్ నిర్మాణాల సమాహారంగా కాకుండా హైదరాబాద్ ప్రజల మానస పుత్రికగా మార్చాలి. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం, అనే మూడు అంశాల ప్రాతిపదికగా ఈ ప్రాజెక్టును నిర్మించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ఈ ఆశయాల నేపథ్యంలో సమతుల్యత సాధించాలి. గాంధీ సరోవర్ ప్రాజెక్టును సక్రమంగా నిర్మించి, సజావుగా పూర్తి చేయాలనే చిత్తశుద్ధి పక్కాగా ఉండాలి. ఈ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో ఉండే కొన్ని నివాస ప్రాంతాలపై ప్రభావం పడుతుంది. వాటి విషయంలో ప్రభుత్వ మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయాల్సిన అవసరముంది. నిర్వాసితుల సమస్య ఏర్పడినప్పుడే రాజకీయ అవరోధాలు పుట్టుకొస్తాయి. ఇలాంటి సందర్భంలో స్థానికులు, పౌరసంఘాలు ఆందోళనలు వెల్లువెత్తుతుంటాయి. వీటన్నిటినీ ఎదురొడ్డి పరిష్కారాలు చూపితేనే ప్రజల్లో ప్రభుత్వ పట్ల విశ్వాసం పెరుగుతుంది. ప్రభుత్వ లక్ష్యాలను పరిపూర్ణం చేయవచ్చు.ప్రధానంగా రేపొచ్చే ప్రయోజనాల విషయమై రాజీపడరాదు. పర్యావరణ పరిరక్షణ పేరిట ప్రజల జీవనోపాధిపై ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలి. గోల్కొండ ఆర్టిలరీ పరిధిలోని రూ. 533 కోట్ల విలువైన భూముల బదలాయింపునకు అనుమతితోపాటు వర్క్ పర్మిషన్ ఇస్తూ కేంద్ర రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నిరంతరం మూసీ నదిలో మంచినీరే ప్రవహించాలన్న లక్ష్యంతోపాటు ఆ ప్రాంత పునరుజ్జీవనానికి ప్రభుత్వం నడుంకట్టిన విషయం విదితమే. కొన్ని అవాంతరాలున్నా ముందుకు సాగాలనే సంకల్పంతో ఉంది. నదీ పరీవాహక ప్రాంతాన్ని సంపద సృష్టించే ఆర్థిక నడవాగా, పర్యావరణ, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దితే భాగ్యనగరం స్వరూపమే మారిపోతుంది. గాంధీ సరోవర్ ప్రాజెక్టుగా చేపట్టి బాపూఘాట్ త్రివేణి సంగమం వద్ద 200ఎకరాల్లో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నది.రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ గ్రామం, రాజేంద్రనగర్ మండలంలోని హైదర్‌గూడ, గోల్కొండ మండలంలోని ఖిలా మహ్మద్ నగర్ గ్రామాల పరిధిలో నాలుగు విభాగాలుగా విస్తరించి ఉన్న 83.814ఎకరాల భూమి తాజా ఉత్తర్వులలోప్రభుత్వానికి దఖలు పడనున్నాయి. వర్కింగ్ పర్మిషన్ అందినందున మూసీ నదీ పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ భూ సర్వే చేపట్టి పనులు ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టులోనే పర్యాటక శాఖకు చెందిన 36 ఎకరాలు న్నందున ప్రాజెక్టు సర్వాంగ సుందరంగా సకలసౌకర్యాలతోనిర్మించి ప్రాజెక్టు చేసేందుకు అన్ని వనరులు దక్కాలన్న లక్ష్యం పూర్తి ప్రాజెక్టుతో హైదరాబాద్ అభివృద్ధిలో అందున గాంధీ సరోవర్ మూసీనదీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంవలన నగరంలో మరిన్ని సౌకర్యాలు ఏర్పడతాయని నగర ప్రజలు ఆనందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈప్రాజెక్టు అభివృద్ధిపట్ల చిత్తశుద్ధితో ఉన్నందునే రక్షణశాఖ భూమిని ప్రభుత్వానికి ధారాదత్తం చేయడంలో ఎలాంటి అసౌకర్యం కలగలేదు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ ప్రక్రియను పూర్తి చేయడంలో చేసిన సహకారానికి ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారముంటే రాజకీయాలకు అతీతంగా ప్రాజెక్టులుసజావుగా పట్టాలెక్కుతాయనడానికి నేటి క్లియరెన్స్ నిదర్శనం. కేవలం పేరుకే కాకుండా గాంధీతత్వశాస్త్రాన్ని బోధించే అతి పెద్ద మ్యూజియంను ఈప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తారు. పర్యాటకంగా ఈప్రాంతం విశేష అభివృద్ధికి వీలైన అన్ని ప్రణాళికలనూ ఈ ప్రాజెక్టులో చేర్చింది. ఇవన్నీ నగరవాసులకు వరంగానే చెప్పాలి. మూసీ, ఇసా నదుల సంగమస్థలిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపడుతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు, గుజరాత్‌లోని సర్దార్ సరోవర్ ప్రాజెక్టు స్థాయిలో వెలుగొందగలదు. ఆశయం ఎంత గొప్పదైనా అమలులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం కష్టమేనని ఏ భారీప్రాజెక్టు అయినా వెల్లడిస్తుంది. మహాత్మా గాంధీ అస్థికలు నిమజ్జన ప్రదేశంలో ఈ ప్రాజెక్టు తలపెట్టినందున ప్రాజెక్టుకు సంబంధించిన నామకరణంపై ఇబ్బందులు రావు. మూసీ నిర్వాసితుల వ్యవహారమొక్కటే పకడ్బందీగా పరిష్కరించుకోగలిగితే మూసీ నది ప్రాజెక్టులో జలసిరులు పొంగుతాయి. గాంధేయ విలువలతో ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రాన్ని కొత్త తరానికి పరిచయం చేయడం ఎంతో అవసరం.



అంతులేని కోరికలుండడమే పెద్ద దోషం. ఇతరుల గురించి చెడుగా చెప్పడమే పెద్ద పాపం. సత్యంగా ప్రవర్తించడమే నిజమైన తపస్సు.

గురజాడ అప్పారావు



అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.

వి. జాన్సన్

# గుర్తొచ్చినప్పుడు 'సర్' చేస్తామంటే ఎలా?

**కొత్తగా ఓటు పొందాలంటే మీరు భారతీయ పౌరులేనని రుజువు చేసుకోవాలని ఎన్నికల సంఘం నిర్దేశం చింది. పౌరసత్వం ఏ విధంగా నిరూపించుకోవాలో వివరా లు ఇవ్వలేదు. నిజానికి స్వతంత్ర భారతదేశంలో ప్రత్యే కంగా పౌరసత్వకార్డు విధానమే లేదు. లేని పౌరసత్వాన్ని నిరూపించుకోవాలని ప్రజలను నిర్దేశించడం ఆశ్చర్యం కలిగి స్తోంది. సహజంగా పాస్‌పోర్టు, పాన్ కార్డు, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డులుగా గుర్తింపు కార్డులుగా చెలామణి అవుతున్నాయి. అయితే ప్రజలందరికీ అందు బాటులో వున్న ఏకైకకార్డు ఆధార్కార్డు. కానీ ఇది పౌర సత్వకార్డుగా పరిగణించరని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఈ స్థితిలో ప్రజలు తమ వద్దవున్న కార్డులను ఎన్నికల సంఘం ఉద్యోగులకు చూపిస్తే, ఆ కార్డులను ఎన్నికల సంఘం ఉద్యోగి అంగీకరిస్తే మీకు కొత్తగా ఓటు వచ్చే అవకాశం వుంటుంది. లేదంటే లేదు.**



అన్నవరపు బ్రహ్మయ్య

ఎంతమంది దోషులైన తప్పించుకోవచ్చుకాని, ఒక్క నిర్దోషికి కూడా శిక్షపడకూడదనేది భారత దేశ న్యాయవ్యవస్థ సిద్ధాంతమని చెబుతుంటారు. అదే తరహాలో'అర్హత కలిగిన ఏ పౌరుడుని వదిలేయ కూడదు.. అర్హతలేని ఏ వ్యక్తిని ఓట్ల జాబితా చేర్చకూడదు' అంటూ స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ (సర్) సందర్భంగా భారత ఎన్నికలసంఘం ప్రకటన విడుదల చేసింది. కానీ ఆచరణలో పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. తరచూ ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలస వెళ్లడం, ఒకే వ్యక్తి రెండు మూడు ప్రాంతాల్లో ఓటు కలిగి వుండటం, చనిపోయిన వ్యక్తుల ఓట్లను తొలగించక పోవడం, భారత్లో అక్రమంగా చొరబడిన విదేశీయులు ఓటు కలిగి వుండటం వంటి కారణాలవల్ల ఈ స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ అవసరమని ఎన్నికల సంఘం చెబుతోంది. తెలుగు రాష్ట్రాలలో జూన్ 15 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం జులై 14వ తేదీ వరకు కొనసాగుతుంది. ఆ తర్వాత జులై 21నుంచి ఆగస్టు 20వ తేదీల మధ్య ఓటర్లు నుంచి అభ్యంతరాలు తెలియ చేయవచ్చు. చివరకు 2026, సెప్టెంబరు 22వ తేదీ ఫైనల్ ఓటర్ల జాబితా ప్రచురితమవుతుంది. స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ 1951 నుంచి 2002వ సంవత్సరం వరకు ఎనిమిది సార్లు చేసినట్టు ఎన్నికల సంఘం చెబుతోంది. చివరిగా 2002లో చేసినట్టు పేర్కొంది. ప్రతి ఐదేళ్లకు ఎన్నికలు నిర్వహించినట్టుగా ప్రతి 5లేక 10ఏళ్లకు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూచేస్తే బాగుంటుంది. కానీ ఎన్నికల సంఘానికి గుర్తు వచ్చినప్పుడు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ చేయడం, ఓటు కావాలంటే తమపౌరసత్వాన్ని నిరూపించుకోవాలని ప్రజలకు నిర్దేశించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. 21 సంవత్సరాలుగా మౌనంగా వున్న ఎన్నికల సంఘం ఇప్పుడే స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ చేయాలని నిర్ణయించడం, దానికి 2002-04 ఎన్నికల ఓటర్ల జాబితా ప్రామాణికంగా తీసుకుకోవడానికి ప్రామాణికత ఏమిటి? స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ చేసే ఎన్నికల సంఘం ఉద్యోగి పరిశీలనకు వచ్చినప్పుడు ఒకసాధారణ ఓటర్లు తాను 2002-04వ సంవత్సరంలో ఓటు చేశానని రుజువుచేసుకోవాలి. అలా చేసుకోలేదనుకో ఇబ్బందుల్లో పడ్డట్టే. అంటే ఒక సామాన్య ఓటరు/పౌరుడు 2002-04వ సంవత్సరంలో ఏ నియోజకవర్గంలో నివసించింది, ఏ పోలింగ్ బూత్‌లో ఓటు చేసింది గుర్తు తెచ్చుకోవాలి. సహజంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు పంట పొలాలు, ఇళ్లు వుంటాయి కాబట్టి అక్కడే వుండే అవకాశం వుంటుంది. కానీ పట్టణ, నగర ప్రాంతాల్లో జీవించే ప్రజలలో 80 శాతం మంది ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చినవారే వుంటారు. వారు ఎక్కడ పని దొరికితే అక్కడ, ఎక్కడ చౌకగా ఇల్లు అద్దెకు లభిస్తే అక్కడకు మారుతుంటారు. ఇలా వలసవచ్చిన వారిలో అక్షరాస్యులు కూడా తక్కువగా వుంటారు. కానీ వీరందరూ తమ ఇంటికి ఎన్నికల సంఘం ఉద్యోగులు వచ్చినప్పుడు 2002-04 ఎన్నికల్లో తాము ఓటు చేసింది ఎక్కడో గుర్తుతెచ్చుకొని చెప్పాలి. లేదంటే కష్టాలుతప్పవు. గత ఎన్నికల్లో మీరు ఓటు చేసినప్పటికీ 2002-04 ఎన్నికల ఓటరు లిస్టులో మీరు పేరులేకపోతే మీరు కొత్తగా మరల ఓటరుగా చేరాలి.అయితే కొత్తగా ఓటు పొందాలంటే మీరు భారతీయ పౌరులేనని రుజువు చేసుకోవాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. పౌరసత్వం ఏ విధంగా నిరూపించుకోవాలో వివరాలు ఇవ్వలేదు.




నిజానికి స్వతంత్ర భారతదేశంలో ప్రత్యేకంగా పౌరసత్వకార్డు విధానమే లేదు. లేని పౌరసత్వాన్ని నిరూపించుకోవాలని ప్రజలను నిర్దేశించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. సహజంగా పాస్‌పోర్టు, పాన్ కార్డు, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డులుగా గుర్తింపు కార్డులుగా చెలామణి అవుతున్నాయి. అయితే ప్రజలందరికీ అందుబాటులో వున్న ఏకైకకార్డు.. ఆధార్కార్డు. కానీ ఇది పౌరసత్వకార్డుగా పరిగణించరని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఈ స్థితిలో ప్రజలు తమ వద్ద వున్న కార్డులను ఎన్నికల సంఘం ఉద్యోగులకు చూపిస్తే, ఆ కార్డులను ఎన్నికల సంఘం ఉద్యోగి అంగీకరిస్తే మీకు కొత్తగా ఓటు వచ్చే అవకాశం వుంటుంది. లేదంటే లేదు. ప్రతి ప్రభుత్వ కార్యకలాపాలకు ఆధార్ను లింక్ చేసే ప్రభుత్వం, ఆధార్ను అధికారికంగా గుర్తించకపోవడం ఆశ్చర్యంకలిగిస్తోంది.బ్యాంకులు మొదలుకొని ఆర్థిక లావాదేవీలు జరిగే ప్రతి కార్యాలయంలోనూ ప్రజలు కె.వై.సి. (నో యువర్ కస్టమర్) ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాల్సివుంది. ఎన్నికల సంఘం కూడా ఆధార్‌కార్డు తమ అనుసంధానం చేసుకోమని గతంలో పిలుపు నిచ్చింది. కానీ ఇప్పుడు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూకు మాత్రం ఆధార్‌ను పరిగణలోకి తీసుకోలేమని చెప్పడం ప్రభుత్వ ద్వంద్వ విధానాన్ని బహిర్గతం చేస్తోంది. చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్, ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు ముందుగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి ఈ స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ విధానాన్ని వివరించాలి. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఎజంట్లకు శిక్షణ ఇవ్వాలి. బూత్ లెవెల్ ఏజంట్లు ప్రజల నుంచి రోజుకి 50 అప్లికేషన్ల వరకు సేకరించి ఎన్నికల అధికారులకు సమర్పించవచ్చు. ఈ నేపథ్యంలో ఓటర్ల నమోదు, సమీక్షలో రాజకీయపార్టీల ప్రతినిధులు ప్రమేయం కీలకం అయ్యే అవకాశం వుంది. ఓటర్ల నమోదు, సమీక్ష జరిగిన తర్వాత ఎన్నికలసంఘం ఓటర్ల జాబితా ప్రకటిస్తుంది. జాబితాలో మీరు పేరు లేకపోతే జిల్లా కలెక్టరు/డిస్ట్రిక్ట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్కు ఫిర్యాదు చేయాలి. అక్కడ కూడా మీకు ఓటు లభించకపోతే చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్కు ఫిర్యాదు చేసి ఓటుపొందవచ్చు.అయితే బూత్ లెవెల్ అధికారి ఓటు తిరస్కరించిన తర్వాత ఓటర్లు ఎవరికి వారు సొంతగా ఫిర్యాదుచేసి ఓటు పొందడం అంత తేలికైన వ్యవహారంకాదు. భారతదేశంలో సగటు అక్షరాస్యత 80.9 శాతం అయినా, గ్రామీణ ప్రాంతాల్లో 77 శాతంగా వుంది. ఈఅక్షరాస్యత శాతం కూడా నిజంకాదు.ఎందుకంటే ప్రజలకు సంతకం చేయడం నేర్పించి అదే అక్షరాస్యతగా రికార్డు చేస్తున్నారు. అక్షరాస్యత అంటే ఏదైన ఒక అంశాన్ని పూర్తిగా సొంతగా చదవకలిగి,ఆపైన విశ్లేషణ చేయగల సామర్థ్యం వున్నప్పుడు మాత్రమేదాన్ని అక్షరాస్యతగా భావించాలి. కంప్యూటర్ అక్షరాస్యత వచ్చి 12 నుంచి 25 శాతం మాత్రమేనని రికార్డులు చెబుతున్నాయి. ఈ స్థితిలో ప్రజలు తమ ఓటు హక్కును 2002-04ఎన్నికల ఓటర్ల జాబితాకు మ్యాచ్ చేయాలని నిర్దేశించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అప్రస్తుతమైన ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓటర్ల జావితా విషయంలోనే కాదు, ప్రజల పరిజ్ఞానాన్ని పరిగణలోకి తీసుకోకుండానే అనేక ప్రభుత్వశాఖల తమ సేవలను ఆన్లైన్‌లోకి మార్పు చేశాయి. కార్యాలయాలను కంప్యూటరైజేషన్ చేసినప్పుడు అందులో పనిచేసే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రజలకు మాత్రం ఎటువంటి శిక్షణ వుండదు, కానీ ఆన్లైన్లోనే పనులు చేసుకోమని చెబుతారు. ఆన్లైన్ చేయడం వల్ల అంతంత మాత్రపు చదువుకున్న సామాన్య ప్రజలు ఎక్కడలేని ఇబ్బందులకు గురవుతున్నారు.ఉదాహరణకి గతంలో రైలు ప్రయాణం కోసం స్టేషన్‌కు వెళ్లి డబ్బుతీసుకొని అడిగిన రిజర్వేషన్ టిక్కెట్ ఇచ్చేవారు. ఇప్పుడు కంప్యూటరైజేషన్ వల్లసామాన్య మానవులెవ్వరూ టిక్కెట్ పొందలేరు, తప్పనిసరిగా మధ్యవర్తిని ఆశ్రించవలసిందే. అదే విధంగా రిజిస్ట్రేషన్ కార్యాయాలు, ఆర్టీవో కార్యాలయాలలో చేతిరాతతో పనులు జరిగేవి, ఇప్పుడు కంప్యూటరైజేషన్ చేయడం వల్ల మధ్యవర్తులకు వేల రూపాయలు ఖర్చుచేయవలసి వస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వాలు మధ్యవర్తులను ఆశ్రించవద్దు అంటూ పెద్దపెద్ద బోర్డులు పెడతాయి. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, ప్రజలతో సంబంధం లేకుండా చేస్తున్న కంప్యూటరైజేషన్ చూస్తుంటే తెలుగునాట వున్న 'చదువుకోక ముందు కాకర కాయ అని, చదువుకున్న తర్వాత కీకర కాయ అని పలికినట్టు' అనే నానుడి గుర్తుకు వస్తోంది. ●

# ప్రతీకార దాడులతో ప్రయోజనమేమిటి?

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రైన్ యుద్ధం ఎడతెగక సాగుతోంది. రెండు దేశాలు ప్రతీకార దాడులతో రెచ్చిపోతున్నాయి. ఇటీవల రష్యా రాజధాని మాస్కోపై ఉక్రెయిన్ కనివినని రీతిలో దాడులు చేసింది. రష్యాలోని ఒక రిఫైనరీలో తీవ్ర దాడి జరిగింది. ఇది ఆగ్నేయ మాస్కోలో ఉంది. ఇది అత్యంత పెద్ద రిఫైనరీ. దీని పైనే ఉక్రెయిన్ కన్నేసింది. దీన్ని దెబ్బ తీస్తే రష్యా ఆర్థిక మూలాలు దెబ్బ తింటాయానే ఉద్దేశంతో కపోట్నా జిల్లాలో వున్న రిఫైనరీ పైనే మూడు సార్లు దాడి చేసింది. ఈసారి జరిగిన దాడిలో ఆ రిఫైనరీలో మంటలు ఉవ్వెత్తున్న ఎగసిపడ్డాయి. ఆ దాడికి ఆకాశమంతా దట్టమైన పొగలతో నిండిపోయింది. ఈ దాడితోరష్యా ఆగ్రహం ప్రకటించింది.మేము అనుకున్న విధంగానే రష్యాను దెబ్బ తీశామని ఉక్రెయిన్ కూడా ప్రకటన గుప్పించింది. ఉక్రెయిన్‌ను దెబ్బతీస్తే, మాస్కోను కూడా తీవ్రంగా దెబ్బ తీస్తామని, ఈసారి మా దాడి అత్యంత భయకరంగా ఉంటుందని, ఇక యుద్ధం ముగిపు పలికే సమయం ఆసన్నమైందని, దౌత్య పరంగా రష్యానే యుద్ధంకు ముగింపు పలకాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జెలెన్ స్కీ అభిమతంగా ఉంది. కానీ రష్యా అందుకు సుముఖం గా లేదు. ఇదిలా ఉంటే రష్యా ప్రకటన మరో విధంగా ఉంది. ఉక్రెయిన్‌కు చెందిన దాదాపు వెయ్యి డ్రోనులు, నాలుగు క్షిపణులు ధ్వంసం చేశామని రష్యా ప్రకటించింది. ఇలా ప్రతీకార దాడులతో రెండు కూడా సామరస్యంగా ఆలోచించకుండా దాడులతోనే రెచ్చిపోతున్నాయి. అయితే ఫ్రాన్స్‌లో జరిగిన జి 7దేశాల సదస్సులో ఐరోపాకు చెందిన సభ్య దేశాలు ఉక్రెయిన్‌కు మద్దతు ప్రకటించాయి. అమెరికా అధ్యక్షులు ట్రంప్ సమక్షంలో ఈ ప్రకటన చేయడం గమనార్హం. ట్రంప్ ఆలోచన వేరేగా ఉంది. యుద్ధాన్ని నివారించడానికి శాంతిపై మనసు పెడతామని ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ ఆరాటం అంతా రెండు దేశాలు శాంతి బాటపట్టాలి అనే తలంపుగా ఉంది. వాస్తవానికి ఇలా ప్రతీకార దాడులతో నష్టం మనకే అనే విషయం రెండు దేశాలు గ్రహించకపోవడం శోచనీయం. ఇంకా ఎన్నాళ్ళు అని ఈదాడులు నివారించలేని అమెరికా, ఇరాన్ యుద్ధమే శాంతితో ముగిసింది. ఇప్పుడు దృష్టి అంతా రష్యా, ఉక్రెయిన్‌పైనే ఉంది. దీని నివారణకు ట్రంప్ ఆలోచనలో ఉన్నారు. చిన్న దేశమైనా ఉక్రెయిన్‌కు ఐరోపా దేశాలు అండగా నిలుస్తున్నాయి.అటు వంటప్పుడు ఉక్రెయిన్‌కే ఈ ఐరోపా దేశాలు నచ్చజెప్ప వచ్చు అనే మీమాంస ఎదురవుతోంది. చిన్న దేశమైనా ఉక్రెయిన్ దాడిచాలా భీతహంగా ఉంది. రాజీ చర్యలు ఉక్రెయిన్ నుంచే రావాలి అని రష్యా పట్టుదలగా ఉంది. ఇక్కడ యుద్ధం ఆగాలి అంటే ఉక్రెయిన్‌కే ఐరోపా దేశాలు చెప్పాలి. ట్రంప్ కూడా ఉక్రెయిన్‌కే చెబితే యుద్ధం ఆగిపోయే అవకాశాలున్నాయి. ఒకవేళ ఉక్రెయిన్ రాజీకి ఒప్పుకుంటే దాని పునర్ నిర్మాణానికి అంటే రష్యా దాడులతో నష్టపోయిన ప్రాంతాలను, కట్టడాలను రష్యానే నిర్మాణం చేపట్టాలి. మరి ఉక్రెయిన్ దాడితో నష్టపోయిన రష్యాలోని కట్టడాలను ఎవరు పునర్ నిర్మిస్తారు అనే ప్రశ్న ఉదయిస్తుంది. అదే పెద్దసమస్యగా ఉంది. దీనికి ఒక కార్యాచరణ రూపొందించాలి. ప్రతీకార దాడులతో నష్టాన్ని నివారించాలి. రెండు దేశాలకు ఆమోదయోగ్యమైన చర్యలు చేపడితే యుద్ధం నివారణ ఆగిపోగలదు. దీనికి భారత్ కూడా ప్రయత్నం చేయాలి. ట్రంప్, మోడీ కలిసి ఈ యుద్ధానికి ముగింపు పలుకుతారని ఆశిద్దాం. ●

# ప్రజావాక్కు



## సాంకేతికత మానవాళికి సేవకుడిగానే ఉండాలి

కృత్రిమ మేధస్సు అనే సాంకేతికవిప్లవం, హరిత ఇంధన పరివర్తన అనే పర్యావరణ ఉద్యమం ఈ ఇరవై ఒకటో శతాబ్దపుఅత్యంత కీలకమైనమార్పులు.కృత్రిమ మేధస్సు లేనిప్రపంచంలో స్వచ్ఛమైన ఇంధనంవైపు సాగే ప్రయాణం సరళంగా అనిపించవచ్చు, కానీ అలా చేయడం వల్ల ఉత్పాదకత,ఆవిష్కరణలు,సామర్థ్యాలలో లభించే అపారమైన ప్రయోజనాలను కోల్పోతాము. కృత్రిమ మేధస్సు శాస్త్రీయపరిశోధనలను వేగవంతం చేయగలదు, విద్యుత్ గ్రిడ్‌లనుసమర్థవంతంగా నిర్వహించగలదు,వనరుల వినియోగాన్ని మెరుగుపరచగలదు. ఇది ఆరోగ్యరక్షణను పటిష్ఠంచేస్తూ,వాతావరణమార్పులకుఅనుగుణంగా మారుతూ హరిత పరివర్తనను మరింత వేగంగా, ప్రభావవంతంగా మారుస్తుంది. సాంకేతికత ఎల్లప్పుడూ మానవాళికి సేవకుడిగానే ఉండాలి తప్ప యజమాని కాకూడదు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రమాదకరంగా గ్రామీణ రోడ్డు ప్రయాణాలు

వాతావరణమార్పులతో ఇటీవలకాలంలో తీవ్రమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతుండడంతో గ్రామీణ రోడ్ల వెంటప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. తరుచుగా చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడుతుండడం, విద్యుత్‌స్తంభాలు విరిగి పడుతుండడంతో కరెంట్ తీగలుతెగి రోడ్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. గ్రామస్థాయిలో అధికారులు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండి ఇలాంటి పరిస్థితులలో వెంటనే రోడ్లపై ఉన్న చెట్లను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలి. విద్యుత్ శాఖవారు విద్యుత్ వైర్లు తెగినచోట ప్రమాదాలు జరగకుండా తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి మరమ్మత్తులు చేయాలి. రోడ్లు బాగా దెబ్బతిన్న చోట సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు చేపట్టాలి.

- తోట యోగేందర్, నల్లగొండ జిల్లా

## ఇండ్ల స్థలాలలో మరుగుదొడ్ల నిర్మాణం

తెలంగాణ రాష్ట్రంలోని మండల కేంద్రాలలో ఇండ్ల స్థలాలలో అగ్రవర్ణాల వాళ్ళు అక్రమంగా భూ కబ్జాలు చేసి మరుగుదొడ్లు నిర్మించారు. అడిగితే దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారు. పోలీస్, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి నా పట్టించుకోవడం లేదు. అక్రమంగా మరుగుదొడ్లు నిర్మిం చిన వారిపై 1989 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. రెవిన్యూ రికార్డులు పరిశీలించి మాదిగలకు న్యాయం చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

## బాబాలందరూ ఒకటే..మోసగాళ్ళు

పూణేలో ఒక మహిళా భక్తురాలిని 15ఏళ్లుగా బంధించి అత్యాచారం జరిపిన రాధామోహన్ మిశ్రాబాబా లాంటివారే బాబాలందరూ.ఒక్కొకడు ఒక్కోరకం.ఒకడు మహిళలను లొంగదీసుకుంటాడు.ఇంకొకడు దిట్టమైన మొగవాళ్ళను ఆకర్షిస్తాడు. మరొకడు ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమం నిర్మిస్తాడు. ఇంకొకడు హత్యలు,మరొకడు అత్యాచారాలు, మాదకద్రవ్యాల అమ్మకాలు ఇంకొకడు, కల్తీసరుకులు, కల్తీమందులు విక్రయిస్తుంటారు. ఇలాంటి బాపతులు దేశమంతా ఉన్నారు.వీరంతా దొంగలే. ఐతే తమాషా ఏమిటంటే వీరికి మన ముఖ్య మంత్రులు, ప్రధానులు సన్మానాలు చేస్తారు. గురుపూజోత్సవం రోజు శాలువాలు కప్పుతారు. సహజంగా బాబాల వద్ద మహిమలు, మహత్యాలు ఉన్నాయని ముఖ్యమంత్రులే భావిస్తారు. మహిమలు మహత్యాలు ఎవరివద్ద లేవు.మోసం, అబద్దం అది ప్రకృతి సూత్రాలకు విరుద్ధం.మరి ఎందుకు ఇలాంటి వారిని అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టకుండా ఈసన్మనాలు ఏంటీ?

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

## చేసిన మేలు మరువరు

కేంద్ర ప్రభుత్వం 2014లో ప్రారంభించిన స్వచ్ఛ భారత్ కొత్తదేమీ కాదు. ఇందిరాగాంధీ హయాంలోను ఈ పథకం ఉంది. పరిసరాల శుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిన వారు ఇందిరాగాంధీ. ఈవిషయంలో మొట్టమొదట ప్రజలలో చైతన్యం తెచ్చినవారు ఇందిరాగాంధీ. ఇప్పుడు మన్ కి బాత్ అంటు ప్రధాని మోడీ రేడియో ద్వారా తన మనసులోని భావాలనుప్రజలతో పంచుకుంటున్నట్లుగానే ఆనాటి ప్రధాన మంత్రులు, కేంద్రమంత్రులు, ప్రకృతి వైపరీ త్యాలు,పొరుగు దేశాలతో యుద్ధం వంటివి వచ్చినప్పుడు రేడి యోలో తమ సందేశం వినిపించేవారు.ప్రజలను వ్యక్తి గతంగా కలుసుకుని ధైర్యం చెప్పేవారు.కొండంత చేసినా గోరంత ప్రచారం చేసుకొనేవారు. మహనీయులను మరువరాదు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## మండలాల పునర్విభజన అవసరం

జనాభాలో భారత దేశం ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది.దేశంలో లోక్‌సభ,రాజ్యసభ, అసెంబ్లీ స్థానాలా సంఖ్య త్వరలో పెరగనున్నాయి. అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో 10జిల్లాలున్న వాటిని 33 జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. పరిపాలన సౌలభ్యం కొరకు రవాణా సౌకర్యం, విద్య, వైద్యం, మార్కెట్, ప్రభుత్వ కార్యా లయంలో పనులను దృష్టిలో పెట్టుకొని మండలాల పునర్విభజన చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# శాస్త్రీయతతో మూఢ విశ్వాసాలు కరిగిపోతాయా?

దాడిశెట్టి శ్యామ్ కుమార్

మానవుడు జీవనం కొనసాగిస్తున్న దశ నుండి చివరి వరకు ప్రతీదీ అనాదిగా వస్తున్న ఆచారాల వ్యవహారాల్లో ఉండే విశ్వాసాలను ఎక్కువగా అనుసరిస్తూనే ఉంటారు. కొన్నిసార్లు అతివిశ్వాసాలు అనర్థదాయకాలుగా గోచరిస్తుంటాయి. తెలిసి తెలియక పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం వలన కావచ్చు, కొన్ని అపోహలను కల్పించుకొని సమాజంలో వాస్తవికతకు దూరంగా ఉండడం వలన దైనందిన జీవితంలో అనేక సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ఈ క్రమంలోనే మానవ మేధస్సు ఊహాత్మకమైన మానసిక సంఘర్షణకు లోనుఅయ్యే క్రమంలోనే మూఢ నమ్మకాలు విస్తరిస్తున్నాయేమో అని అనిపిస్తుంది. అట్లాని సమయ సందర్భానుచితంగా కొన్ని విషయాలు నమ్మగలిగే రీతిలో ఉంటే నమ్మకాలు వమ్ము కావేమో. మితిమీరిన మూఢనమ్మకాలు సమాజంలో మానవుల మానసిక వికాసంపై ప్రభావాన్ని చూపిస్తూ ఉంటాయి. నమ్మకాలు ప్రగతిశీలకమైనవిగా ఉండాలి తప్ప సమాజాన్ని అంధకారంలోకి తీసుకుపోయే విధంగా ఉండకూడదు. నమ్మకాలు మానవ జీవన విధానాల్లో క్రియాశీలకంగా ఉంటున్నప్పటికీ, మూఢ నమ్మకాలు మాత్రమే సమాజంలో చాలా సార్లు అనర్థాలను సృష్టిస్తుంటాయి. చేతబడి , దెయ్యాలు, భూతాలు ఇలాంటి పదాలన్నీ కూడా మానవ జీవన విధానాల్లో మూఢ విశ్వాసాలకు దగ్గరగా ఉన్నట్టుకనిపిస్తుంటాయి. మానవ మేధస్సులోకి చొచ్చుకు వస్తున్న అనేక భిన్న ఆలోచనలు మానవుల్లో అనేక సందేహాలు సమస్యలకు కారణం అవుతున్నాయి.సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ఎదుర్కోలేని పరిస్థితిల్లో లేనప్పుడు ఈ క్రమంలో కొన్నిసార్లు కొందరు సమస్యలకు వ్యతిరేక శక్తులే కారణం కావచ్చునే సంఘర్షణతో మూఢ విశ్వాసాల వైపు మొగ్గుచూపుతుండడం గమనార్హం. అయితే మూఢనమ్మకాలు మానవ జీవన విధానాలకు అవరోధాలుగా మిగిలిపోకూడదు. మనోవిజ్ఞాన శాస్త్ర ప్రకారం మానవుడు తన చుట్టూ ఉన్న పరిసరాల్లో తిలకించే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఎందుకు, ఏమిటి ,ఎలా అనే ప్రశ్నలకు వేసుకుని సమాధానం దొరికినప్పుడే దానికి సరిగా స్పందించే తీరు నమ్మకమైనదిగా ఉంటుందని అనిపిస్తుంది. నిర్దిష్టమైన సరైన విశ్వాసం మనిషి ఆత్మ స్థైర్యానికి ప్రతీకగా నిలుస్తుంది ఇదే గనుక వ్యతిరేకంగా స్పందిస్తే అది మరో రూపం దాలుస్తుంది. చివరకు అచేతన స్థితిలోకి నెట్టి వేయబడుతుంది. ఇది మానవునిఆలోచన ధోరణిని బట్టి మారుతూ ఉంటుంది. సాంకేతికపరమైన అభివృద్ధి ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న శాస్త్రాన్ని సాంకేతికతను ఆధ్యాత్మికంతో జోడించే విధానం తరచుగా గోచరిస్తూ ఉంటుంది. అంతరిక్ష ప్రయోగాల నుండి మొదలు మానవుని దైనందిన జీవితం వరకు జీవితంలో నిర్ణీతమైన మంచి ఘడియలు, పంచాంగాల లాంటి వాటి పరిమితిలోనే పనులు చేయడం అనేది చూస్తుంటాం. చాలావరకు ముహూర్తాలను పెట్టుకుని పనులను ప్రారంభిస్తుంటారు. ప్రేతాత్మలు ఉంటాయని వాటిని




నిలువరించేందుకు పరమాత్మ స్వరూపాన్ని నమ్ముకోవడం చేసిన పనులు సక్రమంగా జరగడానికి విఫలం కాకుండా ఉండడానికి పూజలను నిర్వహించడం వ్యతిరేక భావనలను దుష్టశక్తులను అధిగమించడానికి దైవం అనే అంశం ముందుకు తీసుకురావడం ఇలాంటి ఎన్నో విషయాలు గమనిస్తే కొన్నిసార్లు మానవ మేధస్సు ఎంత ఉన్నతమైందో అంత భయం భక్తితో కూడుకున్నదని అనిపిస్తుంటుంది. గారడి విద్యలు లాంటివి ఎన్నో వినోదాత్మకంగా చాలావరకు అందరినీ రంజిపచేస్తుంటాయి. ఇలాంటి గారడీ విద్యలే మోసగాళ్ల చేతిలోకి వెళ్లి సమాజంలో మూఢవిశ్వాసాలను అధికంగా నమ్మేవారిని మోసం చేయడానికి దోహదపడతాయి. సాధ్యమైనంత వరకు భౌతికపరంగా వాస్తవికతను గుర్తించి నిజాన్ని కళ్ళతో చూసినప్పుడే విశ్వాసాలను నమ్మాలి కానీ ఏదో చెప్తే ఊహ ప్రపంచంలో కెళ్ళి చెప్పింది నమ్మితే అది నిజం కాదు. అలాంటప్పుడు అతి విశ్వాసాలు కూడా మితిమీరితే ఉపద్రవాలే వస్తాయి. విశ్వాసం ఉంటేనే మనిషి బతుకు జీవన విధానంలో అనుకున్నది సాధించగలరు. అదే మూఢవిశ్వాసాలు అయితే మానవ జీవన విధానాలు అనేక రకమైనటువంటి సమస్యలు తెచ్చి పెడుతుంటాయి . గతంతో పోలిస్తే సైన్స్ బాగా అభివృద్ధి చెందినప్పటికీ ఇప్పటికి ఎక్కువ శాతం మూఢవిశ్వాసాలపైన ఆసక్తి కనబరుస్తున్న వారులేకపోలేదు. కొందరు జన్మనామాన్ని, రాశులు నక్షత్రల ప్రామాణికంగా జాతకాలను సరిపోల్చుకుంటారు . చంద్రగ్రహణం సూర్యగ్రహణం ప్రభావాలను సైన్స్ దృష్టితో సరిచూడని వారు ఇప్పటికీ లేకపోలేదు. ఇలాంటివి ఎన్నో విషయాలు మానవ సమాజంలో అడపా దడపా గోచరిస్తుంటాయి. ఆధునిక యుగంలో కూడా మూఢవిశ్వాసాలపై ఆసక్తి అధికంగానే చూపిస్తున్న వారు ఎక్కువగానే ఉంటున్నారు. తద్వారా కొంతమంది వీటిని ఆసరా చేసుకుని సొమ్ము చేసుకోవడానికి వివిధ అవతారాలు ఎత్తి ప్రజలను నమ్మబలికి వారి నమ్మకాలను చివరికి వమ్ము చేసి మోసం చేస్తున్న మోసగాళ్ల మూఢవిశ్వాసాల పేరు మీద లక్షలాది రూపాయలు వసూలు చేసి పారిపోతున్నారు. నమ్మకాలు కూడా కొన్నిసార్లు అర్థరహితంగా మారుతుంటాయి. ఒక విషయంపై లోతుగా ఆలోచించే విధానం మానవ సమూహాల మధ్య ఒకేవిధంగా ఉండదు. ఏదైనానష్టం కలిగిస్తుందని మనసుకు అనిపిస్తే సరైన రీతిలో మానవ మేధస్సుకు జవాబు దొరకని పరిస్థితుల్లో మూఢవిశ్వాసాలకు దగ్గరవుతుంటారు. కొన్నిసార్లు సమాజంలో చేతబడి చేస్తున్నారనే నెపంతో కొన్ని ప్రాంతాల్లో అనాగరికంగా అనుమానితులపై దాడులు కూడా జరుగుతున్నాయి. సమాజంలో కొంతమంది మనిషి మానసిక బలహీనతను ఆసరాగా చేసుకుని మంత్రగాళ్లుగా కొత్త అవతారాలు ఎత్తుకొని మోసం చేసే రీతిలో ఏవో కట్టుకథలు చెప్పి డబ్బును దోచుకుపోతున్నారు. కారణాలేవైనా మనసు బలహీనంగా ఉన్నప్పుడే మూఢ విశ్వాసాలను బలంగా నమ్ముతారు. అలాంటి మానసిక బలహీనతల నుండి బయటపడేందుకు వాటిపై అవగాహన కలిగినటువంటి బోధకులు ఆధ్యాత్మిక గురువులు మానసికవేత్తలు శాస్త్రవేత్తలు సామాజిక స్పృహ కలిగిన వారందరూ నిరంతరం సమాజంలో మూఢవిశ్వాసాలపై సమాజానికి స్పృహ కలిగే విధంగా వివరణాత్మకమైన సందేశాలను మరింతగా సమాజంలో విస్తృతపరచాల్సి ఉంటుంది. ●

22-6Pg5F.qxd:22-6Pg5F.qxd 1/1/02 6:40 AM Page 1



# 3 నౌకల ద్వారా భారత్‌కు చమురు

## మరిన్ని రప్పించేందుకు యత్నాలు



**టెహ్రాన్, జూన్ 21:** భారత సముద్ర వాణిజ్యానికి, ఇంధన భద్రతకు పెద్ద ఊరట లభించింది. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని మూడు భారత జెండా కలిగిన భారీ క్రూడ్ ఆయిల్ ట్యాంకర్లు విజయవంతంగా దాటాయి. 8.6 లక్షల మెట్రిక్ టన్నుల ముడిచమురుతో ఈ నౌకలు ప్రస్తుతం భారత ఓడరేవుల వైపు ప్రయాణిస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా కొన్నాళ్లుగా నిలిచిపోయిన ఈ జలమార్గంలో రవాణా తిరిగి ప్రారంభం కావడం భారత్‌కు శుభపరిణామం.

ఈ విషయాన్ని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల మార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ 'ఎక్స్' ద్వారా ప్రకటించారు. 'దేశ్ వైభవ్'. 'దేశ్ విభోర్', 'సన్మార్ హెరాల్డ్' అనే మూడు నౌకలు 94మంది భారత సిబ్బందితో హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటినట్లు ఆయన తెలిపారు. 'ప్రధాని నరేంద్రమోడీ నిర్ణయాత్మక నాయకత్వంలో భారత ప్రభుత్వం దేశ సముద్ర ప్రయోజనాల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. మన నావికుల భద్రత, దేశ ఇంధన సరఫరా మార్గాల పరిరక్షణ కోసం మా మంత్రిత్వ శాఖ అన్ని సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తోంది' అని సోనోవాల్ తన పోస్టులో పేర్కొన్నారు. అధికారికక వర్గాల సమాచారం ప్రకారం ఈ మూడు నౌకలు జూన్ 24 నుంచి జూలై 1 మధ్య భారత తీరానికి చేరుకోనున్నాయి. 'దేశ్ వైభవ్' జూన్ 24న గుజరాత్‌లోని వాడినార్ పోర్టుకు, 'దేశ్ విభోర్' అదే రోజున సిక్కా పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. ఇక జూన్ 20న హార్ముజ్ జలసంధిని దాటిన 'సన్మార్ హెరాల్డ్' నౌక జూలై 1న ఒడిశాలోని పారాదీప్ పోర్టుకు చేరుకోనుంది. ఈ పరిణామం వెనుక అంతర్జాతీయంగా చోటుచేసుకున్న కీలక దౌత్యపరమైన పరిణామాలు ఉన్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించే లక్ష్యంతో అమెరికా, ఇరాన్ మధ్య ఇటీవల ఒక ఒప్పందం కుదిరింది. ఇదిలా ఉంటే ఈ నౌకలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడం అనేది ఒకవైపు అంతర్జాతీయ దౌత్య విజయాన్ని, మరోవైపు భారత ప్రభుత్వం తన ఇంధన భద్రతకు, సముద్ర ప్రయోజనాలకు ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**హార్ముజ్‌లో టోల్ వసూలు చేస్తాం : డొనాల్డ్ ట్రంప్**

హార్ముజ్ జలసంధిని ఇరాన్ మళ్లీ మూసివేయడంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 60 రోజుల్లో ఇరాన్‌తో తుది ఒప్పందం కుదరకపోతే జలసంధి మార్గంలో టోల్ విధిస్తామని హెచ్చరించారు. పశ్చిమాసియా దేశాలకు యుఎస్ అందించిన రక్షణ సేవలకు



గానూ ఆ డబ్బును తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఇటీవల కుదిరిన ఒప్పందం ప్రకారం 60 రోజుల పాటు టోల్-రహిత ప్రయాణం ఉండాలన్నారు. మరోవైపు హార్ముజ్ ప్రస్తుతం ఇరాన్ నియంత్రణలో లేదని, రవాణా నిరంతరాయంగా కొనసాగుతోందని యుఎస్ సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ వెల్లడించారు. పరిస్థితి ఇలాగే ఉండేలా అమెరికా దళాలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు.

శనివారం 17 మిలియన్ బ్యారెళ్లకు పైగా చమురుతో 55 వాణిజ్య నౌకలు జలసంధిని దాటినట్లు తెలిపారు. కాగా, ఇరాన్‌తో అణు చర్చల నిమిత్తం అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ బృందం స్విట్జర్లాండ్‌కు బయల్దేరింది.

**లెబనాన్‌పై కొనసాగుతున్న దాడులు**

ఓవైపు అమెరికా-ఇరాన్ ప్రతినిధుల మధ్య స్విట్జర్లాండ్‌లో చర్చలు మొదలుకానుండగా.. మరోవైపు ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తోంది. సరిహద్దుల వద్ద పలువురు ఇజ్రాయెల్ ప్రజలు పాలస్తానీయులపై దాడులు చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కాల్పుల ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను ఎదుర్కోవడానికి తాము ఎదురు దాడులు చేయాల్సి వస్తోందని హెజ్‌బొల్లా ఆరోపించింది. శనివారం లెబనాన్‌లోని 100కు పైగా లక్ష్యాలపై వైమానిక దాడులు చేయడంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని.. అనేక పౌర నివాసాలు ధ్వంసమయ్యాయని తెలిపింది.



# భారత్- ఇయు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై డిసెంబర్‌లో సంతకాలు

### 2027 ఫిబ్రవరి-మార్చి నుంచి అమలు

### 93శాతం వస్తువులు డ్యూటీ ఫ్రీగా ఎగుమతి

### కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్

**న్యూఢిల్లీ, జూన్ 21:** భారత్, 27 దేశాల కూటమి అయిన యూరోపియన్ యూనియన్ (ఇయు) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై డిసెంబర్ నాటికి సంతకాలు జరుగుతాయని, వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చి నాటికి ఇది అమలులోకి వచ్చే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆదివారం తెలిపారు. ఈ ఏడాది జనవరి 27న 'అత్యంత కీలకమైన ఒప్పందం' కోసం చర్చలు పూర్తయినట్లు భారత్, ఇయు ప్రకటించాయి. "ఇప్పుడు, దాదాపు సున్నా సుంకంతో, మొత్తం యూరోపియన్ మార్కెట్ మనకు అందుబాటులోకి రానుంది. ఇయుతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ)పై డిసెంబర్ నాటికి సంతకాలు జరుగుతాయి. ఫిబ్రవరి-మార్చి నాటికి అది అమల్లోకి వస్తుంది" అని ముంబైలో చార్టర్డ్ అకౌంటెంట్లతో జరిగిన సమావేశంలో గోయల్ పేర్కొన్నారు. తనతో వాణిజ్య ఒప్పంద చర్చలు జరపడానికి అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్ ఈ వారంలో భారత్‌కు వస్తున్నారని కూడా ఆయన చెప్పారు. "ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది" అని మంత్రి అన్నారు. భారత్- ఇయు ఎఫ్‌టిఎ కింద, భారతీయ ఎగుమతులలో సుమారు 93శాతం వస్తువులు 27 దేశాల కూటమికి సుంకం లేకుండా ఎగుమతి చేసే అవకాశం లభిస్తుంది, అదే సమయంలో ఇయు నుండి విలాసవంతమైన కార్లు, వైన్ల దిగుమతి చౌకగా మారుతుంది. భారత్- ఇయు కలిసి ప్రపంచ జిడిపిలో 25 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో (సుమారు 33 ట్రిలియన్ల డాలర్లు) మూడవ వంతు (సుమారు 11 ట్రిలియన్ల డాలర్లు) వాటాను కలిగి ఉన్నాయి.

# పాఠశాల పుస్తకాల్లో యోగా




**న్యూఢిల్లీ, జూన్ 21:** హర్యానా ప్రభుత్వం పాఠశాలల్లో యోగా విద్యను భారీగా విస్తరిస్తున్నట్లు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రకటించింది. ప్రస్తుత విద్యాసంవత్సరం (2026-27) నుండి 6వ తరగతి పాఠ్యప్రణాళికలో యోగాను చేర్చనున్నారు. వచ్చే ఏడాది దీనిని 3 నుండి 9వ తరగతుల వరకు పొడిగిస్తారు. విద్యార్థుల్లో సంపూర్ణ ఆరోగ్యం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే దీని ముఖ్య ఉద్దేశం. ఈ క్రమంలో ఉపాధ్యాయులకు, శారీరక శిక్షకులకు యోగా ఆసనాలపై ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది.

# సీఫుడ్స్‌లో అమ్మోనియా గ్యాస్ లీక్..

### ఏడుగురు మృతి, 74 మందికి తీవ్ర అస్వస్థత

**తిరువళ్లూరు,జూన్ 21:** తమిళనాడులో ఘోర పారిశ్రామిక ప్రమాదం చోటుచేసుకుంది. తిరువళ్లూరు జిల్లాలోని ఓ ప్రైవేట్ సీఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఈ దుర్ఘటనలో మరో 74 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, తిరువళ్లూరు జిల్లా పెరియపాళయం సమీపంలోని కన్నిగైపెట్టై గ్రామంలో ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీలో అమోనియా గ్యాస్ ఒక్కసారిగా లీక్ కావడంతో అక్కడ పని



చేస్తున్న కార్మికులు ఊపిరాడక కుప్పకూలిపోయారు. బాధితుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారేనని తెలుస్తోంది. వీరిలో చాలా మంది 24,25 ఏళ్ల వయసున్న యువతులే ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని వేల్స్, వెంకటేశ్వర ఆసుపత్రులకు తరలించారు. వీరిలో 9 మంది పరిస్థితి విషమంగా ఉండటం తో, మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం 11 మంది వెంటిలేటర్లపై ఉన్నారని, మరికొందరికి ఇంట్యూబేషన్ చేశామని వైద్యులు తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లోని వాల్వ్ ఫెయిల్ కావడంవల్లే గ్యాస్ లీక్ అయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న తిరు వళ్లూరు జిల్లా కలెక్టర్ ఎస్. కవిత ఘటనా స్థలాన్ని, ఆసుపత్రులను సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలపై, కంపెనీలో భద్రతా లోపాలపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు ఆమె వెల్లడించారు.

# సొలిసిటర్ జనరల్‌గా తుషార్ మెహతా పునర్నియామకం

### ఐదుగురు అదనపు జనరల్స్ కూడా..

**న్యూఢిల్లీ, జూన్ 21:** సుప్రీంకోర్టులో భారత సొలిసిటర్ జనరల్‌గా సీనియర్ న్యాయవాది తుషార్ మెహతాను మరో మూడేళ్ల కాలానికి పునర్నియమించేందుకు క్యాబినెట్ నియామకాల కమిటీ (సిసిఎ) ఆమోదం తెలిపింది. కేంద్ర సిబ్బంది మరియు శిక్షణశాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, మెహతా కొత్త పదవీకాలం జులై 1, 2026 నుండి అమల్లోకి వస్తుంది. ఈ నియామకం మూడేళ్లపాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు (ఏది ముందైతే అది) కొనసాగుతుంది. మెహతా అక్టోబర్ 10, 2018 నుండి సొలిసిటర్ జనరల్‌గా సేవలందిస్తున్నారు. అంతకుముందు, జూన్ 30, 2026 వరకు కొన సాగేలా జులై 1, 2023 నుండి ఆయనను పునర్నియమించారు. సుప్రీంకోర్టులో ఐదుగురు అదనపు సొలిసిటర్ జనరల్స్ (ఎఎస్‌జిల) పునర్నియామకానికి కూడా సిసిఎ ఆమోదం తెలిపింది. సీనియర్ న్యాయవాదులు విక్రమ్‌జిత్ బెనర్జీ, కె.ఎం. నటరాజ్ జులై 1, 2026 నుండి అమల్లోకి వచ్చేలా ఎఎస్‌జిలుగా పునర్నియమించబడ్డారు. సీనియర్ న్యాయవాదులు సూర్యప్రకాష్ వి.రాజు,



ఎన్.వెంకటరమన్, ఐశ్వర్య భాటి జూన్ 30, 2026 నుండి అమల్లోకి వచ్చేలా పునర్నియమించబడ్డారు. వీరి నియామకాలు కూడా మూడేళ్లపాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు (ఏది ముందైతే అది) ఉంటాయి.

ఢిల్లీ హైకోర్టుకు ఎఎస్‌జిగా సీనియర్ న్యాయవాది చేతన్ శర్మను తిరిగి నియమించడానికి కూడా సిసిఎ ఆమోదం తెలిపింది. శర్మకు 2026 జులై 1 నుండి లేదా తదుపరి ఆదేశాలు వెలువడే వరకు వీటిలో ఏది ముందైతే అప్పటి వరకు మరో ఆరు నెలల పదవీకాలం పొడిగించబడింది.

# కాంగ్రెస్‌లో మళ్లీ లొల్లి



### శశిథరూర్ వర్సెస్ పవన్ ఖేరా

### ప్రధాని మోడీపై థరూర్ ప్రశంసలు

### థరూర్, మోడీపై ఖేరా విమర్శలు

**న్యూఢిల్లీ, జూన్ 21:** కాంగ్రెస్ పార్టీలో మళ్లీ సీనియర్ నాయకుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. సీనియర్ ఎంపీ శశి థరూర్ మరోమారు తన సొంత పార్టీలోనే తీవ్ర వివాదానికి కేంద్రబిందువుగా మారారు. జీ7 సదస్సు వేదికగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ భారతీయ వాణిజ్య నౌకల నావికుల భద్రత గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను శశి థరూర్ ప్రశంసించడం ఇందుకు కారణమైంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన బహిరంగ, వ్యక్తిగత సమావేశాల్లో పౌర నావికులను సైనిక దాడుల లక్ష్యాలుగా చేసుకోకూడదనే స్పష్టమైన సందేశాన్ని మోడీ బలంగా వినిపించారని థరూర్ కొనియాడారు. అయితే ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రచార విభాగం కన్వీనర్ పవన్ ఖేరా స్పందిస్తూ శశి థరూర్‌పై సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. విదేశాంగ శాఖ విడుదల చేసిన భారత్-అమెరికా అధికారిక ఉమ్మడి ప్రకటనలో ఒమన్ గల్ఫ్‌లో అమెరికా దళాల దాడి వల్ల ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఉదంతం గురించి ఎక్కడా ప్రస్తావన లేదని స్పష్టం చేశారు. "ప్రధాని మోడీపై శశి థరూర్‌కున్న ఆరాధన భౌతిక ప్రపంచ సరిహద్దులను దాటిపోయింది. అందుకే మోడీ అనని మాటలను కూడా ఆయన వినగలుగుతున్నారు" అంటూ పవన్ ఖేరా ఎద్దేవా చేశారు. దీనికి తోడుగా, విపక్ష నేత రాహుల్ గాంధీ అభిప్రాయాలకు భిన్నంగా థరూర్ ప్రభుత్వం వైపు మాట్లాడటంపై కాంగ్రెస్ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేశాయి.

ఈ పరిణామాన్ని సొమ్ము చేసుకునేందుకు రంగంలోకి దిగిన బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా కాంగ్రెస్ అంతర్గత విభేదాలను ఎండగడుతూ రాహుల్ గాంధీ పుట్టినరోజు నాడే శశి థరూర్ ఆయనకు గట్టి షాక్ ఇచ్చారని వ్యాఖ్యానించారు.

సొంత పార్టీ నుంచే విమర్శలు వెల్లువెత్తడంతో శశి థరూర్ ఎక్స్ వేదికగా దీటుగా బదులిచ్చారు. దేశ పౌరుల ప్రాణాల రక్షణ, నావికుల భద్రత వంటి జాతీయ ప్రాధాన్యం ఉన్న అంశాన్ని కేవలం రాజకీయ లబ్ధి కోసం వివాదంగా మార్చడం అత్యంత విచారకరమని ఆయన అన్నారు. ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోయిన ఈ అంశంలో రాజకీయం చేయడం కంటే పౌరుల క్షేమం కోసం అందరూ ఏకమవ్వాలని హితవు పలికారు. అంతేకాకుండా, తాను మీడియాలో వచ్చిన కథనాలు, గూగుల్ జెమిని సారాంశాల ఆధారంగానే నిజాలు మాట్లాడానని, తన జీవితంలో ఎప్పుడూ వాస్తవాలను వక్రీకరించలేదని శశిథరూర్ సమర్థించుకున్నారు.



# దంపతులపై కత్తులతో దాడి: మహిళ మృతి

**న్యూఢిల్లీ, జూన్ 21:** బైక్ పార్కింగ్ విషయంలో దంపతులు, పొరుగువారి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో పొరుగున నివసించే వ్యక్తులు ఆ జంటపై కత్తితో దాడి చేశారు. కత్తిపోటు వల్ల మహిళ మరణించగా ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. భార్యాభర్తలైన ఆరతి, విక్కీ బిందాపూర్ ప్రాంతంలో నివసిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో రోడ్డుపై బైక్ పార్కింగ్ విషయంలో ఆ దంపతులకు, పొరుగువారితో గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో పొరుగింటి వ్యక్తులు కత్తితో వారిపై దాడి చేసి పొడిచారు. ఆరతి, ఆమె భర్త విక్కీ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ఆ దంపతులను దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆరతి మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.

# సంక్షిప్త వార్తలు

## కాంగ్రెస్ ర్యాలీతో నీట్ రాయలేకపోయిన విద్యార్థినులు..



**బెంగళూరు,జూన్ 21:** నీట్ పేపర్ లీకేజీపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తూ, విద్యార్థుల భవిష్యత్ గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించలేకపోయింది. కాంగ్రెస్ పార్టీ చేసిన ర్యాలీ వల్ల ట్రాఫిక్‌లో ఇరుక్కుని ముగ్గురు విద్యార్థినులు నీట్ పరీక్ష రాయలేకపోయారు. రెండు నిమిషాలు ఆలస్యం కావడంతో వారిని పరీక్షకు అనుమతించలేదు. దీంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ ఘటన ఆదివారం కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగింది. బెంగళూరులోని ఆర్సీ గవర్నమెంట్ కాలేజీలో ఆదివారం నీట్ పరీక్ష జరిగింది. ఈ పరీక్ష కోసం ముగ్గురు అభ్యర్థులు వెళ్తుండగా బెంగళూరు నగరంలో ట్రాఫిక్ జామ్ తలెత్తింది.


## వీణా పినరయి విజయన్‌కు ఇడి నోటీసులు

**తిరువనంతపురం, జూన్ 21:** కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌కు ఈడీ షాకిచ్చింది. ఆయన కూతురు టీ వీణాకు మనీ లాండరింగ్ కేసులో సమన్లు జారీ చేసింది. సీఎంఆర్ఎల్ అనే మైనింగ్ కంపెనీతోపాటు ఆమె ఐటీ కంపెనీకి సంబంధించి మనీ లాండరింగ్ జరిగిందనే ఆరోపణలపై ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈనెల 29న వీణా తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. వీణాకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ నోటీసులు ఇవ్వడం ఇది రెండోసారి. గతంలోనే ఒకసారి నోటీసులు ఇచ్చి విచారణ జరిపింది. ఈనెల 17న ఆమెను



కోచిలోని ఈడీ ఆఫీసులో అధికారులు విచారించారు. దాదాపు తొమ్మిదిగంటలకుపైగా ఆమెను విచారించారు. ఆమెపై పీఎంఎల్‌ఏ యాక్ట్ కింద నమోదైన కేసుపై ఈవిచారణ సాగుతోంది.

## రెండుకోట్ల సభ్యత్వ రికార్డు నమోదు చేసిన విజయ్ టివికె..



**చెన్నై,జూన్ 21:** తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ సభ్యత్వ నమోదులో రెండు కోట్ల మైలురాయిని అధిగమించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, అధికార పగ్గాలు చేపట్టిన కొద్ది వారాల్లోనే ఈ ఘనతను సొంతం చేసుకోవడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ మేరకు పార్టీ వర్గాలు శనివారం అధికారికంగా ప్రకటన విడుదల చేశాయి. మై టీవీకే మొబైల్ యాప్ ద్వారా చేపట్టిన డిజిటల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన లభించడంతో సభ్యుల సంఖ్య భారీగా పెరిగినట్లు పార్టీ వెల్లడించింది. ఇటీవల ముగిసిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నిల్లో టీవీకే 108 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పక్షంగా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే.

# ట్రంప్ వట్టి అబద్ధాలకోరు..

**రోమ్, జూన్ 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన మిత్రురాలి నుంచే ఊహించని రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. యూరప్‌లో ట్రంప్‌కు అత్యంత సన్నిహితురాలిగా, ఆయన విధానాలకు మద్దతుదారుగా పేరు పొందిన ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ, ఇప్పుడు ఆయనపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. ట్రంప్ ఒక అబద్ధాల కోరని, మిత్రులను కాదని శత్రువులకు వంత పాడతారని ఆమె తీవ్రంగా విమర్శించారు. అంతేగాక నవంబర్ మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న వేళ, పడిపోతున్న తన పాప్యులారిటీని చూసుకోవాలంటూ ట్రంప్‌కు చురకలు అంటించారు. జీ7 దేశాల నేతల్లో మరెవరూ చేయని సాహసాన్ని మెలోనీ చేయడం ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశం ఎంతో ఉత్సాహభరితంగా ముగిసిందని ట్రంప్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈ సమావేశంలో ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై పలువురు నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినా, చివరికి అంతా సర్దుకుపోయారు. కానీ, సమావేశం ముగిసిన వెంటనే మెలోనీ నేరుగా ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ పరిణామాల నేపథ్యంలో, మయామిలో జరగాల్సిన యూఎస్‌ఇటలీ బిజినెస్ ఫోరమ్‌ను ఇటలీ విదేశాంగశాఖ రద్దు చేసింది. ఈ ఫోరమ్‌లోనే అమెరికా ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఖిపాక్స్ సిలికాఖి అనే కీలక ఖనిజాల ఒప్పందంపై ఇటలీ అధికారికంగా సంతకం చేయాల్సి ఉంది. తాజా విభేదాలతో ఈ ఒప్పందం భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. నిజానికి 2025లో ట్రంప్ తిరిగి అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి యూరప్‌లోని చాలా మంది నేతలు ఆయనతో నేరుగా ఘర్షణకు దిగడం నష్టదాయకమని భావిస్తూ వచ్చారు. గతంలో ట్రంప్ మెలోనీ అందాన్ని పొగిడినప్పుడు, దానిపై విమర్శలు వచ్చినా ఆమె మౌనంగానే ఉన్నారు. కానీ ఇప్పుడు ఆమె వైఖరి పూర్తిగా మారింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ వంటి నేతలు ట్రంప్‌తో విభేదించినా, సర్దుకుపోయే ధోరణినే ప్రదర్శించారు. కానీ, మెలోనీ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. వచ్చే ఏడాది ఇటలీలో జరగనున్న ఎన్నికలే మెలోనీ వ్యూహం మార్చుకోవడానికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.



### అమెరికా అధ్యక్షుడిపై ఇటలీ ప్రధాని ధ్వజం

# యోగాసనాలలో ఏనుగులు

**కోల్‌కతా, జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని జల్దపార నేషనల్ పార్కులో ప్రకృతి ఒడిలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. పచ్చని అడవి



మధ్య, నదీ తీరాన అటవీ శాఖ సిబ్బంది ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ ప్రదర్శనలో సిబ్బందితో పాటు మావటిల సమక్షంలో ఏనుగులు కూడా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.


# టిఎంసి రూ.440 కోట్ల బ్యాంకు ఖాతాల స్తంభన



**కోల్‌కత్తా,జూన్ 21:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో పెను సంచలనం రేకెత్తిస్తూ అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను అధికారులు స్తంభింపజేశారు. సుమారు రూ.440కోట్ల నిధులున్న ఈ ఖాతాలపై వేటుపడటం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. పార్టీలో కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్గత విభేదాల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. తిరుగుబాటు నేత రిత్నబ్రత బెనర్జీ వర్గానికి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు బిధానగర్ సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ చర్యలు ప్రారంభమయ్యాయి. పార్టీ ఖాతాల్లో జమ అయిన నిధుల మూలాలపై సమగ్ర విచారణ జరపాలని, అందులో కట్‌మనీ, బలవంతపు వసూళ్లు, ప్రజాధనం దుర్వినియోగం వంటి అక్రమాలు ఉన్నాయని వారు ఆరోపించారు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు కోల్‌కతాలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సెంట్రల్ ప్లాజా బ్రాంచ్‌లో ఉన్న పార్టీ ఖాతాల నుంచి నగదు ఉపసంహరణ (డెబిట్ ఆపరేషన్స్) నిలిపివేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఇటీవలి ఎన్నికల అనంతరం టీఎంసీలో విభేదాలు పొడచూపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే పార్టీ మాజీ కోశాధికారి అరూప్ బిస్వాస్ జూన్ 12న బ్యాంకు యాజమాన్యానికి లేఖ రాస్తూ పార్టీలో అంతర్గత వివాదాలు ఉన్నందున లావాదేవీలను నిలిపివేయాలని అభ్యర్థించారు. తిరుగుబాటు ఎమ్మెల్యేల ఫిర్యాదుతో ఈ వ్యవహారంలోకి పోలీసులు ప్రవేశించి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలను టీఎంసీ అధికారిక వర్గాలు తీవ్రంగా ఖండిస్తూ, ఇదంతా రాజకీయ ప్రేరేపితమని ఆరోపిస్తున్నాయి. తమ పార్టీ ఆర్థిక లావాదేవీలన్నీ పారదర్శకంగానే ఉన్నాయని, ఈ వ్యవహారాన్ని చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశాయి. మరోవైపు, అరూప్ బిస్వాస్‌కు పార్టీ ఇప్పటికే షోకాజ్ నోటీసు జారీ చేసింది. పార్టీ నిధులపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగాల్సిందేనని తిరుగుబాటు వర్గం పట్టుబడుతోంది.

## ప్రముఖ కవి నారాయణన్ కురుప్ కన్నుమూత

**తిరువనంతపురం, జూన్ 21:** ప్రముఖ మలయాళ కవి, సాహితీ విమర్శకులు, పద్మశ్రీ పురస్కార గ్రహీత పి. నారాయణ కురుప్ (92) కన్నుమూశారు. తిరువనంతపురంలోని పెరూర్కడ లోని తన నివాసంలో ఆయన నిన్న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల మలయాళ సాహితీ లోకం తీవ్ర దిగ్భ్రాంతిని, విషాదాన్ని వ్యక్తం చేస్తోంది. 1934 సెప్టెంబర్ 5న అప్పటి ట్రావెన్‌కోర్ సంస్థానంలోని హరిపాడులో జన్మించిన నారాయణ కురుప్, కవిగా, విమర్శకుడిగా మలయాళ సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాహితీ సేవ చేసిన ఆయన, సంప్రదాయ మరియు ఆధునిక సాహిత్య ప్రక్రియలపై చెరగని ముద్ర వేశారు.



22-6Pg6exHMNWJQE.qxd:22-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1





## నిత్య యోగా.. నిండు నూరేళ్ల ఆయుష్షు

● ఆసనాలు వేసిన మంత్రి డోలా బివి స్వామి, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్, జెసి కల్పనా కుమారి

**ఒంగోలు, జూన్ 21 ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్యానికి అనుదిన యోగా సాధన ఉత్తమ మార్గమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయవాడలో పాల్గొన్న కార్యక్రమానికి సమాంతరంగా ఉదయం 6గంటల నుంచి 6.45 గంటల వరకు జరిగిన యోగా సాధన కార్యక్రమంలో వీరు ఉత్సాహంగా ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో 2000 మంది వరకు మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హ్యాపీ, హెల్దీ సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా యోగాంధ్ర కార్యక్రమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ యోగా సాధనను తమ జీవితంలో భాగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధనపై ప్రజలకు విస్తృతఅవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల అరవై మూడు వేల మందికి పైగా ప్రజలు దీని కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అంతకుమించి యోగాసనాలు కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నట్లు కలెక్టర్ చెప్పారు. గత 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా 4428 వేదికలలో యోగాభ్యసన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రజలు ఇందులో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ యోగాసనాలను కొనసాగించడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. ఎస్పీ మాట్లాడుతూ యోగాను జీవన విధానంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. దీని ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం పొంది సానుకూల దృక్పథంతో జీవించవచ్చు అన్నారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన శైలికి యోగా సాధన ఎంతో ముఖ్యమన్నారు. చిన్ననాటి నుంచే ప్రతి ఒక్కరూ యోగా సాధన అలవాటు చేసుకోవాలని సూచించారు. గత రెండు వారాలుగా యోగాసనాలతో శిక్షణ ఇచ్చిన గురువులను ఈ కార్యక్రమంలో సత్కరించారు. కాగా ఈ నెల 26వ తేదీన అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని నషా ముక్త్ భారత్ ఇతి వృత్తంతో రూపొందించిన పోస్టర్లను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. మాదకద్రవ్యాలను స్వీకరించబోమని ప్రజలతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ యోగాసనాల కార్యక్రమంలో డీఆర్వో మాధురి, జిల్లా పర్యాటక అధికారి తేళ్ల రవికుమార్, యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ భీమ్ నాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 'యోగాంధ్ర'కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు

**విజయవాడ, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ఆదివారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు లభించింది. విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా మైదానంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సిఎం చంద్రబాబు నాయుడు సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియాతో మాట్లాడుతూ కృష్ణానది తీరాన నిర్వహించిన చారిత్రాత్మక యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావడంలో అధికార యంత్రాంగం, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల పాత్ర అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమం కోసం శ్రమించిన వైద్యారోగశాఖ, ఆయుష్, ఇతర అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మొత్తం యంత్రాంగం సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని మంత్రి పేర్కొన్నారు. ముందస్తు ప్రణాళిక, కట్టుదిట్టమైన ఏర్పాట్లు, శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం వల్లే కార్యక్రమం ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణలో అధికారులు, ఉద్యోగులు చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావం ప్రశంసనీయమని అన్నారు. ఇదే సమయంలో జిల్లాలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని చెప్పారు. కోటి ఏడు లక్షల మంది ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి యోగాసనాలు వేయటం అద్భుత విషయం అన్నారు. 2025లో మాదిరిగానే 2026లోనూ యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో ఎపి స్టేట్ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఇది తనను ఎంతగానో ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఆయుష్ డైరెక్టర్ గోపాలకృష్ణ, డైరెక్టర్ ఆఫ్ సెకండర్ హెల్త్ చక్రధర్ బాబు పాల్గొన్నారు.



వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అందుకుంటున్న మంత్రి సత్యకుమార్



## యోగా ఒక జీవన విధానం

**శ్రీకాళహస్తి, జూన్ 21 ప్రభాతవార్త:** యోగా ఒక వ్యాయామం మాత్రమే కాదని ఇది జీవన విధానమని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలో భారీ ఎత్తున మహోత్సవాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్, బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రప్ప, న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికపాటి రమేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగా సాధకులనుద్దేశించి పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ 'యోగ:కర్మసు కైశలమ్' అనే శ్లోకం భగవద్గీతలో పేర్కొనబడిందన్నారు. యోగం అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని శరీరానికి మనస్సుకు మధ్య సమన్వయాన్ని కల్పించే సంపూర్ణ జీవన విధానం అన్నారు. ప్రతి రోజూ కొద్ది నిముషాల పాటు యోగసాధన చేస్తే ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతాయన్నారు. ఈ రోజుల్లో మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, అనారోగ్య సమస్యల నుంచి బయటపడేందుకు యోగం ఒక అద్భుతమైన సాధన మార్గం అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాన్ని భాగం చేసుకోవాలని స్వామి పిలుపు నిచ్చారు.

# యోగ ఫర్ హెల్దీ ఏజింగ్

### పోలీసు ప్రధాన కార్యాలయంలో యోగాంధ్ర

**విజయవాడ, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖకు సంబంధించిన పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ ప్రధాన కార్యాలయ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఉదయం 6.30 గంటలకు యోగా సాధన ప్రారంభమైంది. యోగా నిపుణుల పర్యవేక్షణలో గంటపాటు వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించుకోవడంతో పాటు విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఎంతగానో దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఐజి అడ్మిన్ అమ్మిరెడ్డి, కృష్ణకాంత్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. యోగా ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వంటిదని, ప్రతి ఒక్కరూ దానిని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని వారు సూచించారు.

ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగ ఫర్ హెల్తీ ఏజింగ్ (ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా) అనే అంశంతో నిర్వహిస్తున్నారు. వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవడంలో, శారీరకమానసిక సామర్థ్యాలను మెరుగుపరచుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా పోలీసు కార్యాలయాలు, శిక్షణా కేంద్రాలు, పరేడ్ మైదానాలు, ఇతర పోలీసు సంస్థల్లోనూ యోగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేలాది మంది పోలీసు అధికారులు, సిబ్బంది, హోంగార్డులు పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఉత్తమ సాధనమని అధికారులు పేర్కొన్నారు.


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో యోగా కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది

## ఈగల్ సేవలకు సిఎం చంద్రబాబు ప్రశంసలు




**విజయవాడ, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాంధ్ర' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్, మంత్రి లోకేష్ పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బ్రాహ్మకుమారిస్ ఆధ్వర్యంలో వ్యసనముక్త భారత అభియాన్ ప్రచార వాహనం జెండా ఊపి ప్రారంభించారు. తదుపరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈగిల్ 1972 పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈగల్ ఆంధ్రప్రదేశ్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా భద్రత, అవగాహన కార్యక్రమాల గురించి ఈగల్ ఐజి రవికృష్ణ ముఖ్యమంత్రికి వివరించారు. ఈగల్ సంస్థ చేపడుతున్న ప్రజోపయోగ కార్యక్రమాలు, సేవలను తెలుసుకున్న ముఖ్యమంత్రి, ఐజి రవికృష్ణని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవా కార్యక్రమాలను విస్తరించాలని సూచిస్తూ ఈగల్ బృందాన్ని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు, పలువురు శాసనసభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈగల్ ఎస్పీ బి. స్వరూపా రాణి, ఈగల్ హెడ్‌క్వార్టర్స్ డిఎస్పీ రీ. సింగయ్య, విజయవాడ ఈగల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీంద్రతో పాటు ఈగల్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



## శిద్దాకు అమెరికన్ వర్సిటీ డాక్టరేట్

**ఒంగోలు, జూన్ 21 ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆధ్యాత్మిక బంధువు,మాజీ మంత్రి శిద్దా రాఘవ రావుకి అమెరికాకు చెందిన ప్రఖ్యాత టాప్ లెవెల్ విద్యా సంస్థ మేరీ ల్యాండ్ యూనివర్సిటీ, గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి ఉత్తమ సేవలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ, వ్యాపార నిర్వహణ, తదితర అంశాలపై విశేష సేవలు అందజేసినందుకు శిద్దా రాఘవ రావు కు ఈ గౌరవ పురస్కారం దక్కింది. విభిన్న రంగాలలో ఆయన చేసిన సేవలను గుర్తించిన మేరీ ల్యాండ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సోఫియా నుబాని, చాన్సలర్ డా జాన్ ఎన్.కలరస్ సంయుక్తంగా రాఘవరావుకి డాక్టరేట్‌ను ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఒంగోలు రైస్ మిలర్స్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన లయన్స్ క్లబ్ నిర్వహించిన ఒక కార్యక్రమంలో డాక్టరేట్ బిరుదు అందుకున్న శిద్దా రాఘవరావుని అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తనకి డాక్టరేట్ ప్రకటించిన యూనివర్సిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, తన జీవిత ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు, ఆటు పోట్లను ఎదుర్కొన్నానన్నారు. లయన్స్ క్లబ్ ద్వారానే తనకు విశేష గుర్తింపు వచ్చిందన్నారు. మానవ సేవే మాధవ సేవా అని, ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా చేసే సేవలు మనకు గుర్తింపు తెస్తాయన్నారు. లయన్స్ క్లబ్‌లో తన ప్రస్థానంలో తనకు చేదోడుగా వున్న సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ డాక్టరేట్ తనకు సామాజిక బాధ్యతను మరింత పెంచిది అని, అందరి సహకారంతో ఇంకా మరిన్ని సేవలు అందించడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు. డాక్టరేట్ అందుకున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావును పలువురు ప్రముఖులు అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పి.ఎమ్.జె ఎఫ్.ఎమ్.ఉపేంద్ర,లయన్ అంబటి సుధాకర్ రెడ్డి, చీమకుర్తి లయన్స్ క్లబ్ సభ్యులు డా.జవహర్, లయన్ డి శాంతి, లయన్ హరి ప్రసాద రావు, లయన్ ఆర్.లక్ష్మీనారాయణ, లయన్ డా.వై.గాంధీ, లయన్ పి.విజయ కుమార్ రెడ్డి, లయన్ నామినేని మెహన్ రావు తదితరులు పాల్గొన్నారు.


ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులకు మెమొంటో అందిస్తున్న ఇఓ

## ఆర్యవైశ్య మహాసభ నేత రాహుకేతు పూజలు

**శ్రీకాళహస్తి, జూన్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరి లక్ష్మయ్య కుటుంబ సభ్యులతో హాజరై మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఇఓ వెంకటేశు పర్యవేక్షణలో ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్‌ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. రాహుకేతుదోష నివారణ పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను ఆలయ ఇఓ వవెంకటేశు, ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టిలు అందించారు.

# పాస్ పోర్ట్ వెరిఫికేషన్‌లో ఎపి భేష్

### పోలీసుల పనితీరుకు అత్యున్నత పురస్కారం



**విజయవాడ, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** పాస్‌పోర్ట్ దరఖాస్తుల పోలీసు ధ్రువీకరణలో దేశవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబర్చినందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు ప్రతిష్ఠాత్మక ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు ఫర్ స్టేట్ పోలీస్ లభించింది. ఈ అవార్డును కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో నిర్వహించిన పాస్‌పోర్ట్ సేవా దివస్-2026 కార్యక్రమంలో ప్రదానం చేశారు. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తరఫున ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ రమాదేవి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా నేతృత్వంలో వరుసగా రెండో ఏడాది ఈ గౌరవాన్ని రాష్ట్ర పోలీసు శాఖ దక్కించుకోవడం విశేషం. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా పాస్ పోర్టు వెరిఫికేషన్‌లో రాష్ట్ర పోలీసు శాఖల పనితీరును సమీక్షించి ఈ అవార్డును ప్రకటించింది.

ఎపి పోలీసు శాఖ 2025-26 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 6,32,931 పాస్‌పోర్ట్ దరఖాస్తుల పోలీసు వెరిఫికేషన్ సమర్థవంతంగా పూర్తి చేయడం, నిర్దేశిత గడువులో వేగవంతమైన ధ్రువీకరణ సేవలు అందించడం, పౌరులకు పారదర్శకమైన సేవలు కల్పించడం వంటి అంశాల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది.

ఈ సందర్భంగా డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వ విధానాల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. పాస్‌పోర్ట్ దరఖాస్తుల పోలీసు ధ్రువీకరణ ప్రక్రియను అత్యంత స్వల్ప కాలంలో, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తున్నామని డిజిపి వివరించారు. ఆధునిక సాంకేతికత వినియోగం, సమర్థవంతమైన పర్యవేక్షణ, జిల్లా స్థాయి పోలీసు యంత్రాంగం సమన్వయంతో పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేశామని పేర్కొన్నారు. కాగా, గత 2024- 25 ఆర్థిక సంవత్సరంలోనూ పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరు కనబర్చినందుకు ఎపి పోలీసు శాఖ అవార్డును అందుకుంది. దీంతో వరుసగా రెండో ఏడాది జాతీయ స్థాయి గుర్తింపు దక్కడం రాష్ట్ర పోలీసు శాఖకు మరో మైలు రాయిగా నిలిచింది. ఈ విజయానికి కృషి చేసిన అదనపు డిజి (ఇంటెలిజెన్స్) మహేష్ చంద్ర లడ్డా, జిల్లా ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. ప్రజా సేవల్లో ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

### జాతీయ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇరువురు యువకులు మృతి



**కొరిశపాడు(అద్దంకి), జూన్ 21 ప్రభాతవార్త:** జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరగగా ఇరువురు యువకులు మరణించిన సంఘటన ఆదివారం నాడు జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడలో ఆలయ దర్శనానికి కందుకూరు పట్టణానికి చెందిన శ్రీరామచక్రి, ఒగూరు గ్రామానికి చెందిన చిట్టాల గోపి బయలుదేరారు. మార్గమధ్యంలో మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళుతున్న వీరు ముందున్న గుర్తు తెలియని లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో శ్రీరామచక్ర (22) సంవత్సరాలు ఘటనాస్థలిలోనే మరణించారు. తీవ్ర గాయాలైన చిట్టాల గోపి వయసు (26) అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మేదరమెట్ల ఎస్సై షేక్ మొహమ్మద్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జులై 15 లోగా అన్నదాన, ప్రసాదభవనాలు ప్రారంభించాలి

**ఇంద్రకీలాద్రి, జూన్ 21 ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన, ప్రసాద భవనాలు జులై 15లోగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని దేవదాయ శాఖ కమీషనర్ కె.రామచంద్ర మోహన్ ఆదేశించారు. ఆషాఢ ఉత్సవాల నాటికి భక్తులకు ఈ కొత్త భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మీడియాతో మాటాడుతూ భక్తులకు సేవలందించడమే పరమావధిగా భక్తులకు అంతర్జాతీయ స్థాయి మౌలికవసతుల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత దృఢ సంకల్పంతో పనిచేస్తోందని అన్నారు. ఆశీర్వచన మండపం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్యూకాంప్లెక్ కోసం స్థల సేకరణ వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**భారతీయ సంప్రదాయంలో దేవాలయ సంస్కృతిలో యోగా ఒక భాగం:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన ఎండోమెంట్ కమీషనర్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో దేవాలయ సంస్కృతిలో యోగా ఒక భాగమన్నారు. దుర్గమ్మ ఆలయంలో 15 రోజులపాటు విజయవంతంగా యోగా శిక్షణ కార్యక్రమం జరిగిందని చైర్మన్ బొర్రా రాధాకృష్ణ అన్నారు. వేలాది మంది భక్తులు, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారన్నారు. ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ఇఓ వికె శీనా నాయక్ అన్నారు.

కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఆలయ ధర్మకర్తలు, అధికారులు, అర్చకులు, సెక్యూరిటీ, పారిశుధ్య సిబ్బంతో పాటు వేలాదిమంది భక్తులు యోగాసనాలు, ప్రాణాయామం చేశారు. యోగ శిక్షణ గురువు గర్రె రాజేష్‌ను ఈ సందర్భంగా సత్కరించారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి తిరుచానూరుకు చెందిన కె శ్రీరామమూర్తి రు.1లక్ష విరాళం ఆదివారం అందించారు. గుడివాడకు చెందిన ఎం.గాయత్రీలక్ష్మి చైతన్య రు.1,00,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ఇఓ క్షేత్రస్థాయి పరిశీలన:** ఆదివారం ఇఓ వికె శీనా నాయక్ ఆలయంలో క్షేత్రస్థాయిలో పర్యటించి క్యూలైన్లు, తదితరాలను పరిశీలించారు. భక్తులతో ముచ్చటించారు. భక్తులు సంతృప్తివ్యక్తం చేశారు.

**దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి:** దుర్గమ్మని ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణరావు సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.


హైకోర్టు జడ్జికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## వెన్నుపోటు గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు: పృథ్వీరాజ్

**సత్యవేడు, జూన్ 21 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని ఐదేళ్ళ పాటు విధ్వంసం చేసి,యువత భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టిన వైసిపి నేడు ప్రజల కోసం పోరాటం చేస్తున్నట్లు నటించడం హాస్యాస్పదంగా ఉందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చిట్టేటి పృథ్వీరాజ్ ఎద్దేవా చేశారు. టిడిపి కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైసిపికి ప్రజలు ఇచ్చిన తీర్పును ఇప్పటికీ జీర్ణించుకోలేని జగన్ అండ్ కో అసత్య ప్రచారాలతో రాజకీయ మనుగడ కోసం తంటాలు పడుతున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆవేదన... ఇదే వైసిపి రాజకీయాల అసలు రూపం అని ఘాటుగా విమర్శించారు. నిరుద్యోగుల గురించి మాట్లాడే ముందు, వైసిపి పాలనలో ఒక్క పరిశ్రమ కూడా ఎందుకురాలేదో సమాధానం చెప్పాలని, వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రాన్ని ఎందుకు వదిలివెళ్లాయో చెప్పాలని నిలదీశారు. ఉద్యోగ ఉపాధి కల్పనలో ఘోరంగా విఫలమైన వైసిపి నేడు యువతకు మద్దతు దారులమని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమం పేరుతో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అభివృద్ధిని పూర్తిగా పక్కనపెట్టిన వైసిపి పాలన ఫలితంగా ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొందన్నారు. ఆ పరిస్థితులను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే, ఓటమి బాధతో వైసిపి నేతలు ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోంది. కానీ వైసిపి నాయకులు మాత్రం తమ పాలనలో చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నిరసనల పేరుతో చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, రైతులకు భరోసా, మహిళలకు సాధికారత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని కుండబద్దలు కొట్టారు. ప్రజలను మోసం చేసిన వారిని ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, మళ్లీ అదే నాటకాలను నమ్మే పరిస్థితి రాష్ట్రంలో లేదని తేల్చి చెప్పారు.

## నరసాపురంలో మహిళ దారుణహత్య

**నరసాపురం, జూన్ 21 ప్రభాతవార్త:** ఎంతో ప్రశాంతంగా ఉంటున్న నరసాపురం పట్టణం ఆదివారం ఉదయం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. దినచర్య మొదలవుతున్న సమయంలో నడిరోడ్డుపై హత్య అందరిని భయాందోళనకు గురిచేసింది. అమ్మాయిని హత్య చేశారు అనే వార్త దావానలంలా వ్యాపించడంతో ఏ కాలేజీ స్టూడెంట్ నో ప్రేమోన్మాది పీక కోసి ఉంటాడని అందరూ ఆందోళనగా టివిలు ఆన్ చేసి న్యూస్‌ని చూశారు. కానీ ఓ వివాహితను బాగా పరిచయం ఉన్న వ్యక్తి తెలివిగా కారులో వెంబడించి అతి దారుణంగా కత్తితో పొడిచి చంపాడని సమాచారం రావడంతో విస్తుపోయారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని సఖినేటిపల్లి లంక గ్రామానికి చెందిన జాలెం టీనా రోజాను అదే గ్రామానికి చెందిన మార్గాన రమేష్‌బాబు అతి కిరాతకంగా పొడిచి చంపాడు. ఆదివారం ఉదయం 7-8 గంటల మధ్య ఈ దారుణం చోటుచేసుకుంది. నరసాపురం- పాలకొల్లు రోడ్డులోని పెట్రోల్ బంక్ సమీపంలో హంతకుడు ఆమెను దారుణంగా పొడిచాడు. రైలు దిగి సఖినేటిపల్లి గ్రామానికి చెందిన అంగర సురేష్‌బాబు కారులో రోజా బయలు దేరింది. ఆమెతో పరిచయం ఉన్న ఎం.రమేష్ బాబు కూడా కొంత దూరం పోయాక కారు ఎక్కాడు. మార్గ మధ్యలో ఇరువురికి ఘర్షణ జరిగిందని ఈ సందర్భంగా హంతకుడు ఆమెను విచక్షణారహితంగా పొడిచినట్లు పోలీసులు తెలిపారు. అడ్డుకున్న కారు డ్రైవ్ చేస్తున్న సురేష్ బాబును కూడా అతను తీవ్రంగా గాయపరిచాడు. రోజాను హుటాహుటిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోయింది. ఆసుపత్రికి వచ్చేసరికి ఆమె చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. రోజా భర్త గల్ఫ్‌లో ఉంటున్నాడు. ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. సూళ్లూరుపేటలో ఏఎన్ఎంగా రోజా శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. మార్గాన రమేష్ బాబుకు రోజాకు మధ్యలో ఉన్న తగవలు అందుకు సంబంధించిన పరిచయాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. రోజా మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు తీవ్రంగా రోధించడం అందరినీ కలచి వేసింది. రోజాను హత్య చేసిన తరువాత హంతకుడు పొలాల్లోంచి పారిపోయినట్లు సమాచారం. హంతకుడిని పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని డిఎస్పీ ఎం.సుధాకర్ రావు తెలిపారు.

### రాజఘాట్‌లో మహాత్మా గాంధీకి నివాళులర్పించిన
# రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్



న్యూఢిల్లీ, జూన్ 21,ప్రభాతవార్త :

రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ ఆదివారం ఢిల్లీలోని రాజఘాట్‌ను సందర్శించి, జాతిపిత మహాత్మా గాంధీ సమాధి వద్ద ఘనంగా నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ చేసిన త్యాగం, ఆయన అవలంబించిన నిజాయితీ, అహింసా మార్గాలు ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ ఆదర్శనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఆ పవిత్ర స్థలంలో కాసేపు గడిపిన అనంతరం దేశానికి సేవ చేయాలనే బాధ్యత, పట్టుదల తనలో మరింత ఇనుమడించాయని ఎంపీ విజయ్ పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం నిజాయితీగా పనిచేయాలని, దేశ అభివృద్ధిలో తన వంతు క్రియాశీలక పాత్ర పోషించాలని మరోసారి దృఢంగా నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పర్యటన కేవలం ఒక సాధారణ సందర్శన మాత్రమే కాదని, మన బాధ్యతలను నిరంతరం గుర్తుచేస్తూ, సేవా మార్గంలో ముందుకు నడిపించే ఒక గొప్ప అనుభూతి అని ఆయన అభివర్ణించారు.



### భారత ఆరోగ్య రంగానికి
# ప్రొటిజెనిక్స్ సేవలు ఆదర్శం

- రాష్ట్రంలోనే తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న సంస్థ సంకల్పం సంతోషకరం
- ప్రోటీజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకొని స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి
- విదేశాల్లో ఉన్న తెలుగు వారికి పల్లా పిలుపు
- ప్రోటీజెనిక్స్ ప్లాంట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్


విశాఖపట్నం, జూన్ 21, ప్రభాత వార్త :

దేశంలో అత్యవసరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశాఖ వేదికగా ప్రొటిజెనిక్స్ సంస్థ చేస్తున్న కృషిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ కొనియాడారు. సంస్థ ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఆయన సంస్థ కార్యకలాపాలను పరిశీలించి, సంస్థ యాజమాన్యంతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్‌లో ప్లాస్మా ప్రోటీన్ థెరప్యూటిక్స్‌పై దృష్టి సారించిన మొట్టమొదటి సంస్థగా ప్రొటిజెనిక్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ గుర్తింపు పొందిందని,దేశంలో అత్యవసరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశాఖలోని జీనోమ్ వ్యాలీ వేదికగా ప్రొటిజెనిక్స్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని ప్రశంసించారు.ఆరోగ్య రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్య సాధనకు ఇటువంటి బయోటెక్నాలజీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని,2021లో ఎన్నారై వైద్యుల బృందం స్థాపించిన ఈ సంస్థ ప్రస్తుతం ఇన్‌ట్రావీనస్ ఇమ్యూనోగ్లోబులిన్ (ఐవీఐజీ ), హ్యూమన్ ఆల్బుమిన్, ఫ్యాక్టర్–8, ఫ్యాక్టర్–9, ఫైబ్రిన్ సీలెంట్ కిట్ వంటి కీలక ప్లాస్మా ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు.రోగనిరోధక లోపాలు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, రక్తస్రావ సంబంధిత (తరువాయి 8వ పేజీలో)

### ఆరోగ్యకర ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే
# ప్రభుత్వ లక్ష్యం

- యోగాను ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగం చేసుకోవాలి
- 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత
- భాగస్వామ్యమైన ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తదితరులు

















విశాఖపట్నం, జూన్ 21, పభాతవార్త :

ఆరోగ్యకర ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం విశాఖపట్నం బీచ్ రోడ్డులోని సాగరిక ఫంక్షన్ హాలులో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా ఆర్కే బీచ్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని సాగరిక ఫంక్షన్ హాల్‌కు మార్చి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్, డీఎఫ్‌వో రవీందర్ ధామా, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, వెంకటరత్నం తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే యోగా అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సామూహిక యోగాసనాల్లో పాల్గొన్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా యోగ పక్షోత్సవాలు : హోం మంత్రి**

ప్రపంచవ్యాప్తంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజుల పాటు "యోగ పక్షోత్సవాలు" నిర్వహించినట్లు హోంమంత్రి తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రభుత్వ శాఖలు, పోలీసు విభాగం సమన్వయంతో యోగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించామని చెప్పారు. పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన కానుక అని, దాని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా అవసరం**

నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగా, ధ్యానం అత్యంత అవసరమని హోంమంత్రి పేర్కొన్నారు. చిన్నారుల్లో పెరుగుతున్న డిప్రెషన్, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో యోగా కీలక (తరువాయి 8వ పేజీలో)



## యోగాతో ఆరోగ్యమే మహాభాగ్యం..

### ఈస్ట్ షిరిడీ సాయి ఆలయంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త :

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈస్ట్ షిరిడీ సాయి వాకర్స్ క్లబ్, ఈస్ట్ షిరిడీ సాయి రెసిడెంట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాలనీలోని వాకర్స్, నివాసితులు పెద్ద (తరువాయి 8వ పేజీలో)



### ఏఐ మార్ఫింగ్‌తో
# మైనర్ బాలిక పై వేధింపులు

- బాధితులు ఫిర్యాదుతో ట్యూటర్ అరెస్ట్
- నిందితుడు పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు
- రిమాండ్‌కు తరలింపు



విశాఖపట్నం, జూన్ 21 ప్రభాతవార్త

కృత్రిమ మేధస్సు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ను దుర్వినియోగం చేస్తూ మైనర్ బాలికతో పాటు ఇతర యువతుల ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి వేధింపులకు పాల్పడిన వ్యక్తిని విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల తో సైబర్ క్రైం పోలీసులు చేపట్టిన దర్యాప్తులో నిందితుడు షణ్ముఖి హితేష్‌గా గుర్తించి రిమాండ్‌కు తరలించారు.సైబర్ క్రైం సీఐ భవాని ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, ప్రైవేట్ ట్యూషన్ సెంటర్‌లో పార్ట్‌టైమ్ ట్యూటర్‌గా పనిచేస్తున్న హితేష్ ఓ వ్యక్తి మైనర్ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. సాధారణ సందర్భాల్లో తీసుకున్న ఆమె ఫోటోలను ఏఐ సాంకేతికతతో అశ్లీలంగా మార్ఫింగ్ చేసి, వాటిని చూపిస్తూ బాలికను బెదిరించి మానసిక, లైంగిక వేధింపులకు గురి చేసినట్లు విచారణలో తేలింది.అంతేకాకుండా సోషల్ మీడియా ద్వారా పలువురు యువతులతో పరిచయం పెంచుకుని, వారిని అశ్లీల వీడియో కాల్స్ చేయాలని ఒత్తిడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ వీడియో కాల్స్‌ను రహస్యంగా రికార్డ్ చేసి భద్రపరచి, అనంతరం బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. బాధితురాలు అందించిన ఆధారాలు, సాంకేతిక విశ్లేషణ ఆధారంగా ఎన్‌జీఓ కాలనీకి చెందిన షణ్ముఖి హితేష్‌ను గుర్తించిన సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ కు తరలించారు. సోషల్ మీడియా వినియోగదారు లకు పోలీసుల హెచ్చరిక తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, మొబైల్ నంబర్లు వంటి వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, సోషల్ మీడియా ఖాతాలను 'ప్రైవేట్ మోడ్'లో ఉంచుకోవాలని, అనుమానాస్పద ఖాతాలను వెంటనే బ్లాక్ లేదా రిపోర్ట్ చేయాలని తెలిపారు.

సైబర్ బ్లాక్‌మెయిల్,సోషల్ మీడియా వేధింపులకు గురైన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల సోషల్ మీడియా వినియోగంపై పర్యవేక్షణ పెంచాలని సీపీ శంఖబ్రతబాగ్చి పేర్కొన్నారు.

### ఢిల్లీ చేరుకున్న
# మంత్రి నారా లోకేష్

**రిపబ్లిక్ టీవీ కాంక్లేవ్‌లో నేడు పాల్గొననున్న ఐటీ మంత్రి**



విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శనివారం ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో టీడీపీ ఎంపీ చింతకాయల విజయ్, పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, ఎంపీలు లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పలు అంశాలపై ఆయన కీలక సమావేశాల్లో పాల్గొనే అవకాశమున్నట్లు సమాచారం. కాగా, సోమవారం నిర్వహించనున్న రిపబ్లిక్ టీవీ కాంక్లేవ్ కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొననున్నారు. ఈ వేదికపై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, విద్యా రంగ సంస్కరణలు, ఐటీ పెట్టుబడులు, యువత ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించే అవకాశం ఉంది.

### విద్యుత్ తీగ తగలడంతో
# బాలుడు మృతి



విశాఖపట్నం, జూన్ 21 ప్రభాతవార్త

ఆడుకుంటున్న బాలుడికి విద్యుత్ తీగ తగడంతో షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. విజయనగరం జిల్లా కు చెందిన కురిటి నారాయణరావు, చిన్నమ్మ దంపతులు గత పది ఏళ్లుగా మధురవాడలో ఓ అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా పనిచేస్తూ నివాసం ఉంటున్నారు. వారికి అనుశ్రీ (8) , అఖిల్(6) పిల్లలు ఉన్నారు. అయితే ఆదివారం మధ్యాహ్నం అఖిల్ తన స్నేహితులతో కలిసి అపార్ట్మెంట్ (తరువాయి 8వ పేజీలో)

# ప్రశాంతంగా రీ-నీట్ (యూజీ)-2026 పరీక్ష

**పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి**

విశాఖపట్నం, జూన్ 21 ప్రభాతవార్త

జిల్లాలో నిర్వహించిన రీ – నీట్ (యూజీ)–2026 పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించేందుకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విద్యాధరితో కలిసి ఆంధ్రా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ,104 ఏరియా కేంద్రీయ విద్యాలయ–2లోని పరీక్షా కేంద్రాలను సందర్శించారు. అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పరీక్ష నిర్వహణ విధానాన్ని పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమన్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్ర నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

**91.05 శాతం హాజరు నమోదు...**

జిల్లాలో మొత్తం 8,015 మంది అభ్యర్థులు నీట్ పరీక్షకు నమోదు చేసుకోగా, వారిలో 7,298 మంది హాజరయ్యారు. జిల్లాలో 18 కేంద్రాల్లో ఆదివారం పరీక్ష జరగ్గా మొత్తం హాజరు 91.05 శాతం నమోదైంది. 717 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు, గైర్హాజరు శాతం 8.95 శాతంగా నమోదైంది. 1,761 మంది పురుష అభ్యర్థులు నమోదు చేసుకోగా, వారిలో 1,619 మంది హాజరై, 141 మంది గైర్హాజరయ్యారు. అలాగే 6,254 మంది మహిళా అభ్యర్థులు నమోదు చేసుకోగా, 5,679 మంది హాజరై, 576 మంది గైర్హాజరయ్యారు.

### వీఎస్ఈజెడ్‌లో ఘనంగా అంతర్జాతీయ
# యోగా దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త :

విశాఖపట్నం ప్రత్యేక ఆర్థిక మండలి (వీఎస్ఈజెడ్)లో అంతర్జాతీయ యోగా దినోత్సవం--2026 వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు.

వీఎస్ఈజెడ్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాల ముఖ్య అతిథిగా హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శరీరం--మనసు--ఆత్మల సమన్వయానికి దోహదపడే జీవన విధానమని పేర్కొన్నారు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ థీమ్ అయిన 'ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం యోగా"కు అనుగుణంగా (తరువాయి 8వ పేజీలో)

**'ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం యోగా' సందేశంతో యోగా సాధన**



### వాతావరణం విలయం..
## విశాఖ విమానాశ్రయానికి రావాల్సిన 3 విమానాల దారి మళ్లింపు



- తక్కువ విజిబిలిటీతో ల్యాండింగ్‌కు బ్రేక్..
- శంషాబాద్‌లో సురక్షితంగా దిగిన ఇండిగో విమానాలు

విశాఖపట్నం, జూన్ 21, పభాతవార్త:

విశాఖపట్నంలో నెలకొన్న ప్రతికూల వాతావరణ పరిస్థితులు విమాన రాకపోకలపై ప్రభావం చూపాయి. ఆదివారం నగరాన్ని కమ్మేసిన మేఘాలు, వర్షం కారణంగా విమానాశ్రయం పరిసరాల్లో విజిబిలిటీ తీవ్రంగా తగ్గిపోవడంతో విశాఖకు రావాల్సిన మూడు ఇండిగో విమానాలను హైదరాబాద్ లోని శంషాబాద్ (తరువాయి 8వ పేజీలో)

### భారత ఆరోగ్య రంగానికి
# ప్రోటిజెనిక్స్ సేవలు ఆదర్శం

(7వ పేజీ తరువాయి)

సమస్యలు, క్యాన్సర్ చికిత్స వంటి రంగాల్లో ఈ ఉత్పత్తులు ఎంతో ఉపయోగకరమని,రాబోయే కాలంలో దేశీయ అవసరాలను తీర్చడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రోటిజెనిక్స్ తన ముద్ర వేయనుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బయోటెక్నాలజీ రంగ అభివృద్ధికి విశేష అవకాశాలు ఉన్నాయని విశాఖపట్నం సహా రాష్ట్రంలోని పారిశ్రామిక వాతావరణం, పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు ఇటువంటి పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతా యన్నారు.ప్రోటీజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకొని విదేశాల్లో ఉన్న తెలుగువారు స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి" అని పిలుపునిచ్చారు. సంస్థను సందర్శించిన సందర్భంగా ప్రభుత్వం నుండి ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య భద్రతకు, దేశ వైద్య రంగ స్వావలంబనకు తోడ్పడే సంస్థలతో ప్రభుత్వం, సమాజం కలిసి నడవాల్సిన అవసరం ఉందన్నారు.

## ఆరోగ్యకర ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

(7వ పేజీ తరువాయి)

పాత్ర పోషిస్తుందని చెప్పారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఉత్తమ సాధనమని, ప్రతి ఒక్కరూ దానిని తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని సూచించారు. గత ఏడాది విశాఖపట్నంలో మూడు లక్షల మందికి పైగా పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ ఘనత సాధించడంలో భాగస్వాములైన విశాఖ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. యోగాను ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తీసుకువచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, రాష్ట్రంలో యోగా ఉద్యమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## 3 విమానాల దారి మళ్లింపు

(7వ పేజీ తరువాయి)

అంతర్జాతీయ విమానా శ్రయానికి మళ్లించారు. ముంబయి-విశాఖ, బెంగళూరు-విశాఖ, హైదరాబాద్-విశాఖ మార్గాల్లో ప్రయాణిస్తున్న ఇండిగో విమానాలు విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నప్పటికీ, రన్‌వేపై ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉండటంతో ల్యాండింగ్‌కు అనుమతి లభించలేదు. భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారులు వెంటనే విమానాలను ప్రత్యామ్నాయంగా శంషాబాద్‌కు మళ్లించారు.

మళ్లించిన మూడు విమానాలు శంషాబాద్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యాయి. దీంతో ప్రయాణికులు కొంత అసౌకర్యానికి గురైనప్పటికీ, ఎలాంటి ప్రమాదం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇటీవల వర్షాలు, మేఘావృత పరిస్థితులు కారణంగా విశాఖ విమానాశ్రయంలో విమానాల రాకపోకలు తరచూ అంతరాయానికి గురవుతున్నాయి. వాతావరణం అనుకూలించిన తర్వాతే విమానాల తదుపరి ప్రయాణాలపై నిర్ణయం తీసుకోనున్నట్లు విమానయాన వర్గాలు వెల్లడించాయి.

## అగనంపూడి జనరల్ ఆసుపత్రిలో ఘనంగా యోగా దినోత్సవం



**విశాఖపట్నం, జూన్ 21, ప్రభాత వార్త**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అగనంపూడి జనరల్ ఆసుపత్రిలో శనివారం యోగాంధ్ర--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ బీజేపీ రాష్ట్ర మీడియా సెల్ కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా మన పూర్వీకులు అందించిన అమూల్యమైన వరమని, ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా సంపూర్ణ జీవన విధానమని అన్నారు. మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనం కోసం యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపీకృష్ణ, ఏఓ రవిరాజు, మాజీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, కూటమి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ కృష్ణాపురంలో స్థల వివాదం
## వ్యక్తిపై కత్తితో దాడి

**ఆరిలోవ, జూన్ 21, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు శ్రీకృష్ణాపురంలో ఓ స్థల వివాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. శివకుమార్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో శ్రీ కృష్ణాపురం లో నివాసం ఉంటున్నాడు. గత కొన్ని రోజులుగా ఇరువర్గాల మధ్య స్థల వివాదంలో ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో మారిక శివకుమార్ పై అదే ప్రాంతానికి చెందిన బత్తిన అప్పలరాజు ఆదివారం రాత్రి కత్తితో దాడి చేయడంతో తలకి బలమైన గాయం అయింది. కత్తి గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం అవడంతో స్థానికులు శివకుమార్‌ను విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. బాధితుడు శివకుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనితో బాధితుడు తండ్రి మారిక జక్కన్న పోలీసులకు పిర్యాదు చేసినట్లు సమాచారం.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాధా గాయత్రి మృతి కేసులో నిష్పక్షపాత దర్యాప్తు హామీ..
### ఉత్తరాఖండ్ డీజీపీతో బాధిత తండ్రి భేటీ

**విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త :**

ముస్సోరీలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన రాధా గాయత్రి కేసులో సమగ్ర, పారదర్శక, నిష్పక్షపాత దర్యాప్తు నిర్వహిస్తామని ఉత్తరాఖండ్ డీజీపీ దీపమ్ సేథ్ హామీ ఇచ్చారు. రాధా గాయత్రి తండ్రి, మాజీ సైనికుడు పరుపూడి సుధాకర్ శనివారం డీజీపీని కలిసి తన కుమార్తె మృతి కేసులో న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, తన కుమార్తె మృతి వెనుక అనుమానాస్పద పరిస్థితులు ఉన్నాయని, ప్రధాన అనుమానితుడిగా భావిస్తున్న శ్రీచరణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ముస్సోరీ పోలీస్ స్టేషన్ నుంచి తగిన స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివాహానంతరం తన కుమార్తె మానసిక వేధింపులు, నిరంతర నిఘా, నియంత్రణ ధోరణిని ఎదుర్కొన్నట్లు కుటుంబ సభ్యులకు తెలిపిందన్నారు. ఆమె వస్తువుల్లో ట్రాకింగ్ పరికరాలు అమర్చడం, ఉద్యోగ సమయంలోనూ తరచూ వీడియో కాల్స్ చేయాలని ఒత్తిడి తేవడం వంటి ఘటనలను డీజీపీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. రాధా గాయత్రి తన తల్లికి కూడా తాను క్లిష్ట పరిస్థితుల్లో జీవిస్తున్నానని, భర్త నుంచి ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నానని చెప్పినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో శ్రీచరణ్ పాత్రపై లోతైన విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# భగవాన్ శ్రీ సత్య సాయి మానవతా విలువల ఆధారిత విద్యను అభ్యసించడం అదృష్టం

- హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ యోగా ట్రైనర్ డివీఎస్ పద్మలీల
- శ్రీ సత్య సాయి విద్యా విహార్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
- అందరినీ అబ్బుర పరచిన విద్యార్థుల యోగాసనాలు





**విశాఖపట్నం, జూన్ 21 ప్రభాత వార్త :**

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏంవీపీ లోని శ్రీ సత్య సాయి విద్యా విహార్ లో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఉదయం 7 గంటల నుండి 7:45 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 8వ, 9వ, 10వ తరగతుల విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ యోగా నిపుణురాలు, హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ ట్రైనర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం పీజీ డిప్లొమా ఇన్ యోగా పట్టా పొందిన డి.వి.ఎస్. పద్మలీల విశిష్ట అతిథిగా విచ్చేశారు. పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ చేకూరి వరలక్ష్మి అధ్యాపక, అధ్యాపకేతార సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నాడీ శోధన ప్రాణాయామం, శాంభవి ముద్ర, సూర్య నమస్కారాలు, అలాగే వివిధ కూర్చుని, నిల్చుని చేసే యోగా ఆసనాలను చక్కగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన విశిష్ట అతిథి డి.వి.ఎస్. పద్మలీల శ్రీ సత్య సాయి విద్యా విహార్ విద్యార్థులు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధించిన మానవతా విలువల ఆధారిత విద్యను అభ్యసించడం ఎంతో అదృష్టకరమని కొనియాడారు. విద్యతో పాటు సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస వంటి మానవ విలువలను అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఆదర్శ పౌరులుగా ఎదగగలరని ఆమె తెలిపారు.

యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, శరీరం, మనస్సు మరియు ఆత్మ మధ్య సమతుల్యతను కల్పించే జీవన విధానమని పేర్కొన్నారు. యోగాను నిరంతర సాధనగా కొనసాగిస్తే జీవితంలోని అనేక సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనవచ్చుని తెలిపారు.

పాఠశాలలో పాఠ్యేతర కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు యోగా శిక్షణను క్రమం తప్పకుండా అందిస్తున్నందుకు స్కూలు యాజమాన్యాన్ని పద్మ లీల ప్రత్యేకంగా అభినందించారు . యోగా సాధన ద్వారా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరగడం, పరీక్షల ఒత్తిడి తగ్గడం, ఆత్మవిశ్వాసం పెంపొందడం, ఏకాగ్రత, క్రమశిక్షణ అలవడడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# సింహాగిరి పై ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సింహాచలం, జూన్ 21, ప్రభాత వార్త**

ప్రపంచానికి భారతదేశం అందించిన అద్భుత ఆధ్యాత్మిక సంపద 'యోగా'ను జనబాహుళ్యంలోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "యోగాంధ్రా" కార్యక్రమంలో భాగంగా ఈ యోగా మహోత్సవం నిర్వహించబడింది. ?ఉదయం ఆలయ రాజగోపురం ఎదురుగా ఉన్న మాడవీధుల్లో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మందికి పైగా యోగ సాధకులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది, వేద పాఠశాల మరియు సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థులు, సేవా వాలంటీర్లు, భక్తులు ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ముఖ్యంగా వేద విద్యార్థులు ప్రదర్శించిన "సూర్యరథం" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

యోగాచార్యులు జి. వెంకటరమణ, యోగా శిక్షకులు శ్రీదేవి ఆధ్వర్యంలో 'కామన్ యోగా ప్రోటోకాల్' ప్రకారం యోగా కార్యక్రమాలు సాగాయి. తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, భుజంగాసనం వంటి పలు ఆసనాలతో పాటు కపాలభాతి, అనులోమ-విలోమ, భ్రమరి ప్రాణాయామాలను సాధకులు అభ్యసించారు. అనంతరం స్వామివారిని స్మరిస్తూ ప్రత్యేక ధ్యాన సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి




ఆసనం యొక్క ఆరోగ్య ప్రయోజనాలను యోగా గురువులు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు మాట్లాడుతూ, "యోగం కేవలం వ్యాయామం కాదు, అది ఒక సంపూర్ణ జీవన విధానం. నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వాన్ని, మానసిక ప్రశాంతతను పొందవచ్చు అన్నారు.

# దేవస్థాన భూముల్లో నివసిస్తున్న నివాసితులకు మరమ్మతుల అనుమతులు



**సింహాచలం ప్రభాత వార్త 21**

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం పరిధిలోని పంచగ్రామాల్లో దేవస్థాన భూములపై చిరకాలంగా నివసిస్తున్న నివాసితుల గృహ భద్రతను దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు పాత ఇళ్లకు అవసరమైన స్వల్ప మరమ్మతులు (మైనర్ రిపేర్లు) చేపట్టుకునేందుకు దేవస్థానం అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు తెలిపారు. దేవస్థానం ఏర్పాటు చేసిన ల్యాండ్ గ్రీవెన్స్ సెల్‌కు దరఖాస్తు చేసుకున్న వారి అభ్యర్థనలను టెక్నికల్ టీమ్, నాన్-టెక్నికల్ టీమ్ మరియు ప్రత్యేక కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వారికి మాత్రమే మరమ్మతుల అనుమతులు మంజూరు చేయబడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో పెందుర్తి మండలం, చీమలపల్లి గ్రామం, సర్వే నంబరు 45/2లో గల ఇంటి యజమాని బొట్టా నూకరాజు దాఖలు చేసిన దరఖాస్తును పరిశీలించిన అనంతరం, ప్రస్తుత నిర్మాణంలో ఎటువంటి విస్తరణలు లేదా మార్పులు చేయకుండా కేవలం గోడలు మరియు స్లాబ్‌కు సంబంధించిన స్వల్ప మరమ్మతులు మాత్రమే చేపట్టేందుకు దేవస్థానం అనుమతి మంజూరు చేసినట్లు కార్యనిర్వహణాధికారి వెల్లడించారు. దేవస్థానం అనుమతులు కేవలం మైనర్ రిపేర్లకే పరిమితమని, కొత్త నిర్మాణాలు, అదనపు గదులు, అంతస్తుల నిర్మాణం లేదా ఇతర శాశ్వత మార్పులకు ఎటువంటి అనుమతులు ఇవ్వబడవని స్పష్టం చేశారు. అనుమతుల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ నిర్మాణాలను తొలగించనున్నట్లు హెచ్చరించారు. పంచగ్రామాల ప్రజలు దేవస్థానం భూముల పరిరక్షణలో భాగస్వాములు కావాలని, నిబంధనలను పాటిస్తూ దేవస్థానానికి సహకరించాలని కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు విజ్ఞప్తి చేశారు

# ప్రకృతి అద్భుత సృష్టిల స్ఫూర్తితో నువా

## ప్రొఫెసర్ పల్లా లావణ్య దేవి

**విశాఖపట్నం, జూన్ 21 ప్రభాతవార్త**

మగువులకు మరింత అందాన్ని తీసుకువచ్చేది ఆభరణాలని అటువంటిది ప్రకృతి అద్భుత సృష్టి లతో రూపొందించిన నువా అద్భుతమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సతీమణి పల్లా లావణ్య దేవి తెలిపారు. మలబార్ లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ డైమండ్ అనేది ఒక అద్భుత సృష్టి అని మగువ అవి ధరిస్తే మరింత ప్రకాశవంతంగా కనిపిస్తారని ఆమె తెలిపారు. వ్యాపారం చేయడం అందరూ చేస్తారని కానీ చేసిన



వ్యాపారంలో సమాజం కోసం ఖర్చు పెట్టే వారే గొప్ప వ్యక్తి అని అన్నారు. అటువంటి వాటిలో మలబార్ ఒకటని వారు పేదలకు భోజనం పెట్టడంతో పాటు, గత ఏడాది కుమార్ 25 లక్షల రూపాయల స్కాలర్‌షిప్లు అందించారని తెలిపారు. బ్రాహ్మణుడు పేదలు ఇల్లు కట్టుకుంటే వాళ్లకి కావలసిన ఇంటి నిర్మాణ సామాన్లు కూడా అందిస్తున్నారని ఆమె తెలియజేశారు. అటువంటివారిని అందరూ ఆదరిస్తారని మరింత అభివృద్ధి చెంది దేశానికి ఉపయోగపడాలని ఆమె ఆకాంక్షించారు.

# ఏఎంసిలో ఘనంగా మెడీస్ హాస్పిటల్ గైనకాలజీ, ఫర్టిలిటీ సిఎంఈ

**విశాఖపట్నం జూన్ 21 ప్రభాత వార్త :**

మెడీస్ ఐవీఎఫ్ సీఎండీ డాక్టర్.శిరీషా రాణి ఆధ్వర్యంలో ఆదివారం ఆంధ్రా వైద్య కళాశాల బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో "ఫెర్టిలిటీ, ఐవీఎఫ్,రీప్రొడక్టివ్ " అంశంపై నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సిఎంఈ ) జరిగింది.ఈ కార్యక్రమంలో సంతానలేమి చికిత్స, ఐవీఎఫ్, రీప్రొడక్టివ్ తాజా పురోగతులు మరియు శాస్త్రీయ ఆధారాలతో కూడిన చికిత్సా విధానాలపై నిపుణులు సమగ్రంగా చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్,హాజరై య్యారు. ఆంధ్రా మెడికల్ కాలేజీ



ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా దేవి,సూపరింటెండెంట్, కేజీహెచ్ ,డాక్టర్ ఐ. వాణి, మాజీ రాష్ట్ర వైద్య విద్యా సంచాలకులు డాక్టర్ . శశిప్రభ, నగరానికి చెందిన

## హాజరైన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, 400 అతిరథ స్త్రీ వైద్య నిపుణులు

సీనియర్ గైనకా లోజిస్టులు డాక్టర్ సుబ్బారాజు, డాక్టర్ పద్మావతి,డాక్టర్ సునంద హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం వైద్య రంగానికి ఉపయోగపడే విలువైన అకడమిక్ వేదికగా నిలిచింది.ఈ సిఎంఈలో 300--400 మందికి పైగా గైనకాలజిస్టులు, ఫెర్టిలిటీ స్పెషలిస్టులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, వైద్య నిపుణులు శాస్త్రీయ చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దక్షిణ కోస్తా రైల్వే లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**విశాఖపట్నం, జూన్ 21 ప్రభాతవార్త**

దక్షిణ కోస్తా రైల్వే ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో జరుపుకున్న తొలి అంతర్జాతీయ యోగా దినోత్సవం కావడంతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. జోన్ పరిధిలోని అన్ని శాఖలు, యూనిట్లకు చెందిన ఉద్యోగులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్, దక్షిణ కోస్తా రైల్వే మహిళా సంక్షేమ సంస్థ (ఎస్‌సీఓఆర్‌డబ్ల్యూవో) అధ్యక్షురాలు చారు మాథుర్ నాయకత్వం వహించారు. ప్రధాన శాఖాధిపతులు (పీహెచ్‌వోడీలు), అధికారులు, ఎస్-



సీఓఆర్‌డబ్ల్యూవో సభ్యులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ కేడెట్లు మరియు మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో ప్రతిపాదించిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 2014లో ఆమోదించిందని, అప్పటి నుంచి యోగా ప్రపంచవ్యాప్తంగా సమగ్ర ఆరోగ్యం శ్రేయస్సును ప్రోత్సహించే మహత్తర ఉద్యమంగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. 2026 అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క ప్రధాన అంశమైన "ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా" గురించి ప్రస్తావిస్తూ, యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యత మరియు ఆరోగ్యకరమైన దీర్ఘాయుష్షును పెంపొందించే జీవన విధానమని వివరించారు. దేశసేవలో నిరంతరం విధులు నిర్వర్తించే రైల్వే కుటుంబానికి యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు భావోద్వేగ స్థైర్యాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని, తద్వారా మరింత సురక్షితమైన, సమర్థవంతమైన ఉత్పాదక రైల్వే కార్యకలాపాలకు దోహదపడుతుందని తెలిపారు.

### జూలై ఒకటిన పాండ్రంగి గ్రామంలో
## భరతమాత విగ్రహప్రతిష్ఠ



**పద్మనాభం, జూన్ 21, ప్రభాతవార్త :**

మండలంలో పాండ్రంగి గ్రామంలో ఉన్న కోనేరు వద్ద లక్షల రూపాయలతో నిర్మితమవుతున్న భరతమాత ఆలయం ప్రారంభంతో పాటు విగ్రహ ప్రతిష్ఠను ఈనెల ఒకటివ తేదీన జరపడానికి అధికారులు టీడీపీ క్లస్టర్ ప్రతినిధి కె.రామరాజు నేతృత్వంలో ఏర్పాట్లును చేయడానికి నిమగ్నమయ్యారు. ఈ మేరకు ఆలయ పనులు చురుగ్గా సాగుతున్నాయి. అయితే జూలై 4న అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా సాయంత్రం నూతనంగా భరతమాత జాతరను ప్రారంభమవుతుందని రామరాజు చెప్పారు. అయితే అల్లూరి సీతారామరాజు జయంతికి, భరతమాత జాతర కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కేంద్ర, రాష్ట్ర మంత్రులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు.అదే రోజున కోనేరు గట్టుపై పలువురు స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు, కోనేరు మధ్యలో అల్లూరి కాంస్య విగ్రహంను ఏర్పాటు చేస్తారని చెప్పారు.

## విద్యుత్ తీగ తగలడంతో బాలుడు మృతి

(7వ పేజీ తరువాయి)

ఎదురుగా ఉన్న రోడ్డుపై ఆడుతున్నాడు. ఈ సమయంలో బంతి దూరంగా వెళ్లిపోవడంతో అక్కడకు వెళ్లి బంతిని తీసే ప్రయత్నం చేశాడు దీంతో అక్కడ విద్యుత్ తీగల తగిలి అఖిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడ చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వీఎస్ఈజెడ్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

(7వ పేజీ తరువాయి)

నిర్వహించిన కార్యక్రమంలో యోగా నిపుణులు పలు ఆసనాలు, ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శించారు. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకున్నారు.

నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని వక్తలు తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వీఎస్ఈజెడ్ అధికారులు, సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యమే మహాభాగ్యం..

(7వ పేజీ తరువాయి)

సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి. బాల మోహన్ దాస్, మాజీ అగర్తల యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అవధాని, మాజీ ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి. నాగేశ్వరరావు సతీమణి విజయకుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యోగ సాధన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని అతిథులు సూచించారు. యోగా ద్వారా ఒత్తిడి తగ్గి, ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవడుతుందని పేర్కొన్నారు.కార్యక్ర ౕమాన్ని ఈస్ట్ షిరిడీ సాయి వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నందూరి రామకృష్ణ, గౌరవ అధ్యక్షుడు వై.వి. నరసింగరావు, అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ, కార్యదర్శి బి. నరసింగరావు, జాయింట్ సెక్రటరీ ఆర్. బంగారురాజు, ఆర్. మురళీధర్, జాయింట్ ట్రెజరర్ నాగరాజ కుమారి తదితరులు సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

### లారీ రూపంలో కబలించిన మృత్యువు
## కంటైనర్ ఢీకొని బాలుడు దుర్మరణం

**గాజువాక, జూన్ 21,ప్రభాతవార్త :**

గాజువాక ఆటోనగర్ ప్రధాన రహదారిపై ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 16 ఏళ్ల బాలుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కంటైనర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం ఓ కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది. పోలీసుల కథనం ప్రకారం... ఆటోనగర్ ఎస్ఆర్ఎంటీ సమీపంలోని ఎంఐజీ-11 లో నివాసం ఉంటున్న అబ్దుల్ సత్తార్ కుమారుడు అబ్దుల్ గఫార్ (16) ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనం (ఏపీ 39డి 5186)పై బయటకు వెళ్లాడు. ఆటోనగర్ మెయిన్ రోడ్డులోని లక్ష్మి హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ ఎదురుగా వెళ్తుండగా.. వెనుక నుంచి అతివేగంగా దూసుకొచ్చిన కంటైనర్ లారీ (ఏపీ 04ఎక్స్ 2101) బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు గఫార్ కింద పడిపోగా, లారీ భారీ చక్రాలు అతని తల మీదుగా దూసుకెళ్లాయి. తీవ్రమైన గాయాలవడంతో బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే సమాచారం అందడంతో తండ్రి అబ్దుల్ సత్తార్ ఘటనా స్థలానికి పరుగెత్తుకొచ్చారు. రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉన్న కుమారుడి దేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు.

## భారతీయ వివాహ వ్యవస్థలో ఆర్యవైశ్యుల పాత్ర ఆదర్శనీయం

విశాఖపట్నం, జూన్ 21 (ప్రభాతవార్త):



భారతీయ వివాహ వ్యవస్థ గొప్పతనాన్ని, కుటుంబ బంధాల పరిరక్షణలో ఆర్యవైశ్య సమాజం అనుసరిస్తున్న సంప్రదాయాలను చర్చిస్తూ విశాఖపట్నంలోని ప్రముఖ ద్విచక్ర వాహనాల డీలర్ విష్ణు హోండా షోరూమ్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శ్రీ వాసవి మాట్రిమోనియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కె.వి.ఆర్.ఎస్.ఏ. రాజు పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖ శిశు వైద్య నిపుణులు డాక్టర్ రాధాకృష్ణ, పైడా కృష్ణ ప్రసాద్, కంకటాల మల్లిక్, శ్రీ కన్య గ్రూప్స్ చైర్మన్ గురుమూర్తి తదితరులు హాజరయ్యారు. అదే విధంగా విశాఖపట్నం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన వివాహయోగ్యులైన ఆర్యవైశ్య వధూవరుల తల్లిదండ్రులు కూడా పాల్గొని తమ అభిప్రాయాలు, ఆలోచనలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పెద్దలు సమాజంలో ప్రస్తుతం కనిపిస్తున్న మానవ సంబంధాల సంక్షోభానికి, కుటుంబ విలువల క్షీణతకు పరిష్కారంగా ఆర్యవైశ్యులు ఆచరిస్తున్న వివాహ వ్యవస్థ ఆదర్శ ప్రాయంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన అతిథులను విష్ణు హోండా అధినేత నాగుబండి రంగా సత్కరించారు. వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## గాజువాకలో ఆధునిక గ్రంథాలయం ప్రారంభం

గాజువాక,జూన్ 21,ప్రభాతవార్త :



గ్రంథాలయాలు విజ్ఞాన గనులని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కొత్త గాజువాకలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ సంస్థ రూ. 20 లక్షల సీఎస్సార్ నిధులతో ఆధునీకరించిన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. సామాజిక సేవలో కోరమండల్ యాజమాన్యం కృషి అభినందనీయమన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్ మాట్లాడుతూ.. కేరళలో 8 వేలకు పైగా గ్రంథాలయాలు ఉండటం వల్లే అక్షరాస్యతలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. మన రాష్ట్రంలోనూ మరిన్ని గ్రంథాలయాల స్థాపనకు కృషి చేస్తామన్నారు. మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోరమండల్ ప్రతినిధి ఆర్.షణ్ముగం, డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, బీజేపీ నాయకుడు గూటూరు శంకరరావు, జనసేన నాయకుడు గొలగాని గోపీ, లైబ్రేరియన్ సూర్యకళ పాల్గొన్నారు.

## అగనంపూడి ఆసుపత్రిలో యోగా దినోత్సవం

గాజువాక,జూన్ 21,ప్రభాతవార్త :



యోగా మన పూర్వీకులు అందించిన అమూల్యమైన వరమని, ప్రతి ఒక్కరూ దీనిని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని ఏపీ బీజేపీ రాష్ట్ర మీడియా సెల్ కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అగనంపూడి జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన యోగా శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీపీ, మధుమేహం వంటి వ్యాధులను అదుపు చేయడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రాబోయే ఐదేళ్లలో 10 లక్షల మంది యోగా శిక్షకులను తీర్చిదిద్దేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపీకృష్ణ, ఏఓ రవిరాజు, మాజీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, కూటమి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది ప్రధాని మోదీయే




గాజువాక,జూన్ 21,ప్రభాతవార్త :

యోగా అనేది సర్వరోగ నివారిణి అని, మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి ఇది అద్భుతమైన మార్గమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కర్ణంరెడ్డి నర్సింగరావు (కేఎన్ఆర్) అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాతకర్ణవానిపాలెంలోని బీజేపీ కార్యాలయంలో యోగా గురువు డాక్టర్ కొల్లి ఈశ్వరరావు సమక్షంలో 100 మందితో యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చొరవతోనే ఐక్యరాజ్యసమితి జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని, ప్రపంచవ్యాప్తంగా దీనికి గుర్తింపు తెచ్చిన ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఆధునిక ఒత్తిడితో కూడిన జీవితంలో ప్రజలను ఆరోగ్యం వైపు నడిపించే శక్తి యోగాకు ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ములకలపల్లి ప్రకాష్, గూటూరు శంకరరావు, బాట శ్రీను, బొత్స జగదీశ్, కిలాని ముసలయ్య, రూపాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కూటమి ప్రభుత్వం అండ: ఎమ్మెల్యే పల్లా

### -గాజువాకలో రూ.36 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గాజువాక,జూన్ 21,ప్రభాతవార్త :



తీవ్రమైన అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో భరోసానిస్తుందని గాజువాక ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.36 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం ఆయన గాజువాక పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అసమర్థ విధానాల వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, టీడీపీ వార్డుల అధ్యక్షులు అక్కిని లక్ష్మణరావు, వియ్యపు కొండబాబు, క్లస్టర్ ఇంచార్జ్ నాయుడు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రహిమాన్, స్టీల్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి నమి సింహాద్రి, వియ్యపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి లోకంలో యోగా చైతన్యం!

గాజువాక,జూన్ 21,ప్రభాతవార్త :



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 87వ వార్డు పరిధిలోని కణితి కళింగ వీధిలో ఆదివారం యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక డాలి ప్లే స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో పిల్లలు పలు ఆసనాలు వేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాధురి, వైస్ ప్రిన్సిపల్ శిరీష మాట్లాడుతూ.. చిన్న వయసు నుంచే యోగాను అలవాటు చేయడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత, శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతాయన్నారు. ఒత్తిడి లేని విద్యాభ్యాసానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 23న మాధవధార కుంచమాంబ అమ్మవారి ప్రధాన పండుగ

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త :

మాధవధార కుంచమాంబ అమ్మవారి పండుగ ఈనెల 23వ తేదీన ప్రధాన పండగ ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ మాధవ యువజన సమాజం పండగ కమిటీ చైర్మన్ సనపల వరప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం కుంచమాంబ ఆలయ ఆవరణలో బ్రోచర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవధార శతకం పట్టి వద్ద అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలియజేశారు. అదేవిధంగా తొలి ఏళ్ల పండగ సందర్భంగా 60 అడుగుల రోడ్డులో రేలారే రేలా అనే ప్రోగ్రామ్స్ ను నిర్వహించనున్నట్లు తెలియజేశారు అదే విధంగా ప్రధాన పండగ రోజు శ్రీ మాధవ యువజన సమాజం ఆవరణలో క్రేజీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక స్టేజ్ ప్రోగ్రామ్ నిర్వహించినట్లు తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇప్పటికే పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా విద్యుత్ కాంతులతో మాధవధార గ్రామం అంతా పండగ వాతావరణం నెలకొంది. అదేవిధంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి నుంచి అనేక సంఖ్యలో ప్రజలు అమ్మవార్లను దర్శించుకుంటారని తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 30వ తేదీ మంగళవారం మారువారం, వచ్చేనెల రెండవ తేదీన కనక మహాలక్ష్మి అమ్మవారి పండుగ మరియు 5 వ తేదీన పండుగ లతో ముగుస్తాయని తెలియజేశారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాధవ యువజన సమాజం పండగ కమిటీ సభ్యులు పూజారి ఉదయ్ కుమార్, కంచరాన రమేష్ కుమార్, సనపల ఈశ్వరరావు, సనపల నాగ చంద్రుడు, సనపల ఉమాపతి, పప్పల గౌరీశ్వరరావు, సనపల గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.





# కేజీబీవీలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఆనందపురం, జూన్ 21, ప్రభాతవార్త:

ఆనందపురం మండలం, లోగనివానిపాలెం పంచాయతీ, నెలతేరు గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేసి ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన పెంపొందించుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, భుజంగాసనం, వజ్రాసనం, పద్మాసనం వంటి పలు యోగా ఆసనాలను అత్యంత నైపుణ్యంతో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రతి ఆసనం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరిస్తూ యోగా విశిష్టతను చక్కగా తెలియజేశారు. వారి క్రమ శిక్షణ, ఏకాగ్రత, సమన్వయంతో కూడిన ప్రదర్శ నలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ యోగా శారీరక దృఢత్వంతో



**ఆకట్టుకున్న విద్యార్థుల యోగాసనాలు**

పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే గొప్ప భారతీయ సంప్రదా యమని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అనే అంశంతో నిర్వహించబడు తున్న నేపథ్యంలో, యోగా అన్ని వయస్సుల వారికి ఆరోగ్యాన్ని, మానసిక సమతుల్యతను, క్రమశిక్షణను అందిస్తుందని వక్తలు పేర్కొన్నారు. చివరగా విద్యార్థినులు యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రతిజ్ఞ చేసి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు అందని ద్రాక్ష పల్లె వెలుగు బస్సు..!

ఆనందపురం, జూన్ 21, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటు ధరలో సురక్షిత రవాణా అందించే ప్రధాన సాధనంగా ఉన్న పల్లె వెలుగు బస్సు సేవలను కాలానుగుణంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజలు, సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒకప్పుడు ప్రతి గ్రామాన్ని పట్టణాలతో అనుసంధానించిన పల్లె వెలుగు బస్సులు ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో సర్వీస్ అప్రోచ్ రోడ్లలోకి వెళ్లకుండా జాతీయ రహదారులపైనే ప్రయాణించడం వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. విద్యార్థులు, రైతులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, కూలీలు నిత్య ప్రయాణాల కోసం అదనపు ఖర్చుతో ఆటోలు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. పంట ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడం లో కూడా రైతులు ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారు.

**ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన ప్రధాన చర్యలు**

గ్రామాలకు అనుసంధానంగా ఉన్న సర్వీస్ అప్రోచ్ రోడ్ల మీదుగా పల్లె వెలుగు బస్సులను తప్పనిసరిగా నడపాలి. ప్రయాణికుల రద్దీ ఆధారంగా అదనపు సర్వీసులను ప్రవేశపెట్టాలి. విద్యార్థులు, ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా ఉదయం, సాయంత్రం ప్రత్యేక సమయాల్లో బస్సులను ఏర్పాటు చేయాలి.



ప్రతి మండలంలో ప్రజల అభిప్రాయాలను సేకరించే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి రూట్లు, సమయాల్లో అవసరమైన మార్పులు చేయాలి. గ్రామాల్లో బస్సు నిలయాలను అభివృద్ధి చేసి తాగునీరు, కూర్చునే సౌకర్యం, లైటింగ్ వంటి ప్రాథమిక వసతులు కల్పించాలి. పల్లె వెలుగు సేవలపై నిరంతర పర్యవేక్షణ కోసం ఆర్టీసీ అధికారులు గ్రామస్థాయిలో ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా తరలించుకునేలా అనుకూల సమయాల్లో ప్రత్యేక సర్వీసులను పరిశీలించాలి. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు సౌకర్యవంతమైన ప్రయాణం కోసం

- గ్రామీణాభివృద్ధికి పల్లె వెలుగు సేవలే వెన్నెముక
- ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రభుత్వ చర్యలు అవసరం

ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ పల్లె వెలుగు బస్సు కేవలం ఒక రవాణా సేవ మాత్రమే కాదని, గ్రామీణ అభివృద్ధికి, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాల పురోగతికి అనుసంధానమైన కీలక వ్యవస్థ అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పల్లె వెలుగు సేవలను మరింత విస్తరించాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రూట్లు, సర్వీసులు, సమయాల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా వ్యవస్థ కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటే పల్లె వెలుగు బస్సులు మళ్లీ ప్రజాదరణ పొందడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ వీసీబీకి 10 శాతం డివిడెండ్

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త :

విశాఖపట్నం, జూన్ 21: ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ (వీసీబీ) 2025-26 ఆర్థిక సంవత్సరానికి 10 శాతం డివిడెండ్ ప్రకటించినట్లు చైర్మన్ జే.వి. సత్యనారాయణమూర్తి తెలిపారు. ఆదివారం జరిగిన మహాజన సభలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు రూ.66.15 కోట్ల నికర లాభం ఆర్జించగా, రూ.39.24 కోట్లను డివిడెండ్‌గా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. బ్యాంకు డిపాజిట్లు రూ.4594.97




కోట్లకు, రుణాలు రూ.3877.42 కోట్లకు చేరాయని తెలిపారు. రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు ఈ

**8 కొత్త బ్రాంచీలకు సన్నాహాలు**

ఏడాది మరో 8 కొత్త బ్రాంచీలు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 60 శాఖలతో కొనసాగుతున్న వీసీబీని 68 శాఖలకు విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. విజయవాడ, గుంటూరు, సాలూరు కోఆపరేటివ్ బ్యాంకుల విలీన ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో బ్యాంకు అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన పలు తీర్మానాలకు ఆమోదం లభించింది.

# బక్కన్నపాలెం హైస్కూల్‌లో వంద మంది నూతన విద్యార్థుల చేరిక

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాత వార్త

చినగదిలి మండలం బక్కన్న పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గోలుకొండ నాగు కు అరుదైన గౌరవం లభించింది. శనివారం సాయంత్రం జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో జరిగిన జిల్లా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో బక్కన్న పాలెం హైస్కూల్ హెడ్ మాస్టర్ జీ. నాగును ముఖ్య అతిథి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవి, ఆర్జేడి విజయ భాస్కర్, డఇఓ ప్రేమ్ కుమార్ లు ఘనంగా సన్మానించారు. 2026-27 విద్యా సంవత్సరంలో అత్యధికంగా వంద మందికిపైగా నూతన విద్యార్థులు జాయిన్ అయినా పాఠశాలలో జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల బక్కన్నపాలెం జిల్లాలో ముందంజలో నిలిచింది. ఈ సందర్భంగా అత్యధిక చేరికల ఫలితాలకు కృషి చేసిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోలుకొండ నాగు ను సన్మానిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవి

**ప్రధానోపాధ్యాయుడు నాగు ను సత్కరించిన టీచర్స్ ఎమ్మెల్సీ, డిఇఓ, ఆర్జేడిలు**

మాట్లాడుతూ బక్కన్న పాలెం హైస్కూల్ లో ఎన్రోల్మెంట్ పెరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు నాగుని, ఎన్రోల్మెంట్ పెంపు కు కృషి చేసిన హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బందిని అయన అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ పోతిన దివ్య , ఆమె పెద్దలు పోతిన రఘు , కోనేటి రామకృష్ణ,అప్పలనాయుడు , అనిల్, సాయి తదితర గ్రామ పెద్దలు హైస్కూల్ ఉపాధ్యాయులు కు అభినందనలు తెలిపారు.

# ఉచిత ముస్లిం వివాహ పరిచయ వేదిక

విశాఖపట్నం, జూన్ 21 ప్రభాతవార్త




ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ముస్లిం పరిచయ వేదిక ఆదివారం సింకా గ్రాండ్ హోటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు జనాబ్ హైదరీ ఆలి సింకా మాట్లాడుతూ 12 సార్లు నిర్వహిం చామని ఇప్పుడు 13వ పర్యాయంగా నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలు చేసామన్నారు. ఉచిత వివాహ వేదిక ద్వారా సుమారు 300 మంది కట్నా కానుకలు లేకుండానే వివాహాలు జరిగాయని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకి కమిటీ వారు అందరూ సహకరిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ వివాహ పరిచయ వేదిక ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి వస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు మునీర్ ఖాన్, అబ్దుల్ మునీర్, వైస్ ప్రెసిడెంట్ అబ్బాస్ హుస్సేన్, కార్యదర్శి సయ్యద్ అమీర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## హరే కృష్ణ వైకుంఠంలో ఘనంగా 'శ్రీ కృష్ణ అర్పణం' భక్తి కార్యక్రమం

ఆనందపురం, జూన్ 21, ప్రభాతవార్త :



ఆనందపురం మండలం గంభీరం ఐఐఎం రోడ్డులోని హరే కృష్ణ వైకుంఠం శ్రీ శ్రీ రాధా మదన మోహన్ మందిరంలో ఆదివారం సాయంత్రం -శ్రీ కృష్ణ అర్పణం' పేరుతో భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సింగరాజు ఉమశ్రీ, చేరకపు లాస్య ఆధ్వర్యంలో పలువురు కళాకారులు భక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా శ్రీకృష్ణునికి కళా సమర్పణ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను హరే కృష్ణ మూవ్ మెంట్ విశాఖపట్నం అధ్యక్షులు డాక్టర్ నిష్కించన భక్త దాస అభినందించి, భక్తి ద్వారా భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజల్లో విస్తరించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఆదివారం నిర్వహించే -శ్రీ కృష్ణ అర్పణం' కార్యక్రమంలో పాల్గొనదలిచిన ఆసక్తిగల కళాకారులు 95425 11108 నంబర్ లో సంప్రదించాలని హరే కృష్ణ వైకుంఠం ప్రతినిధి అంబరీష దాస తెలిపారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

విశాఖపట్నం, జూన్ 21, ప్రభాత వార్త:

విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. అలాగే 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలు, Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు ఆయా శాఖలకు అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సమీక్ష ఉంటుందని, సంబంధిత నివేదికలతో అధికారులు నిర్ణీత సమయానికి రావాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

## స్త్రీల్లో సంతానోత్పత్తి చికిత్సలపై వైద్యుల్లో అవగాహన



విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త:

మెడ్సీ హాస్పిటల్స్ అండ్ ఐవీఎఫ్ సీఎండీ డా. శిరీషా రాణి ఆధ్వర్యంలో ఆదివారం విశాఖపట్నంలోని ఏఎంసీ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ మరియు రీప్రొడక్టివ్ ఇమ్యునాలజీ అనే అంశంపై సిఎంఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతానలేమి చికిత్స, ఐవీఎఫ్, రీప్రొడక్టివ్ ఇమ్యునాలజీలో తాజా పురోగతులు మరియు శాస్త్రీయ ఆధారాలతో కూడిన చికిత్స విధానాలపై నిపుణులు సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, ఆంధ్రా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, డా.శశిప్రభ, డా.సుబ్బారాజు, డా.పద్మావతి, డా.సునంద హాజరై ఆధునాతన వైద్య విధానాలపై మాట్లాడారు. ఈ సిఎంఈలో 300 నుండి 400 మందికి పైగా గైనకాలజిస్టులు, ఫెర్టిలిటీ స్పెషలిస్టులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు మరియు వైద్య నిపుణులు పాల్గొని శాస్త్రీయ చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వైద్య రంగానికి ఉపయోగపడే విలువైన అకడమిక్ వేదికగా నిలిచింది.

## వాత్సల్య పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ఆనందపురం, జూన్ 21, ప్రభాతవార్త :

శ్రీ వాత్సల్య పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఆనందపురంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ భావ్యశ్రీ (పీడియాట్రిక్స్), డాక్టర్ అవినాష్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ చక్రధర్ (కార్డియాలజీ) రోగులను పరీక్షించి ఆరోగ్య పరిరక్షణపై తగిన సూచనలు అందించారు. ఉచితంగా షుగర్ పరీక్షలు, డయాబెటిక్ న్యూరోపతి స్క్రీనింగ్, బీపీ, ఈసీజీ, బీఎండి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా షుగర్ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాత్సల్య పాలీ క్లినిక్ నిర్వాహకులు శివాజీ, ప్రసాదు, స్వచ్ఛంద సేవకులు కొట్యాడ లక్ష్మణ మూర్తి, జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్, భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి, మీసాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పాండ్రంగిలో ఈనెల 25 నుండి వేణుగోపాల స్వామి కల్యాణోత్సవాలు.

పద్మనాభం, జూన్ 21, ప్రభాతవార్త :

మండలంలో పాండ్రంగి గ్రామంలో వేంచేయున్న వేణుగోపాలస్వామి కళ్యాణమహోత్సవాలు ఈ నెల 25 నుండి 29 వరకు జరగనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కుమ్మరిగుంట శ్రీరామచార్యులు చెప్పారు. ప్రతి సంవత్సరం జ్యేష్ఠ మాస ఏకాదశి నాడు



ఈ కళ్యాణ ఉత్సవాలు జరగడం పూర్వం నుండి వస్తున్న ఆచారం.అయితే 25న సాయంత్రం రుక్మిణీ, సత్యభామలతో స్వామివారి కళ్యాణం జరుగుతుందని ఆయన అన్నారు.29 న సాయంత్రం పూర్ణాహుతి, శ్రీ పుష్ప యాగంతో ఈ కళ్యాణం ఉత్సవాలు ముగిస్తాయని ఆయన అన్నారు. స్వామి వారి కళ్యాణ ఉత్సవాలను ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ ఉత్సవాలకు పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయ ప్రకారం స్థానిక రాజకుటుంబీకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## బొజ్జన్నకొండ వద్ద ఘనంగా12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**యోగాను ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ**



అనకాపల్లి, జూన్ 21,ప్రభాతవార్త

మానసిక ఒత్తిడిని, దూరం చేయడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని, శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఉత్తమ సాధనమని, ప్రతి ఒక్కరూ దానిని తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సూచించారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం అనకాపల్లి మండలం, బొజ్జన్నకొండ వద్ద యోగాంధ్ర - 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సామూహిక యోగాసనాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా యోగా అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సామూహిక యోగాసనాల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ గత తరాలతో పోలిస్తే నేటి ఆధునిక కాలంలో అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని, గతంలో ఈ సౌకర్యాలు లేకపోయినా ప్రశాంతంగా జీవించారని, కానీ ఇప్పుడు, శారీరక శ్రమ తగ్గినప్పటికీ ప్రజల్లో ఒత్తిడి విపరీతంగా పెరిగిపోతుండటం, ప్రజల్లో మానసిక సామర్థ్యం తగ్గిపోవడమే ప్రధాన కారణంగా తెలిపారు. ఈ నేపథ్యంలో ఒత్తిడిని జయించి, ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ మన వేదాల ద్వారా ఉద్భవించిన యోగా శాస్త్రానికి నేడు ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత గుర్తింపు లభించిందని, కాలక్రమేణా మరుగునపడిపోయిన ఈ యోగా ప్రాముఖ్యతను మన ప్రధానమంత్రి తిరిగి వెలుగులోకి తెచ్చి, ప్రపంచవ్యాప్తంగా అమలు చేసేలా విశేష కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో అనకాపల్లి జిల్లా బృందం ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమని, విజయం సాధించిన నలుగురి బృందంలో ముగ్గురు పిల్లల తల్లులే కావడం విశేషమన్నారు. ఎలాంటి శారీరక ఆకృతి లేదా బరువు ఉన్నప్పటికీ, ఏమాత్రం సంకోచించకుండా సునాయాసంగా యోగా చేయవచ్చని వారు నిరూపించారని చెప్పారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అనకాపల్లి జిల్లా అన్ని రంగాల్లో విజయవంతంగా ముందుకు వెళ్తోందని, కొత్త పరిశ్రమల రాకతో పాటు, రాబోయే 5 నుంచి 10 సంవత్సరాలలో రాష్ట్రంలోనే అత్యధిక ఆదాయం (రెవెన్యూ) ఆర్జించే నంబర్ వన్ జిల్లాగా అనకాపల్లి నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో యోగాలో కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం జిల్లా ప్రతిష్టను మరింత పెంచిందన్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకుని ఆరోగ్యకరమైన, ఆనందకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. రాబోయే యోగా దినోత్సవం నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో యోగాను ప్రవేశపెట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. యోగా ద్వారా విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టలన్నారు. జిల్లాలోని యోగా ఇన్‌స్టిట్యూట్‌లు, యోగా ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా రోజుకు ఒక గంట సమయాన్ని పాఠశాల పిల్లల కోసం కేటాయించాలని పిలుపునిచ్చారు. అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా అవసరమని, యోగాంధ్ర కార్యక్రమం ద్వారా యోగా పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఆకాంక్షతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి యోగా పోటీల విజేతలకు, విశిష్ట సేవలు అందించిన యోగా గురువులకు అతిథుల చేతుల మీదుగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. యెగా విభాగంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన అర్చన టీం ప్రదర్శించిన యోగా విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

## ఒక గంట యోగాతో రోజంతా సరికొత్త శక్తిని ఇస్తుంది

**ఎన్టీఆర్ స్టేడియంలో యోగా వేడుకలు**

అనకాపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



రోజుకి ఒక గంట యోగా చేయడం వలన రోజంతా సరికొత్త శక్తిని ఇస్తుందని భారత స్వాభిమాన్ ట్రస్ట్ యోగ గురువు బిశెట్టి దొరమ్మ నాయుడు అన్నారు. స్థానిక ఎన్.టి.ఆర్ మున్సిపల్ గ్రౌండ్ నందు జార్జ్ క్లబ్, భారత స్వాభిమాన ట్రస్ట్, పతాంజలి యోగ సమితి, హార్ట్ ఫుల్ నెస్, రోటరీ అనకాపల్లి వారి సంయుక్త పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు భారత స్వాభిమాన ట్రస్ట్ యోగా గురువు భిశెట్టి దొరమ్మ నాయుడు సారధ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలకు కొలువైన ఆరోగ్య పండగ జరుగుతుందన్నారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే ఇంటర్నేషనల్ యోగా డే అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాసం. 'యోగ' అనే పదం సంస్కృతం నుండి పుట్టింది. ప్రపంచాన్ని యోగ వైపు నడిపించేందుకు ప్రధాని పిలుపుమేరకు అంతర్జాతీయ స్థాయిలో స్వామి రాందేవ్ బాబా ఈప్పటికీ పలు సెంటర్ల ద్వారా అవగాహన పెంపొందిస్తున్నారన్నారు. జార్జి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, సభ్యులు బిఎస్ఎం కె జోగి నాయుడు, యోగ గురువులు నగేష్, మాదేటి జనార్దన్, కాండ్రేగుల చిన్న, పెంటకోట సుబ్రహ్మణ్యం, వ్యవహరించారు. నాగులపల్లి, మునగపాక, శారద నగర్ సభ్యులు, రామకృష్ణ మిషన్ యోగా సభ్యులు, కొలపర్తి కన్నబాబు, భీమశెట్టి శ్రీనివాసరావు, కాండ్రేగుల చిన్న, కొణతాల శివాజీ, రోటరీ క్లబ్ బుద్ధ శ్రీనివాసరావు, బుద్ధ సత్యనారాయణ, శంకర్ ప్రసాద్, సత్యనారాయణ, కొణతాల పెద్ద, గంగాధర్ యోగ సెంటర్ మహిళలు సభ్యులు ఆడారి రమణమ్మ సభ్యులు జ్యోతి, మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు చేసిన యోగ డెమో కార్యక్రమానికి విద్యార్థులకు బహుమతులు అందజేసి పలువురు విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. 400కు పైగా యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ జ్యోతి యువత ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమం

ఎలమంచిలి, జూన్ 21, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కొక్కిరాపల్లి గ్రామంలో గ్రామ జ్యోతి యువత ఆధ్వర్యంలో భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్ను కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించి అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు స్పందించి సంబంధిత బిఎల్ఓకు అవసరమైన ఆధార పత్రాలను జతచేసి అందజేయాలని కోరారు. బిఎల్ఓ ప్రతి వాటర్‌కి అందజేసిన ఎన్నికల గణన పత్రాలను పూరించడంలో గ్రామస్తులకు సహకరించారు. ఈ కార్యక్రమం ద్వారా వాటర్ జాబితా శుద్ధి, అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పెంపొందించడమే లక్ష్యంగా గ్రామ జ్యోతి యువత పనిచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ జ్యోతి యువత సభ్యులు దేవి ప్రసాద్, హరి లీలా కుమార్, నాగేష్, ఆనంద్, నిఖిల్, జగదీష్, ధరణి, ధన, సంధ్య, తులసి, యామిని, లావణ్య, రజని, రిషి, జయరాజ్, వంశి, యోగి పాల్గొన్నారు.

## ఘనంగా అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రులో యోగ డే

అగనంపూడి,ప్రభాతవార్త



అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ యోగ డేను ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.గోపీకృష్ణ మాట్లాడుతూ నేడు ప్రతి వ్యక్తి కూడా ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఎంతో ఉపయోగకరమని అన్నారు. మనిషి ఆరోగ్యానికి, రోజువారి దినచర్యలో భాగంలో యోగ నేడు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, కర్రి దశధ్ర, రౌతు శ్రీనివాసరావు, హాస్పిటల్ పరిపాలన అధికారి రవిరాజా, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రిగెడ్డ వంతెనకు 'తాత్కాలిక' పూత.. ప్రజల్లో తీరని ఆందోళన

బుచ్చయ్యపేట, జూన్ 21, ప్రభాతవార్త



సీతయ్యపేట నుండి పెదపూడికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఎర్రిగెడ్డ వంతెన శిథిలావస్థపై ఇటీవల వార్తా కథనం ప్రచురితమైన నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి వంతెనపై ఏర్పడిన గోతులను మెటల్‌తో పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. అయితే ఈ చర్యలు ప్రజల్లో పూర్తిస్థాయి భరోసా కల్పించలేక పోయాయి. సీతయ్యపేట, తోటకూరపాలెం, కన్నూరుపాలెం మీదుగా పెదపూడికి వెళ్లే ఈ రహదారిని ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు, రైతులు, విద్యార్థులు వినియోగిస్తున్నారు. వంతెనపై గోతులు పూడ్చినప్పటికీ నిర్మాణం బలహీనంగానే ఉందని, భవిష్యత్తులో మళ్లీ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చేపట్టిన మరమ్మతులు తాత్కాలిక ఉపశమనమే తప్ప శాశ్వత పరిష్కారం కాదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో వంతెన భద్రతపై మరింత శ్రద్ధ వహించాలని వారు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వంతెనకు శాశ్వత మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైతే కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించే విధంగా దీర్ఘకాలిక పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## అచ్చుతాపురంలో పుట్టగొడుగుల్లా ప్రైవేట్ హాస్టల్స్

**అనుమతుల్లేవు, బాధ్యత ఎవరిది?**

అచ్చుతాపురం జూన్ 21,ప్రభాతవార్త

అచ్చుతాపురం పారిశ్రామిక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రైవేట్ హాస్టల్స్ సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఉద్యోగులు, విద్యార్థులు, వలస కార్మికులను లక్ష్యంగా చేసుకొని గల్లీ గల్లీకి హాస్టల్స్ తెరుచుకుంటున్నాయి. అయితే ఈ హాస్టల్స్‌కు సరైన అనుమతులు ఉన్నాయా? భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నాయా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిస్థితి కనిపించడం లేదు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్న అంశం ఏమిటంటే - హాస్టల్లో ప్రమాదాలు జరిగినా, అనారోగ్య సమస్యలు తలెత్తినా, మరణాలు సంభవించినా బాధ్యత తీసుకునే అధికారి ఎవరూ ముందుకు రావడం లేదని ఆరోపిస్తున్నారు. "అనుమతులు ఎవరు ఇస్తున్నారు? తనిఖీలు ఎవరు చేస్తున్నారు? అత్యవసర పరిస్థితుల్లో స్పందించేది ఎవరు?" అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. నిబంధనల ప్రకారం పెద్ద సంఖ్యలో విద్యార్థులు లేదా ఉద్యోగులను ఉంచే హాస్టల్స్‌కు స్థానిక పంచాయతీ లేదా మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్, అగ్నిమాపక శాఖ ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్, ఆరోగ్య శాఖ పరిశుభ్రత అనుమతులు, భవన నిర్మాణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. కొన్ని సందర్భాల్లో పోలీస్ వెరిఫికేషన్, లేబర్ డిపార్ట్మెంట్ నమోదు కూడా అవసరం అవుతుంది. కానీ అచ్చుతాపురంలో నడుస్తున్న అనేక హాస్టల్స్ ఇవేవీ లేకుండానే కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా పరిశ్రమల ప్రాంతాల్లో పనిచేసే మహిళా ఉద్యోగుల కోసం నడుస్తున్న హాస్టల్స్ పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది. ఒకే గదిలో అధిక సంఖ్యలో వారిని ఉంచడం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు లేకపోవడం, సీసీ కెమెరాలు లేకపోవడం, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో లేకపోవడం వంటి అంశాలు ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇక అధికారులు మాత్రం "ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటాం" అనే పరిమిత సమాధానాలతో సరిపెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రజల ప్రాణాలకు సంబంధం ఉన్న అంశంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఫైర్, పోలీస్, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. "హాస్టల్ పేరుతో వ్యాపారం చేస్తున్నవారికి నియంత్రణ లేకపోతే రేపు మరిన్ని ప్రాణాలు బలవుతాయి" అని స్థానిక ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ హాస్టల్స్ జాబితా విడుదల చేసి, అనుమతులు లేని వాటిని మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## యోగాసనాలతో మెరిసిన బుచ్చయ్యపేట..



**మండల వ్యాప్తంగా 'యోగ' ఘనం!**

బుచ్చయ్యపేట 21 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిప్యూటీ ఎంపీడీవోల నేతృత్వంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో యోగా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల యోగాసనాలు వేశారు.

**ఆరోగ్యానికి యోగా ప్రాణాధారం**

అధికారులు కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. నేటి ఒత్తిడితో కూడిన జీవన విధానంలో ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక ఉల్లాసం కోసం యోగాను నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంచేందుకు పంచాయతీ సిబ్బంది తీసుకున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.

**గ్రామాల్లో మిన్నంటిన ఉత్సాహం..**

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది, వీఆర్ఓలు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు ఈ యోగాసనాల ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. "యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం" అంటూ సిబ్బంది నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పంచాయతీ సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు ఉన్నతాధికారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి పెద్ద పీట

**18 మందికి 11 లక్షల 20వేల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ**

అనకాపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్య నారాయణ అన్నారు. అనకాపల్లి మండలం, కొత్తూరు, పిసినికాడ, సత్యనారాయణపురం, సంపతీపురం, వేట జంగాల పాలెం గ్రామాలలో ఆదివారం జరిగిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. అనకాపల్లి మండలానికి చెందిన 18మందికి 11లక్షల 20వేల రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. వారికీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు, గూగుల్ సంస్థ రాకుండా ఉండేందుకు జగన్ రెడ్డి అనేక కుట్రలు పన్నారని అయినప్పటికీ మంత్రి నారా లోకేష్ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారని అన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లదే అని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాశాఖలో మంచి సంస్కరణలు తీసుకువస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలుపారుస్తాం అని అన్నారు. టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ జనసేన బీజేపీ పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.



## యోగాలో న్యాయమూర్తులు

అనకాపల్లి జూన్ 21, ప్రభాతవార్త

అనకాపల్లి న్యాయస్థానంలో న్యాయ మూర్తులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. 10వ అదనపు జిల్లా జడ్జ్ నరేష్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు, అదనపు సివిల్ కోర్టు జడ్జి రామకృష్ణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ధర్మారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రమేష్ తదితరులు పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైనందిక బిజీ లైఫులో యోగ సాధనం చేస్తే ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్డాది వెంకటరావు, ఉపాధ్యక్షులు దివాకర్, లైబ్రరీ సెక్రటరీ మోహన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పడిన ప్రమాదంలో గాయపడిన యువతి మృతి

కసింకోట, జూన్ 21, ప్రభాతవార్త



ఆటో బోల్తా పడిన ప్రమాదంలో యువతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి సీఐ అల్లు స్వామి నాయుడు ఆదివారం తెలిపిన వివరాలు ఇవి. మునగపాక మండలం కుమారపురం గ్రామానికి చెందిన అగ్గాల కుమారి (20), వై.తుని గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కరణం అప్పారావు ఇద్దరూ కలిసి శనివారం మధ్యాహ్నం సొంత గ్రామానికి వెళుతుండగా మార్గ మధ్యలో ఉగ్గిన పాలెం జాతీయ రహదారిపై ఆటో స్టీరింగ్ లాక్ అవడంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కుమారి తీవ్రంగా గాయపడింది. సంఘటనను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అనకాపల్లి లో ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి కుమారి మృతి చెందిందని చెల్లి గ్రేసీ పోలీసులకు ఫిర్యాదు చేసింది అన్నారు. ఈ మేరకు ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. కాగా మృతురాలు స్టాఫ్ నర్స్‌గా శిక్షణ పొందుతున్నట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి అగ్గాల లక్ష్మి, సూరిబాబు తల్లిదండ్రులు ఉన్నారు.

## రాజయ్యపేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామంలోని తుఫాన్ బిల్డింగ్ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని యోగా ఆసనాలను అభ్యసించారు. యోగ శిక్షకుడు వెలిశెట్టి వీరభద్రరావు, యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర యువజన అధ్యక్షుడు వాసుపల్లి శివ, విశేష కృషి చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. పాల్గొన్న వారందరూ యోగాను తమ నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని సంకల్పించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, శిక్షకులు సహకరించిన ప్రతి ఒక్కరికీ పాల్గొన్న వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ యోగా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు టిడిపి సీనియర్ నాయకులు రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు, బొంది గుర్రన్న, మదద రాంబాబు, పిక్కి పైడితల్లి, వైఎస్ఆర్ పార్టీ నుండి మైలపల్లి సూరిబాబు, పిక్కి లోకనాదం, సూదుల రమణ, ఐటిడిపి నుండి మైలపల్లి ప్రసాద్, పిక్కి తాతాజీ, పిక్కి వీరబాబు, కారే పెంటయ్య, సర్వేర్ శివ, తండేలి అప్పలరాజు, వాసుపల్లి రాజు, వాసుపల్లి బంగారాజు, చొక్కా బంగార్రాజు, తదితరులు పాల్గొన్నారు.




## మండల పరిషత్‌లో యోగా దినోత్సవం

గొలుగొండ జూన్ 21, ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ట్రైనర్ రమణ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఉలబాల శ్రీనివాస్ రావుతో సహా మండల పరిషత్ సిబ్బంది యోగా కార్యక్రమం పాల్గొని యోగాసనాలు వేశారు. అలాగే జోగుం పేట హైస్కూల్లో యోగా దినోత్సవం సందర్భంగా గాదె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు యువతతో కలిసి యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతినిత్యం యోగాసనాలు ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక శ్రమ, ఒత్తిడులు తగ్గించుకొని మానసిక ప్రశాంతత పొందవచ్చు అన్నారు. శారీరక రోగాలతో బాధపడుతున్న వారు ప్రతి రోజు యోగాసనాల ద్వారా ఉపశమనం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డా.కె.శ్రీనివాస్, ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ రావు,రమణమూర్తి, మండల పరిషత్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చేపలు చనిపోవడంపై సమగ్రమైన విచారణ చేయాలి

**మత్స్యకారులను ఆదుకోవాలి : జనసేన అధినేత బుజ్జి డిమాండ్**



నక్కపల్లి రూరల్/ అడ్డురోడ్డు, ప్రభాతవార్త

మండలంలోని బోయపాడు గ్రామ సమీపంలో చేపలు మృతి చెందిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసి మత్స్యకారులకు న్యాయం చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గెద్దం బుజ్జి డిమాండ్ చేశారు. చేపలు చనిపోయి కొట్టుకొచ్చిన బోయపాడు సముద్ర తీరాన్ని పలువురు మత్స్యకారులతో కలిసి ఆదివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో చేపల మృతి చెందిన పరిస్థితులపై పూర్తిస్థాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు మత్స్యకారులు తమ సమస్యలను, ఎదుర్కొంటున్న ఇబ్బందులను బుజ్జికి వివరించారు. మత్స్యకారుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే చేపలు మృతి చెందిన పరిస్థితులు అధికారుల ద్వారా తెలుసుకున్నారని పూర్తిస్థాయిలో విచారణ చేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. హోంమంత్రి అనిత ఈ అంశంపై స్పందించి అధికారు లకు తగిన ఆదేశాలు జారీ చేశారని, మత్స్యకారులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చర్యలు చేపడుతున్నారని బుజ్జి తెలియజేశారు. జనసేన పార్టీ పరిశ్రమలకు వ్యతిరేకం కాదు పరిశ్రమలు ఉపాధి కల్పిస్తాయి, అభివృద్ధికి దోహదపడతాయి అని అన్నారు. పర్యావరణం, మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతినకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత, అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ రెండూ సమతుల్యంగా ముందుకు సాగాలని బుజ్జి చెప్పారు. బుజ్జి తోపాటు మత్స్యకారులను కలిసిన వారిలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగ సుధాకర్, రావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్, కార్యదర్శి గణపతి, ఉమా, గుర్రన్న, నూకరాజు, కోదండరాం, అమలకంట హరి, కొండబాబు, పిక్కిస్వామి పాల్గొన్నారు.

## యోగా గురువు రాంబాబుకు పురస్కారం

నక్కపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఆయుష్ విభాగం యోగా గురువు దవరసింగి రాంబాబు యోగాంధ్ర -2026లో చేసిన సేవలకు గాను ఉత్తమ యోగా గురువు పురస్కారంతో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, అనకా పల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సత్కరించారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం అనకాపల్లిలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో నక్కపల్లి మండలం యోగా గురువు రాంబాబు సేవలను ఆయుష్ నోడల్ అధికారిణి డాక్టర్ లావణ్య తదితరులు ప్రశంసించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాంబాబుకు ఉత్తమ యోగా గురువు పురస్కారాన్ని అందజేశారు.

## అర్హులైన మత్స్యకారులందరికీ మత్స్యకార భరోసా నిధులు మంజూరు చేయాలి

పాయకరావుపేట రూరల్, జూన్ 21, ప్రభాతవార్త



రాష్ట్రంలోని అర్హులైన మత్స్యకారులందరికీ "మత్స్యకార భరోసా" నిధులు మంజూరు చేయాలని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలోని కొర్లయ్యపేటలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అప్పలరాజు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు మత్స్యకార భరోసా పూర్తిస్థాయిలో మంజూరు చేయలేదని విమర్శించారు. అర్హులైన సుమారు 12 నుంచి 15 వేల మందికి మత్స్యకార భరోసా నిధులు మంజూరు కాలేదని వీరదరికీ తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. డీజిల్ రేట్లు పెరగడం వలన మత్స్యకారులకు వేటకి వెళ్లటానికి ఖర్చు భరించలేని పరిస్థితులు ఉన్నాయని తక్షణమే 9 రూపాయల సబ్సిడీని 20 రూపాయలకు పెంచాలన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో హార్బర్ నిర్మిస్తామని ఇచ్చిన హామీని హోం మంత్రి అనిత నిలబెట్టుకోవాలని అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ మత్స్యకార సంఘం స్టేట్ ట్రజరర్ ఫిరాది శ్రీను, పాయకరావుపేట మండల అధ్యక్షులు సూరాడ శ్రీను పాల్గొన్నారు.

## కనోస్సా స్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం

పాయకరావుపేట రూరల్, జూన్ 21, ప్రభాతవార్త



పట్టణంలోని కనోస్సా స్కూల్లో ఆదివారం యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు యోగాసనాలు వేశారు. యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సిస్టర్ థంకమ్ జాన్, ప్రిన్సిపల్ సిస్టర్ సంతాన థామస్, పిఇటిలు శ్రీను, లత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సింహాద్రి చెరువుకు పునర్జీవం.. 400 ఎకరాల ఆయకట్టుకు నీటి భరోసా



బుచ్చయ్య పేట జూన్ 21 ప్రభాతవార్త

మండలంలోని రాజాం గ్రామ సింహాద్రి చెరువును అభివృద్ధి చేసి, పూడిక తొలగింపు పనులను వెంటనే చేపట్టాలని స్థానిక ఆయకట్టు రైతులు ఆదివారం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చెరువు చైర్మన్ కంఠంరెడ్డి తాతారావు, స్థానిక ఎంపీటీసీ మరిసా పెదరమణ, టీడీపీ యువ నాయకుడు మరిసా నరేశ్, మాజీ ఎంపీటీసీ మరిసా సతీశ్, టీడీపీ గ్రామ కమిటీ, బూత్ స్థాయి అధ్యక్షులు గుండు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. రైతులు మాట్లాడుతూ, సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సింహాద్రి చెరువు ఎన్నో ఏళ్లుగా పూడిక, కలుపు మొక్కలతో నిండిపోయిందని తెలిపారు. ఈ చెరువు ద్వారా దాదాపు 400 ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే చెరువును లోతుగా తవ్వి పూడిక తొలగిస్తే అధికంగా నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రైతుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు వెంటనే స్పందించి, ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులతో మాట్లాడి చెరువులోని మట్టిని రైతుల పొలాలకు తరలించే ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువు అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి రైతులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

పాడేరు,జూన్21,ప్రభాతవార్త



పాడేరు గిరిజన ఆరాధ్య దైవం మన్యం వెలవెలుపు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్ పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వారి అన్న ప్రసాదం భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్ పర్సన్ పంజంగికాంతమ్మ మాజీ జెడ్పిటిసి రొబ్బ ఉషారాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 1/70 చట్టం కేసుతో చావో-రేవో తేల్చుకుంటాం..

### ఏపీ ఆదివాసి జెఎసి జిల్లా చైర్మన్ రామారావు దొర

పాడేరు,జూన్21,ప్రభాతవార్త



1/70 భూ బదలాయింపు నిషేద చట్టం రద్దుకు సుప్రీం కోర్టులో గిరిజనేతరులు వేసిన కేసు ఉభయ తెలుగు రాష్ట్రాల ఆదివాసుల మనుగడకు తీవ్రమైన ముప్పు కలుగనుందని, ఈ కేసులో న్యాయ పోరాటంతో పాటు, ప్రజా ఉద్యమంతో ఎదుర్కొంటామని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి జిల్లా చైర్మన్ రామారావు దొర తెలిపారు. ఈ మధ్యకాలంలో ఆదివాసి హక్కులపై దాడులు పెరిగిపోయిందని, 1/70 చట్టం రద్దుకు సుప్రీం కోర్టు కేసులో తెలంగాణాలోని భద్రాద్రి కొత్తగూడెం, భద్రాచలం, ఆంధ్రలోని ఏలూరు ఏజెన్సి ప్రాంతాల్లో వందలాది ఎకరాలు భూములను ఆక్రమించుకున్న భూ స్వాములు, రాజకీయ నాయకులు చేస్తున్న కుట్రలో భాగమనన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఆదివాసులు సుప్రీం కోర్టు కేసును ఎదుర్కోవడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జివో నంబర్ 3పై కేసులో ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే ఓడిపోయామని, 1/70 చట్టం కేసు విషయంలో అలా జరగడానికి వీలులేదని రామారావు దొర హేచ్చరించారు.జివో నంబర్ 3 రద్దు చేయించి ఏజెన్సీ ప్రాంత ఆదివాసులకు ఉద్యోగాలు లేకుండా చేసారని, జిల్లాల పునర్విభజన పేరిట ఏజెన్సి సరిహద్దులను మార్చేసారన్నారు. కొత్తగా తెచ్చిన జోనల్/మల్టిజోన్లతో ఆదివాసి యువతకు శాశ్వతంగా ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసారని జిల్లా చైర్మన్ రామారావు దొర, మండిపడ్డారు.ఇప్పుడు 1/70 చట్టాన్ని రద్దు చేయించి ఆదివాసీల అస్తిత్వన్ని దెబ్బతియాలని కుట్రపన్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆదివాసులు "ఎవరికీ వారే ఉంటే తమ భూములు కోల్పోయి ఒకరి కాళ్ళ కింద మట్టి"లా బ్రకాల్సి వస్తుందని, "అందరం ఒక్కటిగా ఉండి 1/70 చట్టాన్ని కాపాడుకుని వారి తల మీద నిప్పు"లా బ్రతకడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జివో నంబర్ 3 విషయంలో ఆదివాసులు వేసిన రివ్యూపిటిషన్లు పూర్తిగా పరిశీలించి ఉంటే మాకు అన్యాయం జరిగేదేకాదని, ఈ కేసు విషయాలో అలా జరగడానికి వీలు లేదని, ఇంప్లిడ్ పిటిషన్లు వేయడంతో పాటు దీర్ఘాకలంగా ఉద్యమానికి సిద్ధం కావాలని రామారావు దొర పిలుపునిచ్చారు. భారత దేశంలో రాజ్యాంగమే అత్యున్నతమైనదని, బోడిగుండుకి - మొకాళ్ళకి ముడిపెట్టే చందంగా షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసులకు రాజ్యాంగం ఐదు, ఆరు షెడ్యూల్స్ ద్వారా కల్పించిన ప్రత్యేక హక్కులు, ఆర్టికల్ 19 ప్రాధమిక హక్కులకు విగాతం చేస్తున్న వాదనలో నిజం లేదన్నారు. రెంటికి వైరుద్యం ఉంటే, డాక్టర్ బాబురజేంద్ర ప్రసాద్ అద్యక్షతన రాజ్యాంగ పరిషత్ ఆమోదించి ఉండేదే కాదన్నారు. ఐదు, ఆరు షెడ్యూల్డ్ కేవలం రాజ్యాంగం రాసిన తరువాత చేసిన ప్రత్యేక నియమం కాదని, మద్రాసు ప్రెసిడెన్సిలో గంజాం మరియు విశాఖపట్నం చట్టం, 1839 లో బ్రిటిష ప్రభుత్వం మొదటిసారి ఆదిమజాతుల సంక్షేమం, రక్షణ దృష్ట్యా ప్రత్యేక పరిపాలన కిందకు తెచ్చిందన్నారు. ఆ తరువాత తెచ్చిన షెడ్యూల్ డిస్ట్రిక్ట్ ఆక్ట్, 1874 మొదలు 1978 లో చేసిన సవరణలు వరకు ఎజెన్సిలో నాన్ ట్రైబల్స్ కు భూమి బదిలి నియంత్రించడానికి చేసినవేనని, ఎజెన్సిలో నాన్ ట్రైబల్స్ కబ్జాలో ఉన్న లక్షలాది ఎకరాలు భూమి ఎలా వచ్చిందని రామారావు దొర ప్రశ్నించారు. కారం తమ్మన్న దొర చేసిన లాగరాయి తిరుగుబాటు (కోయ తిరుగుబాటు) కారణంగా మద్రాసు రాష్ట్రంలో బ్రిటిష ప్రభుత్వం ఉత్తర కోస్తాంధ్ర జిల్లాల్లో ఏజెన్సి ప్రాంతంలో భూమి బదలాయింపు, వడ్డీ వ్యాపారాన్ని నియంత్రించడానికి 1917 ఆగస్టు 14న "ఏజెన్సీ ట్రాక్ట్ ఇంటరెస్ట్ అండ్ ల్యాండ్ ట్రాన్సుర్ ఆక్ట్"ను తిసుకోచ్చిందన్నారు. దీనికి సవరణ చట్టంగా 1959లో "ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ భూమి బదలాయింపు నియంత్రణ చట్టం"తో ఆదివాసుల నుండి నాన్ ట్రైబల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లోను భూమి బదలాయింపు జరగడానికి వీలులేదని కఠిన నిబందనలు చేసిందన్నారు. అలాగే ఎజెన్సిలో అప్పటివకు కలెక్టర్ (ఏజెంట్ టు ది గవర్నమెంట్) అనుమతితో జరిగే భూ బదలాయింపులు కూడా రద్దు చేసారన్నారని, అలాంటప్పుడు ఎజెన్సిలో వారికి చట్టప్రకారం భూమి ఎలా? వచ్చిందని ప్రశ్నించారు. 1970 కు ముందు ఎజెన్సికి వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ కు కూడా భూమి ఉండే అవకాశమే లేదని, ఆదివాసులను మనసింగా దెబ్బతీయడానికి చేస్తూ కుటిల ప్రచారమని, ఆదివాసులు మోసపోవద్దని సూచించారు. 1970లో, 1959 నాటి చట్టాన్ని సవరించి, రెగ్యులేషన్ 1/70 ని తీసుకువచ్చారని, రెగ్యులేషన్ 1/70 లో ఇక మీదట షెడ్యూల్డ్ ప్రాంతాలలో ట్రైబల్ కు -- నాన్ ట్రైబల్ కు మద్య జరిగే బదలాయింపులు మాత్రమే కాదు, నాన్ ట్రైబల్ కు -- నాన్ ట్రైబల్ కు మద్య జరిగే బదలాయింపులు కూడా చెల్లవని ఈ రెండు బలమైన నిబంధనలు తిసువచ్చారు. అప్పటివరకు షెడ్యూల్ ప్రాంతాలలో చట్టబద్ధంగా భూమి కలిగి ఉంటే ఆ భూమిని ఆదివాసి లేదా ఆదివాసి సహకార సంఘాలకు మాత్రమే అమ్ముకునే అవకాశం ఈ సవరణ చట్టం కల్పించిందని, ఆ భూమిని తాము అక్రమంగా సంపాదించుకోలేదని తామే రుజువు (బర్డెన్ ఆఫ్ ప్రూఫ్) చేసుకోవాలని షరతు విదించింది. అలాగే నాన్ ట్రైబల్స్ చట్టబద్ధంగా పొందినట్టుగా నిరుపించుకునే వరకు కూడా, అది ఆదివాసిల భూమిగానే పరిగనించబడుతుందని చట్టంలో స్పష్టం చేసారు. 1978లో చేసిన సవరణల ప్రకారం, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేసే అవకాశం కల్పించబడిందని, అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం, 1989 ద్వారా కూడా కేసులు పెట్టవచ్చన్నారు. దాదాపు 200 ఏళ్ల క్రితం నుండి ప్రత్యేక నియంత్రణలో ఉన్న ఏజెన్సి ప్రాంతంలో నాన్ ట్రైబల్స్ కు భూ హక్కులు నిరాకరించినప్పటికీ, చట్ట విరుద్దంగా అక్రమించున్న భూములు క్రమబద్ధించుకోవాదానికి తమకు అనుకూల స్వరిస్తితులు వచ్చినప్పుడల్లా దాడులు ముమ్మరం చేస్తున్నారన్నారు. జల్, జంగల్, జమీన్ నినాదంతో చావో -- రేవో తేల్చుకోడానికే "ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి సిద్దంగా ఉందని తెలిపారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

పాడేరు,జూన్21,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహిం చారు. "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి: జూన్ 21 తేదీన 12వ అంతర్జాతీయ యోగా థీమ్ రోజుల ముమ్మర ప్రచార కార్యాచరణ ప్రణాళిక, జిల్లా మండల గ్రామస్థాయి కమిటీలు మరియు బహుళ విభాగాత్మక కార్యచరణ మార్గదర్శకాల గురించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జూన్ 21న అమరావతి ముఖ్య వేదికగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనుంది. క్షేత్రస్థాయిలో యోగపై అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యము, రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు వార్డులు మండలాలు, జిల్లా కేంద్రాలలో జరిగే ఈ సామూహిక యోగ సెక్షన్ లో సుమారు కోటి మంది ప్రజలు పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేశారు. యోగాసనాలు తరచూ వేయడం వలన, ఏకాగ్రత మానసికమైనటువంటి ఉల్లాసముతో రోజంతా ఉంటామని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. యోగాంధ్ర 2026 ఛాంపియన్ యాక్షన్ ప్లాన్‌తో పాటు సమగ్ర కార్యాచరణ మార్గదర్శకాలను ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, బోధ నేతల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విమర్శించడానికి కూడా ఒక స్థాయి కావాలి...!

### గిరిజనేతరులతో కుమ్మక్కై భూములు అమ్మలేదా?- పాటి శేఖర్ పై రత్నంపేట గ్రామస్తులు ఆగ్రహం

కొయ్యూరు, జూన్ 21, ప్రభాతవార్త



గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో గిరిజనేతరులకు అండగా నిలిచిన మాజీ సర్పంచ్ పాటి నూక రత్నం, తనయుడు పాటి శేఖర్ కి పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని విమర్శించే అర్హత లేదని రత్నంపేట మాజీ సర్పంచ్ శంకర్రావు, తదితర గ్రామస్తులు మూకుమ్మడిగా ఖండించారు. మండలంలోని రత్నంపేట గ్రామంలో 2021-22 సంవత్సరంలో ఎల్ టి ఆర్ కేసులో ఉన్న సర్వే నెంబర్ 11/1 భూములను కాపాడేందుకు ఆదివాసి మండల అధ్యక్షుడు పాడి లోవరాజు అప్పటి పీసా కమిటీ అధ్యక్షులు గ్రామస్తులు ఎల్ టి ఆర్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో దానికి కొమ్ము కాసిన పాటి శేఖర్ ఎంపీ ఎమ్మెల్యేలు అండదండలు చూసుకొని గిరిజినేతరులకు కొమ్ము కాసిన వ్యక్తి 1/70 యాక్ట్ గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదన్నారు. 1994లో అప్పటి టిడిపి ప్రభుత్వం నిరుపేద గిరిజనులు నాలుగు ఎకరాల భూమిని అప్పగిస్తే అందులో ఒక ఎకరం ఇల్లు కట్టుకోవడానికి మిగిలిన మూడు ఎకరాల భూమిని పాటి నూకరత్నం, పాటి శేఖర్ గిరిజనేతరులతో కుమ్మక్కై ఒక్క సెంటు 70 వేల రూపాయల చొప్పున అమ్ముకోవడం జరిగిందన్నారు. ఇంతటి ఘనకీర్తి గల వ్యక్తులు నిస్వార్థ సేవలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిపై ఆరోపణలు చేయడం 1/70 యాక్ట్ క్ట్ గురించి మాట్లాడే అర్హత వారికి లేదని గ్రామస్తులు ముక్తకంఠంతో ఖండించారు.

## తహశీల్దార్‌గా శంకరరావు



డుంబ్రిగుడ, జూన్ 21, ప్రభాతవార్త

డుంబ్రిగుడ మండల తహసీల్దార్గా కోట శంకరరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లా వ్యాప్తంగా జరిగిన బదిలీల ప్రక్రియలో భాగంగా తహశీల్దార్‌గా ఆయన బాధ్యతలు తీసు కున్నారు. రెవెన్యూ సమస్యల పట్ల అంకితభావంతో విధులు చేపట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గిరిజన చట్టాల పరి రక్షణకు తోడ్పాటునందించి గిరిజనులకు సేవ చేయడమే లక్ష్యంగా సిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేస్తానని ఆయన తెలిపారు. ఆర్ఐ రాము, సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

డుంబ్రిగుడ, జూన్ 21, ప్రభాతవార్త



యోగాతో సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉండడానికి దోహదపడుతుందని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి విశ్వనాథ్ ఆధ్వర్యాన యోగాంధ్ర కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం నిర్వహించారు. ఆయూష్ విభాగం వైద్యాధికారి విజయభాస్కర్ యోగాతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరిస్తూ యోగాసనాలను చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, యువత పాల్గొన్నారు.

## యోగా డే కోసం పాడేరు ఐటీడీఏ నిధులు ఎంత కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలి

### వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య డిమాండ్

అరకులోయ, జూన్ 21, ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవం పేరుతో అరకు మాడగడ వ్యూ పాయింట్ వద్ద నిర్వహించిన యోగాంధ్రాకు పాడేరు ఐటీడీఏ నిధులను ఎంత కేటాయించారో కూటమి ప్రభుత్వం వెంటనే బహిర్గతం చేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రేగం చాణక్య మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్రం ఇచ్చే పాడేరు ఐటీడీఏ నిధులను యోగా ఈవెంట్లకు, ప్రచార ఆర్భాటాలకు మళ్లించడం దారుణం అని అన్నారు. అరకు, పాడేరు ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, వైద్యం, విద్య లేక ప్రజలు అల్లాడుతుంటే వారి సొమ్మును ఈవెంట్ల పేరుతో ఖర్చు చేయడం ఏమిటి? అని ప్రశ్నించారు. జగనన్న హయాంలో పాడేరు ఐటీడీఏ నిధులతో గిరిజన ప్రాంతంలో రోడ్లు, ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు వచ్చాయని అన్నారు. ప్రతి పైసా ఆదివాసీల సంక్షేమానికే ఖర్చు చేశారని చెప్పారు. కానీ నేడు చంద్రబాబు ప్రభుత్వం ఆ నిధులను యోగా డే పేరుతో దుర్వినియోగం చేస్తోంది అని ఆరోపించారు. యోగా డే నిర్వహణ కు పాడేరు ఐటీడీఏ నుంచి ఎన్ని కోట్లు మళ్లించారు..? ఏ జీవో ద్వారా నిధులు విడుదల చేశారు.? ఆ లెక్కలు వెంటనే బయట పెట్టాలి అని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిని పట్టించుకోకుండా వారి నిధులతో ఈవెంట్ మేనేజ్‌మెంట్ చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పాడేరు ఐటీడీఏ పరిధిలో యువజన విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లివైసీపీ డుంబ్రిగూడ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పరశురాం, వైసీపీ అరకు వ్యాలీ మండలం ఎస్టి సెల్ అధ్యక్షుడు పాంగి నగేష్, అరమ గ్రామపంచాయతీ సెగ్మెంట్ ఎంపీటీసీ తాంగుల తుమ్మాద్, అరమ గ్రామపంచాయతీ సెగ్మెంట్ మాజీ ఎంపీటీసీ తాంగుల రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న గుడి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పిఓపి వినతి

డుంబ్రిగూడ,జూన్ 21 ప్రభాతవార్త



పర్యాటక కేంద్రం చాపు రాయ్ లోఅసంపూర్తిగా ఉన్న గుడి నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని పాడేరు ఐటిడిపిఓ ఆదిత్య వర్మకు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి.సుబ్బారావు వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాపురాయి నిర్వహణ ఐటీడీఏ బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి గతంలోని ఐటిడిఏ గుడి నిర్మాణ బాధ్యతలు చేపట్టిందన్నారు. అయితే గతంలో కేటాయించిన నిధులు సరిపోక గుడి నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని ఆయన పిఓకు తెలిపారు. ఫలితంగా గుడి నిర్మాణ పనులు నిధులు లేక అసంపూర్తిగా మిగిలిపోయిందన్నారు. గుడి నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపి నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పిఓకు కోరారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కే. ధనేరావు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కాకినాడ టీడీపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాన్



పాడేరు,జూన్21,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాన్ తన స్నేహితులతో కలిసి అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. జిల్లా అధ్యక్షులు ఖాన్ వారి స్నేహితులు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి..

### గిరిజన ప్రాంతంలో రక్తం కొరత అనే మాట వినపడకూడదు - ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర -రక్తదాన కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర -రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన చైర్పర్సన్ జల్లుపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు జూన్ 21, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ బాధ్యతగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా కావాలని భవిష్యత్తులో గిరిజన ప్రాంతంలో రక్తం దొరక్క ప్రాణాలు కోల్పోయారన్న మాట వినిపించకూడదని ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పిలుపునిచ్చారు. రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని ముంచంగిపుట్టు ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ఆమె స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రక్తం దొరకక అనేక మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలతో స్వయంగా చూశానన్నారు. రక్తదానంపై అవగాహన లేక ఈ సమస్య ఉత్పన్నమైందని భవిష్యత్తులో ఇటువంటి మాట వినిపించకూడదన్నారు. రక్తదానంపై గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చైతన్యం తీసుకురావాలన్నారు. ముఖ్యంగా సికిల్ సెల్ అనేమియాతో బాధపడుతున్న వారి సంఖ్య అధికంగా ఉందని వారికి నిరంతరం రక్తమార్పిడి అవసరమని తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఆ సమస్యతో బాధపడుతున్న వారి కోసమైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రక్తదానంపై అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఈరోజు భారీ సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రక్తదానంపై పార్టీ శ్రేణులలో ఏర్పడిన ఈ అవగాహన ప్రజల్లో కూడా తీసుకొచ్చేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమించాలన్నారు. ఇంత భారీ ఎత్తున రక్తదాన శిబిరానికి పార్టీ నాయకులు వస్తారని ఊహించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, జోలపుట్టు ఎంపీటీసీ కమల, పెదపాడు ఎంపిటిసి గణపతి, బరడ ఎంపిటిసి నబ్బో , లక్ష్మీపురం ఎంపీటీసీ సాధురామ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వివిధ పంచాయతీల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు, ప్రజలు , యోగ ప్రేమికులు, అధికారులు పాల్గొన్నారు.




## తౌడు బస్తాల మాటున ఆంధ్ర నుండి ఒడిస్సా కు అక్రమ గంజాయి తరలింపు

### పక్కా సమాచారంతో మాటువేసి పట్టుకున్న నార్కోటెక్ కంట్రోల్ బ్యూరో టాస్క్ ఫోర్స్ పోలీసులు -1125 కేజీల గంజాయి పట్టివేత -ముగ్గురు గంజాయి స్మగ్లర్ల అరెస్ట్ -గంజాయి అక్రమ రవాణాకు వినియోగించిన బొలెరో పికప్ సీజ్ -పట్టుబడ్డ గంజాయి విలువ 5 కోట్ల 60 లక్షలు

ముంచంగిపుట్టు,జూన్ 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఆంధ్ర నుండి ఒడిస్సాకు బొలెరో పికప్ వాహనంలో తౌడు బస్తాలమాటున అక్రమంగా భారీగా తరలిస్తున్న అక్రమ గంజాయిని పక్కా సమాచారంతో విశాఖ నార్కోటెక్ కంట్రోల్ బ్యూరో టాస్క్ ఫోర్స్ పోలీసులు మాట్టు వేసి పట్టుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లో గల బూసిపుట్టు పరిసర ప్రాంతాల నుండి ఆంధ్ర మీదుగా ఒడిస్సా జైపూర్ ప్రాంతానికి అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు విశాఖలోని నార్కోటెక్ కంట్రోల్ బ్యూరో టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఒక్క సమాచారం అందడంతో టాస్క్ ఫోర్స్ పోలీస్ బృందం శనివారం అర్ధరాత్రి నుండి బూసిపుట్టు నుండి ముంచంగి పుట్టు వచ్చే మార్గంలో మాటు వేశారు. ఆదివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఆ రహదారి గుండా ఏపీ 39 డబ్ల్యు ఎం 0105 నెంబర్ గల మ్యాక్స్ పికప్ బొలెరో వాహనం రావడానికి గమనించి ఎన్ సి బి టాస్కోర్స్ పోలీసులు వాహనాన్ని ఆపి తనిఖీ నిర్వహించగా వాహనంలో తౌడు బస్తాల కింద అక్రమ గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. వెంటనే బొలెరో వాహనంతో పాటు అక్రమ గంజాయి రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను బొలెరో వాహనాన్ని వెంటనే ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్కు తరలించారు. పట్టుకున్న గంజాయి స్మగ్లర్లను విచారించగా గంజాయిని ఒడిస్సా కు తరలిస్తున్నట్లు తేలింది. అయితే అక్రమ గంజాయి తరలిస్తున్న వారు అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం వనుగుమ్మ పంచాయతీ పనస గ్రామానికి చెందిన వంతాల. గోపాల్, కిల్లో. అనంతరామ్, ఒడిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా గోవిందపల్లి గ్రామానికి చెందిన పురుషోత్తంఖారలుగా గుర్తించారు. భారీగా అక్రమ గంజాయి రవాణాకు పాల్పడుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి వారిని రిమాండ్ కు తరలించారు. అక్రమంగా తరలిస్తున్న 1125 కేజీల గంజాయిని, అక్రమ రవాణాకు ఉపయోగించిన బొలోరో పికప్ వాహనాన్ని సీజ్ చేసారు. పట్టుకున్న గంజాయిని తూకం వేయగా 5 కేజీల చొప్పున 201 ప్యాకెట్లు, 10 కేజీల చొప్పున 12 ప్యాకెట్లు ఉన్నాయి. పట్టుబడిన గంజాయి మొత్తం 1125 కేజీలు ఉందని పట్టుబడిన గంజాయి మొత్తం అంతర్రాష్ట్ర మార్కెట్లో సుమారు ఐదు కోట్ల 60 లక్షల రూపాయల వరకు ఉంటుందని ఒడిస్సా రాష్ట్రం చిత్రకొండ బ్లాక్ జనతా బై గ్రామం నుండి ఆంధ్ర మీదుగా ఒడిస్సా రాష్ట్రం కొరాపుట్ జిల్లా జైపూర్ సమీపంలోని భరణిపుట్టు గ్రామానికి చెందిన బి. కుమార్ అనే గంజాయి స్మగ్లర్ కు చేర వేస్తున్నట్లు విచారణలో తెలిసిందని విశాఖపట్నం జోనల్ యూనిట్ నార్కోటెక్ కంట్రోల్ బ్యూరో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కె. కిరణ్ బాబు తెలిపారు. ఎవరైనా గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే ఎన్ డి పి ఎస్ కేసులతోపాటు ఆస్తులను సైతం జప్తు చేయడం జరుగుతుందని, ఎక్కువ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని కనుక ప్రతి ఒక్కరూ గంజాయి అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని గంజాయి స్మగ్లర్ల ఉచ్చులో పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎన్ సీబీ ఇన్స్పెక్టర్ కె. కిరణ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు ఎస్సై పి నాని, ఏఎస్ఐ లక్ష్మణరావు ఎన్ బీ టాస్క్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం, ఆనందం

### ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు జూన్ 21, ((ప్రభాతవార్త



నేటి ఉరుకులు పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడిని దూరం చేసి శరీరాన్ని దృఢంగా ఉంచే ఒక అద్భుత సాధనం యోగ అని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు క్రీడా మైదానంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర హాజరయ్యారు. 108 సూర్య నమస్కారాలతో కూడిన ఆసనాలు వేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. యోగ కేవలం ఒక వ్యాయామం మాత్రమే కాదని అది మన మనసును, శరీరాన్ని ప్రకృతితో అనుసంధానం చేయు ఒక జీవన విధానం అన్నారు. యోగ అనేది మనల్ని మనం మార్చుకోవడానికి చేసే కొత్త ప్రయాణంగా అభివర్ణించారు. మనల్ని మనం తెలుసుకోవడానికి చేసే అంతర్గత ప్రయాణం అని శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత, ఆత్మకు నిశ్శబ్దం ప్రసాదించే ఏకైక ఔషధం యోగాసనం అన్నారు. యోగ అన్ని మతాల కంటే పురాతనమైనదని మతం అనే ఆలోచన మనిషి మనసులో లేక ముందే యోగ అనేది మన జీవన విధానంలో ఒక భాగం అయి ఉండేది అన్నారు. మనమే దానికి దూరంగా ఉండటం వల్ల వివిధ వ్యాధులకు గురై మన ఆయుష్ ను తగ్గించుకుంటున్నామన్నారు. ఒకరకంగా మనం చేసే అన్ని సాధనాలు ఉద్దేశము మీ శక్తి , ఎరుక, అస్తిత్వాలను పెంచడమేనని తెలిపారు. గతాన్ని మనం మార్చలేము... కానీ దాన్ని దూరం చేసే సంప్రదాయ పరిష్కార మార్గం యోగా అన్నారు. యోగ సరిగ్గా చేస్తే ప్రతి ఆసనం ఒక శక్తి ప్రక్రియననే తెలిపారు. యోగ అంటే మన ప్రాధాన్యతలు శరీరం మనసు బాగా భావోద్వేగాల నుండి జీవం దిశగా మార్చడం బ్రహ్మల నుంచి వాస్తవానికి మారడం అని ఆమె పేర్కొన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, జోలపుట్టు ఎంపీటీసీ కమల, పెదపాడు ఎంపిటిసి గణపతి, బరడ ఎంపిటిసి నబ్బో, లక్ష్మీపురం ఎంపీటీసీ సాధురామ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వివిధ పంచాయతీల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు, ప్రజలు, యోగ ప్రేమికులు, అధికారులు పాల్గొన్నారు.

### పచ్చని సోయగలు, చల్లటి వాతావరణం నడుమ

## అరకులో యోగా ముగింపు వేడుకలు

అరకు రూరల్, జూన్ 21, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా అరకు లోయ కేంద్రమైన చుట్టూ కొండలు, పచ్చని చెట్ల నడుమ, పులకరించే వాతావరణం, ఆహ్లాదాన్ని అందించే ప్రకృతి అరకు లోయ అందాల మధ్య రవ్వలగూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం ఉదయం అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కొరకు యోగా అనే ఇతివృత్తంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్షేత్ర స్థాయి వేడుకలలో జిల్లా కలెక్టర్ నిషాంతి. టి,జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ యోగ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని పిలుపునిచ్చారు. మారుతున్న జీవనశైలి, ఒత్తిళ్లతో కూడిన నేటి కాలంలో శారీరక దృఢత్వానికి మానసిక ప్రశాంతతకు యోగా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలను దూరం చేస్తూ చురుగ్గా ఉండేందుకు యోగా ఒక అద్భుతమైన మార్గమని వివరించారు. జిల్లాలో యోగా ప్రాముఖ్యతను మరింత విస్తృతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. పిల్లల ఆనందోత్సాన్ని పెంపొందించడానికి వారి మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు ప్రతి శనివారం ఏ ఎస్ ఆర్ ఆనందం అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, డిఆర్ఓ ఎం వి ఎస్ లోకేశ్వరరావు,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్, అరకు ఇంచార్జ్ సియ్యరి దొన్నుదొర, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, బిజెపి ఇన్చార్జ్ శాంతకుమారి, జనసేన ఇన్చార్జి చిరంజీవి, మరియు జిల్లా అధికారులు, యోగా శిక్షకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### నర్సీపట్నం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాలలో



## ఘనంగా యోగా దినోత్సవం కార్యక్రమం

నర్సీపట్నం,జూన్ 21,ప్రభాతవార్త

సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా చేద్దాం.. ఆరోగ్యంగా ఉందామని నర్సీపట్నం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సాయి అన్నారు. ఆదివారం ఆమె ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు, యువతీ పాఠకులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా పి.డీ సాయి మాట్లాడుతూ ప్రతీ రోజు యోగా చేయడం వలన మనం చురుకుగా, ప్రశాంతంగా ఉండవచ్చునని చెప్పారు. అనంతరం విద్యార్థినులు చేత ఆసనాలు వేయిస్తూ అవి ఏవిధంగా చేయాలి. ఒక్కొక్క ఆసనం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, పి.ఇ.టి మరియు బాలికలతో పాటుగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పేట పట్టణంలో ఎస్ఐఆర్ కార్యక్రమం

పాయకరావుపేట, జూన్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఈరోజు పాయకరావుపేట పట్టణ పరిధిలో 73వ బూత్ లో పట్టణ పార్టీ అధ్యక్షుడు యళ్ళ వరహాల బాబు, గుటూరు శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేసే అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు, చవితినపండు, కామ నాని తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వరల్డ్ యోగ డే

నక్కపల్లి, జూన్ 21 ప్రభాతవార్త

యోగాంధ్ర 2026 కార్యక్రమాలు నక్కపల్లి మండలంలో ఈ సంవత్సరం ఘనంగా జరిగాయి. 15 రోజులపాటు మండల వ్యాప్తంగా అనేకమందికి ప్రోటోకాల్ యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. ఆదివారం ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చలపతిరావు ఏవో సీతారామరాజు ఆధ్వర్యంలో యోగా డే కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా నియోజకవర్గంలో టీడీపీ కన్వీనర్ వెంకటేష్ హాజరయ్యారు. వేంపాడ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కే రఘు, యోగ టీచర్ డీఎన్వీ సాయి.. ఆధ్వర్యంలో యోగాసనాలు పలువురు ఉద్యోగులు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## చేపలు చనిపోవడానికి కారణమైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### వైకాపా రాష్ట్ర కార్యదర్శి వీసం

(నక్కపల్లి,ప్రభాతవార్త)



మండలంలోని బోయపాడు సముద్రతీరంలో చేపలు చనిపోయి ఒడ్డుకు చేరిన సంఘటనపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుని మత్స్యకారులను ఆదుకోవాలని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. మత్స్యకారులతో కలిసి చనిపోయిన చేపల ప్రదేశాన్ని ఆదివారం ఉదయం పరిశీలించారు. తీరానికి చనిపోయిన చేపలు కొట్టుకొచ్చిన పరిస్థితులు ఏ విధంగా ఎందుకు జరిగాయి అనే విషయంపై పలువురు మత్స్యకారులు తెలియజేశారు. ఈ మేరకు రామకృష్ణ పరిస్థితులు తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ తీర ప్రాంతంలోని దక్కన్ క్రిమికల్స్ తో పాటు హెటిరో , అరవిండ్, దివిస్ వంటి ఎన్నో రసాయన కంపెనీలు ఉన్నాయని , ఆ కంపెనీల యాజమాన్యాల నిర్లక్ష్యమా లేక ఏ విధంగా ఇటువంటి సంఘటనలు ఎదురవుతున్నాయి అనే దానిపై పూర్తిస్థాయిలో ప్రభుత్వం విచారణ చేపట్టి చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ రసాయన పరిశ్రమల కారణంగా మత్స్యకారులకు పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లుతుందని, మత్స్య సంపద కూడా పూర్తిగా అంతరించిపోతుందని, ఈ పరిశ్రమల కాలుష్యం కారణంగా చేపలకు మార్కెట్లకి తీసుకెళ్తే ఎవరు కూడా కొనడం లేదని ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు పూర్తిస్థాయిలో ఎందుకు ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి అనే దానిపై పరిశోధన చేయాలని కోరారు. ఇదే సందర్భంలో తీర ప్రాంతానికి పరిస్థితులను పరిశీలించడానికి వచ్చిన మత్స్యశాఖ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో రామకృష్ణ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పరిశోధన చేసి ఇటువంటి సంఘటన ఎందుకు జరుగుతున్నాయి అనేది మత్స్యకారులకు తెలియజేయాలని కోరారు.ఆయనతోపాటు జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్ల గోవింద, మత్స్యకార నాయకులు ఎరిపల్లి నగేష్, మైలపల్లి అప్పలరాజు, పిక్కి తాతయ్యలు, నూకరాజు, బంగారమ్మ పేటకు చెందిన కొవ్వూరిరమణ తోపాటు పలువురు మత్స్యకార నాయకులు ఉన్నారు.






## హెల్మెట్ ధారణ..... యావత్ కుటుంబానికే రక్షణ .!

### వాహనదారులతో మంప ఎస్ఐ సీదరి శ్రీనివాస్

కొయ్యూరు,జూన్ 21, ప్రభాతవార్త




వాహనదారులకు హెల్మెట్ తలకు మాత్రమే రక్షణ కాదని కుటుంబ భవిష్యత్తుకు రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని మంప ఎస్సై సీదరి శ్రీనివాస్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ వాహనదారులు రక్షణ ధ్యేయంగా మంప పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మంప ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ-- వాహనదారులు ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పిలుపునిచ్చారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండే వ్యక్తులు వాహనాలపై ప్రయాణించే వారు తమ ఇళ్లకు సక్రమంగా చేరుకోవాలని కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తలకు తగిలే చిన్న గాయం కూడా ప్రాణాంతకంగా మారుతుందని దీంతో కుటుంబ సభ్యులు రోడ్డున పడే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. హెల్మెట్ ధరించడంతో మిమ్మల్ని మీరు కాపాడుకోవడమే కాకుండా కుటుంబ సభ్యుల భవిష్యత్తును సురక్షితం చేయడమేనని తెలిపారు. ముఖ్యంగా ఐఎస్ఐ ముద్రగలిగిన హెల్మెట్లు ధరించాలని, నాణ్యతలేని వాటిని ఉపయోగిస్తే ఆశించిన రక్షణ ఇవ్వదని తెలిపారు. హెల్మెట్ ధరించినప్పుడు తప్పనిసరిగా బెల్టు కూడా పెట్టుకోవాలని సూచించారు. ఇకపై మంప పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ లేకుండా ప్రయాణాలు కొనసాగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అలాగే భారీ జరిమానాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేందుకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం పోలీసుల కోసం కాదని వాహనదారుల ప్రాణాల కోసం అని తెలిపారు. బైకు స్టార్ట్ చేసే ముందే హెల్మెట్ పెట్టుకోవడం చేసుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా మారి ప్రమాదరహిత సమాజానికి సహకరించాలని ఎస్సై శ్రీనివాస్ వాహనదారులను కోరారు.

## యోగా దినచర్యలో భాగం కావాలి

### విద్యార్థులతో యోగాసనాలు చేయించిన సిహెచ్ ఎస్ పిడీ అంబటి నూకరాజు

కొయ్యూరు,జూన్ 21, ప్రభాతవార్త




కొయ్యూరు గిరిజన సంక్షేమ పాఠశాల బాయ్స్ -1 లో అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో వివిధ యోగాసనాలు ఫిజికల్ డైరెక్టర్ అంబటి నూకరాజు యోగా ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు యోగాసనాలు ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు. అలాగే రత్నంపేట లో బిజెపి గిరిజన మోర్చా జిల్లా నాయకులు అరిమెల రాజు గ్రామంలో యోగా కార్యక్రమం నిర్వహించి, యోగ చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు.

## తీర ప్రాంతంలో పరిశీలన చేసిన అధికారులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)







మండలంలోని బోయ రాజయ్యపేట శివారు బోయపాడు తీరానికి చనిపోయిన కొట్టుకొచ్చిన చేపల సంఘటన పట్ల జాతీయ మత్స్య శాఖ పరిశోధన కేంద్రం అధికారులు ఆదివారం ఉదయం ఇక్కడకు చేరుకొని పరిశీలించారు. శనివారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున ఒక రకానికి చెందిన చిన్న చేపలు సముద్ర తీరానికి కొట్టుకొచ్చిన సంఘటన పాఠకులకు తెలిసినదే.! ఈ సంఘటనపై అప్రమత్తమైన రాష్ట్రస్థాయి అధికార బృందం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీరానికి చేరుకున్నారు. ఇప్పటికే జరిగిన సంఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వంగలపూడి అనిత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశాల మేరకు విచారణ చేపట్టమని ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం తీరానికి చేరుకున్న అధికారులు ఈ ప్రాంతం పరిశీలించి వెళ్లారు. పరిశోధన అనంతరం పూర్తిస్థాయి వివరాలను తెలియజేస్తామని తెలియజేశారు.

## డ్రగ్స్‌తో భవిష్యత్ అంధకారం..

### ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగి పుట్టు జూన్ 21, ప్రభాతవార్త



డ్రగ్స్ మహమ్మారి మనకు భవిష్యత్తు లేకుండా చేస్తుందని దానికి మన పిల్లలను దూరంగా ఉంచే బాధ్యత మనదేనని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. స్థానిక ఎస్సై పి నాని,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు లో ఆదివారం నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ర్యాలీకి విశేష స్పందన లభించింది. ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీ ముగింపు కార్యక్రమంలో సుభద్ర మాట్లాడారు. ఇప్పుడున్న పిల్లలు డ్రగ్స్ వినియోగం చూస్తుంటే భవిష్యత్ అంధకారంలోకి పోతుందనే భయాందోళనలు కలుగుతున్నాయి అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా డ్రగ్స్ కు బానిసై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇది పాత తరం కొత్త తరం భవిష్యత్ తరం అని తేడా లేకుండా అందరినీ కాలకూట విషయంలా చంపేస్తుందన్నారు. దీనిని అరికట్టడంలో మనం చొరవ చూపకపోతే మనకి భవిష్యత్తు ఉండదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పోలీసులు ప్రభుత్వం బాధ్యత వహిస్తే చాలు అనుకుంటే పొరపాటని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకున్నప్పుడే అది సాధ్యమవుతుంది అన్నారు. యూనివర్సిటీ నుంచి కాలేజీకి కాలేజీ నుంచి ఎప్పుడు స్కూల్లకు కూడా పాకిందని ఈ పరిస్థితి చూస్తుంటే భవిష్యత్తు ఏమవుతుందని ఆందోళన తనకు వ్యక్తమవుతుందన్నారు అందుకే ప్రతి ఒక్కరు తమ పిల్లల్ని డ్రగ్స్ కు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, జోలపుట్టు ఎంపీటీసీ కమల, పెదపాడు ఎంపిటిసి గణపతి, బరడ ఎంపిటిసి నబ్బో , లక్ష్మీపురం ఎంపీటీసీ సాధురామ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వివిధ పంచాయతీల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు, ప్రజలు, యోగ ప్రేమికులు, అధికారులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం -మానసిక ప్రశాంతత

### మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య) -అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు గ్రహీత : కిల్లో సన్యాసమ్మ సంధ్య

ముంచంగిపుట్టు జూన్ 21, ప్రభాతవార్త



యోగాతోని సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంతత లభిస్తుందని ముంచెన్ కుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు మదర్ థెరిస్సా సేవ రత్న అవార్డు గ్రహీత కిల్లో. సన్యాసమ్మ ఉన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముంచంగిపుట్టు మండలం హోలీ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన యోగా కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు గ్రహీత కిల్లో సన్యాసమ్మ సంధ్య..పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అధికారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్యాసమ్మ సంధ్య మాట్లాడుతూ.. యోగా మన పురాతన సంస్కృతి అని, దీన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తాయని పేర్కొన్నారు. బిజీ జీవితంలో ఒత్తిడిని జయించడానికి యోగా అద్భుతమైన మార్గమని వారు అభిప్రాయపడ్డారు. నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని, ఆరోగ్యాంధ్ర కోసం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని,యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యానికి సంబంధించినది. ప్రభుత్వాలు దీనిని ఒక ఆరోగ్యకరమైన అలవాటుగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంత అవసరమో, రాజకీయాలకు అతీతంగా అందరూ యోగాలో భాగస్వామ్యమైనప్పుడే దీనికి సంపూర్ణ సార్థకత లభిస్తుందని, ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ముందుండి నడపడం వల్లే యోగా గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఒక ప్రజా ఉద్యమంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్,,, క్లస్టర్ ఇంచార్జ్ లు మజ్జి చిన్ని, , పంచాయతీ ఐటీడీ అధ్యక్షులు వనుగు మహేష్, తదితర పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



## రక్తదానంపై గిరిజన ప్రాంతంలో అవగాహన పెంచుదాం

### ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో డా. సియ్యారి దొన్ను దొర


ముంచంగిపుట్టు జూన్ 21 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో రక్తదానంపై అవగాహన లేమితో ప్రాణదాతలు కావలసినవారు కూడా రక్తదానం చేసేందుకు వెనకడుగు వేస్తున్నారని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్, అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గౌరవ లిడా. సియ్యారి దొన్ను దొర అన్నారు. రక్తదాతలే ప్రాణదాతలుగా మిగులుతారని పేర్కొన్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ రక్తదానం చేయడంపై చాలామందికి అవగాహన లేక ప్రాణాలు పోతున్న సరే చాలామంది ముందుకు రావడం లేదన్నారు. రక్తదానంపై గిరిజన ప్రాంతంలో చాలామందికి పూర్తిస్థాయిలో అవగాహన లేదని తెలిపారు. దీనిపై ప్రత్యేకంగా శిబిరాలు నిర్వహించి గ్రామ గ్రామాన తిరిగైన సరే రక్తదానంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. దానం చేస్తే తమ ప్రాణాలకే ముప్పనే అపోహాలో ప్రజలు ఉన్నారని అది నిజం కాదని, రక్తదాతకి ప్రయోజనం ఉందనే విషయాన్ని తెలియజేయాలని తెలిపారు. మనం చేసే యూనిట్ రక్తదానం మరొకరికి జీవధారం కాబోతుందన్న విషయాన్ని తెలియజెప్పాలన్నారు. గిరిజన ప్రాంతంలో రక్తం దొరక్క చాలామంది ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా సికిల్ సెల్ అనేమియాతో బాధపడుతున్న వారు ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటున్నారన్నారు. దీన్ని అధిగమించాలంటే ఆరోగ్యవంతంగా ఉన్నవారు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన వారికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర తో కలిసి సర్టిఫికెట్లను అందజేశారు. ముంచంగిపుట్టు మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, మాజీ మండల అధ్యక్షుడు కిల్లో బలరాం, టిడిపి సీనియర్ నాయకుడు అడకటి తిరుపతి, క్లస్టర్ ఇంచార్జి మజ్జి చిన్ని,ఉపాధ్యక్షుడు సూర్య నారాయణ, కార్యదర్శి జి.సతీష్ కుమార్, మండల రైతు అధ్యక్షుడు కిముడు ఉరుడోబు, యూనిట్ ఇంచార్జి చెండా బాబూజీ , అరకు వ్యాలీ మండలం పెదలబుడు ఉపాధ్యక్షుడు పాడి చందు నిర్మల, యువ నాయకుడు , మాజీ ఎంపీటీసీ వంతల వెంకటరావు కార్యకర్తలు , డాక్టర్ నీలవేణి, డాక్టర్ ధరణి, డాక్టర్ బి రమేష్, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ కే గీతాంజలి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేత గడ్డంగి రామ్మూర్తిని పరామర్శించిన డా.సియ్యారి దొన్ను దొర

ముంచంగిపుట్టు జూన్ 21 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఎస్టి సెల్ మాజీ కార్యదర్శి గడ్డంగి రామ్మూర్తి ని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డా. సియ్యారి దొన్ను దొర ఆదివారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను దొర పరామర్శించి ధైర్యం చెప్పారు. అనారోగ్యానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన పరామర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ ముంచంగిపుట్టు మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, టిడిపి సీనియర్ నాయకుడు అడకటి తిరుపతి, మండల రైతు అధ్యక్షుడు కిముడు ఉరుడోబు, యూనిట్ ఇంచార్జి చెండా బాబూజీ కార్యకర్తలు ఉన్నారు.

## ఖనిజ సంపద దోచుకోవడానికి సర్వేలు

### వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,జూన్21, ప్రభాతవార్త



దండకారణ్యంలో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవడానికి ప్రైవేటు సంస్థలు ఒకపక్క సర్వే చేస్తుంటే వీటికి వ్యతిరేకంగా గిరిజన సంఘాల మరోపక్క ఆందోళన జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వంలో ఉన్నవారు కనీసం ఎందుకు నోరు ఎత్తడం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. ఇటీవల జీకే వీధి మండలంలో ఓ ప్రైవేటు సంస్థ సర్వే పేరిట కార్యక్రమాలు చేస్తుండడం పై వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ఆదివారం పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే గిరిజన సంపదను దోచుకుంటారని తాము ఎన్నికల్లో చెప్పింది చెప్పినట్టుగా ఈరోజు జరుగుతుందన్నారు. బిజెపి ఎప్పుడూ గిరిజన సంపదన దోచుకోవడానికి ఆలోచన చేస్తూ ఉంటుందని, దక్షిణాది రాష్ట్రాల్లో ఖనిజ సంపదను దోచుకోవడానికి ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ మిషన్ మైనింగ్ పేరుతో అనుమతులు జారీ చేసిన విషయాన్ని భాగ్యలక్ష్మి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి గిరిజన ప్రాంతంలో ఖనిజ సంపద దోచుకోవడానికి సర్వేలు చేస్తూనే ఉన్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా గిరిజన సంఘాలు భారీ ఎత్తున ఉద్యమాలు చేస్తున్న అవేవీ పట్టనట్లుగా వారి పని వారు చేసుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. అన్యాయంగా అక్రమంగా గిరిజన చట్టాలను, రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూ ఖనజ సంపదను దోచుకోవడానికి చూడడం అత్యంత దుర్మార్గమన్నారు. ఆదివాసీలు ఆర్థికంగా, సామాజికంగా వెనకబడి ఉన్నారు కాబట్టే రాజ్యాంగంలో ఐదువ షెడ్యూల్ ప్రకారం వారికి ప్రత్యేక చట్టాలు నిబంధనలు పొందుపరిచారని ఆమె తెలిపారు. వాటిని ఉల్లంఘించి ఇక్కడ సంపదన దోచుకోవాలని ప్రభుత్వం నేరుగా చూస్తున్నడం అన్యాయం అన్నారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇక్కడున్న బాక్సైట్ నితవ్వుకుపోవడానికి జీవో నెంబర్ 97 తీసుకొచ్చారన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో జగన్మోహన్ రెడ్డి చింతపల్లి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే బాక్సైట్ జీవో రద్దు చేస్తామని చెప్పింది చెప్పినట్లుగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే దాని రద్దు చేశారన్నారు. అప్పటి నుంచే ప్రశాంతంగా ఉన్న గిరిజనల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ అలజడి సృష్టిస్తుందని గిరిజన సంపదను దోచుకుపోవడానికి పన్నాగం పడుతుందన్నారు. ఆదివాసి ప్రజలు ఏమైపోయినా సంబంధం లేదన్నట్టుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇక్కడ సంపదన దోచుకోవడానికి పన్నుతున్న కుట్రలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గిరిజన సంపదన దోచుకోవాలని చంద్రబాబు చూస్తే మన సంపదన కాపాడడానికి మనకు రక్షకుడిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు. చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి మధ్య తేడా ఇదేనన్నారు. కేంద్రంలో నిర్మలా సీతారామన్ మిషన్ మైనింగ్ కు అనుమతిస్తూ పార్లమెంట్ లోనే మాట్లాడిన తర్వాత ఇక్కడున్న బిజెపి నాయకులు తమ నాయకత్వానికి , ప్రభుత్వాన్ని కి ఎందుకు చెప్పుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్నవారు కూడా ఈ విషయంలో ఎందుకు స్పందించడం లేదని ఆమె నిలదీశారు. అనంతగిరి, జరెల పంచాయతీ పరిధిలో ఉన్న బాక్సైట్ స్పాంజీ తరహాలో ఉంటుందని వర్షాల పడినప్పుడు నీటిని తనలో దాచుకొని ఎండాకాలంలో కొద్దికొద్దిగా కిందకి విడుదల చేస్తుందన్నారు. అంత గొప్ప నేచర్ ఉన్న ఈ బాక్సైట్ వల్లనే ఈరోజు గిరిజన ప్రాంతం సస్య శ్యామలంగా ఉంటుందని అటువంటి సంపదను దోచుకుంటే ఇక్కడ మనగడే కష్టమన్నారు. నిజంగా బాక్సైట్ తవ్వితే ఇక్కడ తాగేందుకు మంచినీళ్లు కూడా దొరకని దుర్భర పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని ఇప్పుడు ఎంతో సస్యశ్యామలంగా ఉన్న గిరిజన ప్రాంతం ఎడారిగా మారిపోయే ప్రమాదం ఏర్పడుతుందని, ఇంత తీవ్ర పరిస్థితులు ఎదుర్కొనే ప్రమాదం ఉన్నా సరే ఎందుకు నేతలు నిశ్శబ్దంగా ఉన్నారని ఆమె ప్రశ్నించారు. టెక్నాలజీని ఉపయోగించడంలో చంద్రబాబు దిట్టని గిరిజన ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందులు సరఫరా, డ్రగ్స్ నివారణకు డ్రోన్లు వాడుతున్నారా? లేక బాక్సైట్ ప్రాంతాలు గుర్తించేందుకు కూడా వాడుతున్నారా? అనే అనుమానాలు ప్రజల్లో ఎక్కువగా ఉన్నాయని వాటిని అధికారులు నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని భాగ్యలక్ష్మి కోరారు. సర్వేల పేరిట ప్రైవేటు సంస్థల వ్యక్తులు స్థానిక ప్రజాప్రతినిధులకు గాని అధికారులకు గానీ సమాచారం ఇవ్వకుండా రావడం వలన అక్కడ ప్రజలు భయాందోళనకు గురే పరిస్థితి ఏర్పడుతున్నాయన్నారు. ఎవరైతే శాంపిల్స్ సేకరణ కోసం వస్తున్నారో వారు ప్రభుత్వ అనుమతితో వస్తున్నారనే విషయం స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులకు , అధికారులకు తెలియజేసే గ్రామ సభ ఆమోదంతో ఆ పనులు సేకరణ పనులు చేపడితే ఈ భయాందోళన చెందాల్సిన పరిస్థితిలో ఉత్పన్నం కావన్నారు. గిరిజన ప్రాంత సంపదను దోచుకోవడానికి ఎవ్వరు వచ్చినా సరే వారిని ఎదుర్కొనేందుకు పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యంగా నడుం బిగించి ముందుకు వెళ్లాలని భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. దేశానికి స్వతంత్రం సాధించిన తరహాలోనే మన బాక్సైట్ ను, మన ప్రాంతాన్ని మనమే రక్షించుకునేలా అడ్డుకోవాలని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

## అగనంపూడి జనరల్ ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### యోగా మన పూర్వీకులు అందించిన అమూల్యమైన వరం -ఏపీ బీజేపీ రాష్ట్ర మీడియా సెల్ కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి

విశాఖపట్నం -ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలోని అగనంపూడి జనరల్ ఆసుపత్రి లో శనివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర మీడియా సెల్ కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెన్నా శ్రీరామమూర్తి మాట్లాడుతూ, యోగా కేవలం ఒక వ్యాయామ విధానం మాత్రమే కాకుండా సంపూర్ణ జీవన విధానమని పేర్కొన్నారు. “యోగా అనేది ఒక జీవిత విధానం”, “యోగా ఫర్ హెల్తీ ఏజింగ్” అనే సందేశాలతో యోగా ప్రాముఖ్యతను వివరించారు. హైపర్‌టెన్షన్, మధుమేహం వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులను నియంత్రించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. గత ఏడాది జూన్ 21న కెనడాలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో తను ప్రత్యేక అతిథిగా పాల్గొన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించిందని, ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ ఏడాది కోటి మంది ప్రజల భాగస్వామ్యంతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని 56 పర్యాటక కేంద్రాలు, 24 ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా శిక్షకులను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. యోగా ప్రయోజనాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. యోగా ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగంగా ఆచరించాలని వెన్నా శ్రీరామమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపీకృష్ణ, ఏఓ రవిరాజు, మాజీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, కర్రి దశేంద్ర, సోమశేఖర్, కోసూరి తాతారావు, డొక్కారమేష్, దాసరి త్రినాథ్, రమణమ్మ, కూటమి నాయకులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రకారాగరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఆరిలోవ, జూన్ 21, ప్రభాతవార్త



12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కారాగార సూపరింటెండెంట్ ఎం.మహేష్ బాబు ఆధ్వర్యంలో “యోగాంధ్ర--2026” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1,200 మంది ఖైదీలు, 80 మంది కారాగార సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగాసనాలు, ప్రాణాయామం, శ్వాస సంబంధిత వ్యాయామాలను సమిష్టిగా అభ్యసించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతు ల్యతను పెంపొందించుకోవచ్చనే సందేశాన్ని కార్యక్రమం ద్వారా అందించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఎం.మహేష్ బాబు మాట్లాడుతూ కారాగారాల్లో యోగా సాధన ఖైదీలలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క ప్రధాన అంశమైన “ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగ (యోగ ఫర్ హెల్తీ ఏజింగ్) ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, యోగాను నిత్యజీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. ఖైదీల పునరావాసం, వారి శారీరక-మానసిక సంక్షేమం కోసం కేంద్ర కారాగారంలో ఇటువంటి ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతున్నాయని ఆయన తెలిపారు.

**DOCUMENT LOST**

Under instructions from my client, **Smt. Garapati Anusha, W/o Marina Paramesh**, aged about 30 years, residing at Door No. 6-21-11, East Point Colony, Opposite L.B. Colony, Chinna Waltair, Visakhapatnam - 530017, I hereby inform the general public that my client has lost her **Pattadar Pass Book, bearing Khata No. 835,** issued by Anandapuram Mandal, Visakhapatnam District. The said document was lost while she was in transit within the limits of III-Town Police Station, Visakhapatnam. Despite best efforts, the same could not be traced. My client hereby declares that if the said Pattadar Pass Book is found by any person, it shall be returned to her. If the document is traced in future, she undertakes to submit the same before the concerned Revenue Authorities by inforiming the same to the police authorities also for cancellation. A request has also been made to the Station House Officer, III-Town Police Station, Visakhapatnam, to register the matter and take necessary action. If any person has any claim or objection in respect of the above-mentioned document, they may contact the undersigned within 7 days from the date of publication of this notice, failing which no claims shall be entertained thereafter.

22skl13:22skl13.qxd 21-06-2026 22:02 Page 1



## దండుగోపాలపురంలో ఘనంగా యోగా దినోత్సవం



సంతబొమ్మాళి, జూన్ 21, ప్రభాతవార్త:

మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు యోగా కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రాణాయామం, ధ్యానం ఆసనాలు, సూర్య నమస్కారాలు విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతిరావు ఆధ్వర్యంలో చేయించారు. పాఠశాల ఆవరణలో ఒక పండగ వాతావరణం నెలకొంది. ఈ యోగ కార్యక్రమంలో 258 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గంగన్న కార్యక్రమం గురించి వివరిస్తూ భారతదేశం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప కానుక యోగా అని, దీనిని ప్రతి ఒక్కరు నిత్యము చేసినట్లయితే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీ, జె.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, శ్రీధర్, విజయలక్ష్మి, కె.శ్రీనివాసరావు, లక్ష్మన్నునాయుడు, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి : ప్రభుత్వ విప్



కవిటి, జూన్ 21 ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కవిటి మండలం కవిటి గ్రామంలోని అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపం వద్ద ఘనంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, ఆరోగ్యవంతమైన జీవనానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బెందాళం రమేష్, పొందల కృష్ణరావు, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్వర్ణ గ్రామం ఉద్యోగులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని యోగాసనాలు చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



సీతంపేట, జూన్ 21, ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం సీతంపేటలో ఘనంగా నిర్వహించారు. ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల మైదానంలో నిర్వహించే యోగ కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు. సీతంపేటకు చెందిన యోగ నిర్వహకులు హాజరై యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఈఈ రమాదేవి, ఏవో సునీల్, జిసిసి డీఎం దాసరి కృష్ణ అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ విజయరాణి, డిప్యూటీ డీఈవో పి.నారాయుడు, పశుసంవర్ధక శాఖ ఏడి బి.శ్రీనివాసరావు, హార్టికల్చర్ హెచ్ ఓ జయశ్రీ, హెచఎం టి.చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## కళాశీల సంక్షేమానికి డా. శ్రీనివాసరావు చేయూత



శ్రీకాకుళం, జూన్ 21, ప్రభాతవార్త:

కళాశీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డా. సూర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎసఎస్ ప్యాలస్‌లో సుమారు 200 మంది కళాశీలకు టవల్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమాజంలో శ్రమజీవుల సంక్షేమం పట్ల బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి హాజరై కళాశీలకు టవల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కళాశీలు పోర్టు, మత్స్య రంగాల అభివృద్ధికి కీలకంగా పని చేస్తున్నారని, వారి సంక్షేమం కోసం అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా. సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశీల సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. శ్రమజీవుల జీవనోపాధి మెరుగుదలకు సామాజిక సంస్థలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డా. కిల్లి రామ్మోహన్‌రావు, కళాశీ నాయకులు, సంఘ ప్రతినిధులు , పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఒత్తిడి, ఆందోళన, అనారోగ్య సమస్యలను అధిగమించడంలో యోగా కీలక పాత్ర

### కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి



శ్రీకాకుళం, జూన్ 21, ప్రభాతవార్త:

ఒత్తిడి, ఆందోళన, అనారోగ్య సమస్యలను అధిగమించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా డచ్ భవనం వద్ద ఆదివారం భారీ ఎత్తున యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణలో యోగా ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. ఆరోగ్యకర జీవన విధానాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. సామూహిక యోగాభ్యాసం, ప్రాణాయామం, ధ్యాన కార్యక్రమాలను నిర్వహించారు. యోగా ద్వారా శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందడంతో పాటు సమగ్ర ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. మనమందరం ఒక ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి 'ఫిట్ ఆంధ్రప్రదేశ్' తో పాటు మన జిల్లాను 'ఫిట్ శ్రీకాకుళం'గా మార్చుకోవాలన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ ఒక్క రోజే కాకుండా మనం ప్రతీ రోజు చేస్తే ఇది మనకందరికీ కూడా ఆరోగ్యం పరంగా చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఆర్డీఓ కె.సాయి ప్రత్యూష, జిల్లా పరిషత్ సిఈఓ వెంకటరామన్, డిఆర్డీఏ పిడి కిరణ్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హెచ్.కూర్మారావు, డిఎంహెచఓ డాక్టర్ కె.అనిత, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి వినాయక, ఆర్ అండ్ ఎసఈ ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొన్నారు.

## ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరించనున్న ఎమ్మెల్యే

సీతంపేట, జూన్ 21, ప్రభాతవార్త:

సీతంపేట ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజాగ్రీవెన్స్‌కు పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ హాజరు కానున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రీవెన్స్‌లో వినతులు అందజేయాలన్నారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ, వ్యవసాయ పనిముట్లు మత్స్యశాఖ యంత్ర పరికరాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## అమ్మవార్ల సంబరాలతో భక్తి వెల్లివిరిసింది

### మొక్కులు తీర్చుకున్న ఆటో డ్రైవర్లు.. కోలాటాలతో అలరించిన చిన్నారులు



కవిటి, జూన్ 21, ప్రభాతవార్త:

కవిటి, కంచిలి మండలాలకు చెందిన ఆటో డ్రైవర్ల యూనియన్ (సోంపేట-2) ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవార్ల సంబరాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్న ఆటో డ్రైవర్లు కుటుంబ సభ్యులతో కలిసి బొరివంక గ్రామంలోని శ్రీకాళీమాత అమ్మవారు, కవిటి మండల కేంద్రంలోని చింతామణి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్ల ప్రతిరూపాలైన గజమద్దలను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రధాన రహదారుల్లో భక్తి పారవశ్యాన్ని నింపారు. కాళీమాత వేషధారణలో ఉన్న మూడు కాళీమాతలు చేసిన నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాయి. డప్పుల మోతలు, భక్తి గీతాల నడుమ సాగిన ఊరేగింపు గ్రామస్తులను ఆకట్టుకుంది. సంబరాల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన కోలాటం, సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. అమ్మవార్ల ఆశీస్సులతో కుటుంబాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నెలకొనాలని భక్తులు ప్రార్థించారు. ఆటో యూనియన్‌కు చెందిన డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల సంబరాలను విజయవంతం చేశారు.

## అభివృద్ధికి మరో ముందడుగు



కంచిలి, జూన్ 21, ప్రభాతవార్త:

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ బాబు సహకారంతో గ్రామంలో చాలా కాలంగా ప్రజలను ఇబ్బంది పెట్టిన లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ సరఫరా మెరుగుపడి గ్రామ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు ఏ ఈ గురవయ్య, సిబ్బందికి పోలేరు గ్రామ ప్రజల తరఫున రామారావు, కృష్ణారావు, రామారావు, ప్రకాశరావు, పూర్ణ , మోహన్ రావు ధన్యవాదాలు తెలిపారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం : కూన



ఆమదాలవలస, జూన్ 21, (ప్రభాతవార్త):

మానవుని జీవితంలో యోగా దినచర్య కావాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఆమదాలవలస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ప్రధాన రహదారిపై శనివారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో దోహదపడే యోగ ప్రతిరోజు చేయటం ఎంతో శ్రేయస్కరమన్నారు. మానవుని జీవితంలో యోగా దినచర్యగా మారాలన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామ గ్రామాల్లో అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్, మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి, ఎంఈఓ కే.అప్పలరాము, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం

### -ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆమదాలవలస, జూన్ 21, (ప్రభాతవార్త):

ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. టిడిపి కార్యాలయంలో ఆదివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చనని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ప్రజల నుండి వచ్చిన పలు వినతలు తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో త్రాగునీరు, పారిశుధ్య, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, గృహ నిర్మాణం వంటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో బగాది భాస్కరరావు, టిడిపి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో యోగాంధ్ర



వీరఘట్టం, జూన్ 21, ప్రభాతవార్త :

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఎస్.షణ్ముఖరావు ఆధ్వర్యంలో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణ వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. పోలీసు సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని ఎస్సై షణ్ముఖరావు పిలుపునిచ్చారు.

## యోగాతోనే మానసిక ప్రశాంతత



వీరఘట్టం, జూన్ 21, ప్రభాతవార్త :

యోగాతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని దీనిని దయానందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ముందుగా యువత, మహిళలు, ప్రజలతో కలిసి యోగాసనాలు నిర్వహించారు. యోగా మన జీవనశైలిలో భాగం కావాలని సూచించారు. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. యోగా ద్వారా ఒత్తిడి తగ్గి, శరీరానికి ఉత్సాహం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఈవో సిహెచ్ కూర్మినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి


### -రోడ్లు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆమదాలవలస, జూన్ 21, (ప్రభాతవార్త):

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మండలంలో పొందూరు మండలం దల్లవలస పంచాయితీ పరిధిలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి గొర్లవానిపేట వరకు రూ.40 లక్షలతో నిర్మించిన బీటీ రహదారులకు ఎమ్మెల్యే రవికుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రహదారులు, మంచినీటి సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. దీనికి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్లు లేని గ్రామలు రానున్న రోజుల్లో ఉండదని, సీసీ రోడ్లు నిర్మాణాలు జరిగే సమయంలో గ్రామస్తులు సహకారం అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల వద్దకే తీసుకువచ్చినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, జూన్ 21, ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో సామహిక యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమర్తి, ప్రిన్సిపాల్ పండా తదితరులు పాల్గొన్నారు. ఈదుపురం జిల్లా పరిషత్ కంద్రవార్డు ఒడియా స్కూల్‌లో యోగాసనాలు నిర్వహించారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో కమిషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమర్తిరెడ్డి ఆధ్వర్యంలో యోగా గురువు ఈశ్వరరావు యోగాసనాలు వేశారు. కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో యోగా పోటీలో ప్రథమస్థానం సాధించిన కాలేపు సాయి జగదీష్‌ను జిల్లా అధికారులు అభినందించారు. వెంకటేశ్వర డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నా గురుస్వామి పర్యవేక్షణలో విద్యార్థులు యోగా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శరత్‌బాబు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం జరిగింది. రవీంద్రభారతి స్కూల్‌లో ప్రిన్సిపాల్ జీకేనాయుడు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. వికెపి ఫంక్షన్ హాల్‌లో బిజెపి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కోశాధికారి వికె.ప్రసాద్, పట్టణాధ్యక్షులు సాలిన ఢిల్లీ, సాలిన రేణు యాదవ్, భాస్కర్‌రెడ్డి, సాడి ధర్మ, కాళ్ల శ్రీను, కృష్ణవేణి, వాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈదుపురంలో అంగీర్‌బెహరా ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓ సూర్యారావు ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి.

## శ్రమదానంతో వంబరెల్లి రహదారి మరమ్మతులు



సీతంపేట జూన్ 21,ప్రభాతవార్త :

వంబరెల్లి రహదారి వర్షానికి పూర్తిగా గుంతల మయంగా మారడంతో గిరిజనులు శ్రమదానంతో రహదారిని ఆదివారం మరమ్మతులు చేపట్టారు. గతంలో ఈ రహదారి పూర్తిగా గుంతలు ఏర్పడడంతో అదుపుతప్పి ఆటో బోల్తా పడిన సంఘటనలో ఒకరు మృతి చెందగా పలువురు తీవ్ర గాయాలు పాలయ్యారు. రహదారి పనులు పూర్తి చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

# శ్రీకాకుళం వార్త



## 86 మందికి కంటి పరీక్షలు



శ్రీకాకుళం, జూన్ 21, ప్రభాతవార్త:

జిల్లా అంధత్వ నివారణ సంస్థ, నవజీవన్ సేవా సంస్థ తిరుపతి డా కే.శ్రీధర్ ఆచార్య వారి ఆర్థిక సహాయ సహకారంతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ జాక్సన్ 86 మందికి కంటి తనిఖీలు జరపగా వీరిలో 62 మంది ఐ ఓ యల్ కీటరెక్ట్ ఆపరేషన్ కు ఎంపిక చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సాదెం వెంకటరమణ, మాట్లాడుతూ గత 21సంవత్సరాలు నుండి నవజీవన్ సహాయంతో వంగర పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత నేత్ర శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. 'సర్వేంద్రియనాం నయనం ప్రదానం కంటికి సంబంధించిన జాగ్రత్తలు చెప్పడం జరిగింది. వివేక్ మైండ్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ బి.ఈశ్వరరావు, శంకర్ ఫౌండేషన్ క్యాంపు ఇన్‌చార్జ్ సిహెచ్ వెంకటరమణ, స్పందన సభ్యులు సాదెం వెంకట నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యోగా జీవిత దినచర్యలో భాగం



కంచిలి, జూన్ 21, ప్రభాతవార్త:

యాంత్రిక జీవితంలో యోగా దినచర్యలో ఒక భాగంగా మారిందని మండల అభివృద్ధి అధికారి వి.తిరుమలరావు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా, ప్రాణాయం, ధ్యానం చేయడం వలన ఎటువంటి వ్యాధులు రావని చెప్పారు. యోగా చేయడంతో దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయమవుతాయని అన్నారు. ఒత్తిడికి మానసిక ప్రశాంతతకు గురి కాకుండా ఉండాలంటే యోగా తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శివరాం ప్రసాద్, ఏపీవో ధనుంజయ, ఏపీఎం నరసమ్మ, డిప్యూటీ ఎంపీడీవోలు వీరభద్రస్వామి లక్ష్మణరావు, ఏవో సత్యవతి, బీసీ హాస్టల్ వార్డెన్ కార్యదర్శి రాంబాబు, మురళి పట్నాయక్, జగదీష్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



రణస్థలం, జూన్ 21, ప్రభాతవార్త:

మండలంలో కొండములగాం ఇండోర్ స్టేడియంలో యువ నాయకుడు ఎన్.తేజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వ సంపద అన్నారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన ఆరోగ్యకర జీవనశైలికి యోగా భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, పిన్నింటి భాను, పలువురు అధికారులు, నాయకులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనిషి దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలి



కోటబొమ్మాళి, జూన్ 21, ప్రభతవార్త:

మనిషి తన దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం స్థానిక కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, ఆరోగ్యవంతమైన జీవనానికి బలం చేకూరుస్తుందని అన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత దీనివల్ల కలుగుతుందని అన్నారు. ఈ నెల 6 నుండి 21 వరకు యోగాలో పాల్గొన్న భక్తులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. యోగా గురువు దేనబోని స్వామి నాయుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వాకచర్ల రాధాకృష్ణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన సత్య శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బోయిన రమేష్, ఆలయ పాలక మండలి అధ్యక్షుడు కోరాడ గోవింద రావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ సకలాభక్తుల రాంకుమార్, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కోర్టు ఆవరణలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, వెలమల అప్పల నాయుడు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## జాతీయ స్థాయి పెన్‌కాక్ షిలాట్ పోటీలకు ఎంపిక




కోటబొమ్మాళి, జూన్ 21, ప్రభాతవార్త:

ఇటీవల ఒంగోలులో జరిగిన 14 వ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న పలువురు విద్యార్థులు పథకాలు సాధించారు. ఈ మేరకు గౌతం మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అయిన మొంగి అర్జున్, గొండు భవి భాస్కర్ నాయుడు ఎంపికైనట్లు కోచ్ సామ గౌతం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈనెల 26,27,28 తేదీల్లో మహారాష్ట్రలోని నాసిక్ నందు ఇండోర్ స్టేడియంలో జరుగు జాతీయ స్థాయి షిలాట్ పోటీలకు మన రాష్ట్రం నుండి పోటీలలో పాల్గొనడానికి శ్రీకాకుళం నుండి వెళ్లనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రేగడి దయామయా ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణ్ నాయుడు, మాకివలస గౌతం, గ్రామ పెద్దలు విద్యార్థులకు అభినందించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



వంగర, జూన్ 21, ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వంగర మండల కేంద్రంలో యోగాను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వంగర పంచాయతీ అభివృద్ధి అధికారి చిన్నారావు, మండల ఆఫీసు సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ , వంగర గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


## శ్రీరామ ఐటిఐలో మొక్కలు నాటిన సిబ్బంది



రాజాం, జూన్ 21 ప్రభాతవార్త:

శ్రీరామ పారిశ్రామిక శిక్షణ సంస్థలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం తలపెట్టారు. అనంతరం శిక్షణార్థులు చేత స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ చిన్న బాబు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలు బాగుంటే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని తెలిపారు. కరెస్పాండెంట్, ఐటిఐ సిబ్బంది కే.అన్నారావు, ఆర్.శివశంకర్, పి.గిరీష్ కుమార్, ఆఫీస్ అకౌంటెంట్ సంతోషి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ యోగా దినోత్సవం



మెళియాపుట్టి, జూన్ 21, ప్రభాతవార్త:

ప్రపంచ యోగా దినోత్సవం స్థానిక 'నలంద పబ్లిక్ స్కూల'లో ఆదివారం జరిగింది. ఈ యోగా దినోత్సవం నలంద పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నలంద స్కూల్ ప్రిన్సిపాల్ జే.జే.ఎస్.ప్రతాప్, యోగా యొక్క విశిష్టతను ప్రపంచ మానవాళికి భారతదేశం అందించిన ఒక దివ్యమైన ఔషధంగా పేర్కొన్నారు. ప్రతిరోజు యోగా చేస్తే శరీర దృఢం మరియు మానసిక ప్రశాంతత అలాగే విద్యార్థులు చేయడం వల్ల జ్ఞాపకశక్తి, క్రీడా స్ఫూర్తి, సమస్యలు వస్తే ఎలా పరిష్కార మార్గాలు అన్నీ కూడా ఈ యోగా చేయడం వల్ల సిద్ధిస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బైరాగి, నీలిమ స్వాతి, శివాని, ప్రియాంక మేడం పిల్లలకు యోగ విశిష్టతను తెలియజేశారు.

## ఘనంగా యోగా దినోత్సవం



జలుమరు, జూన్ 21, ప్రభాతవార్త:

జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా జలుమూరు కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆదివారం యోగానిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ ఏ.యశోద విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఒక అద్భుతమైన సాధనమని నోడల్ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎంవిఆర్ఎస్ ప్రసాదరావు పేర్కొన్నారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో యోగా నిర్వహించారు.

22-6Pg9th chel Mon.qxd:22-6Pg9th chel Mon.qxd 1/1/02 6:35 AM Page 1



# నెలసరి సమస్యలకు ఓ నమస్కారం



వ్యాయామాల కోసం పొద్దున్నే హడావుడిగా జిమ్‌కి వెళ్లి వర్కవుట్లు చేస్తుంటాం. అదే ఇంట్లోనే సూర్య నమస్కారాలు చేస్తే అటు ఆరోగ్యంగానూ ఉండొచ్చు. ఇటు సమయాన్నీ ఆదా చేసుకోవచ్చు.

- రోజూ అరగంట సూర్య నమస్కారాలు చేయడం వల్ల నడుము చుట్టూ ఉన్న కొవ్వు తొందరగా తగ్గుతుంది. అలానే శరీరంలో అదనంగా పేరుకున్న కెలొరీలు ఖర్చువుతాయి. అంతేకాదు, క్రియను మెరుగుపరుస్తాయి.
- నెలసరి సమస్యలను సూర్య నమస్కారాలతో దూరం చేయొచ్చు. హార్మోన్ల అసమతుల్యత కారణంగా వచ్చే పిసిఒడి వంటి సమస్యనూ నియంత్రించవచ్చు.
- క్రమం తప్పకుండా రోజూ వీటిని చేయడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుంది. గుండెకు సంబంధించిన జబ్బులు రాకుండా ఉంటాయి. అలానే రక్తప్రసరణ పెరుగుతుంది. చార్మానికీ, ముఖానికి ప్రకాశ వంతమైన కాంతిని అందిస్తుంది. వృద్ధాప్యఛాయలు దూరం అవుతాయి.
- .ఇంటాబయటా పనుల కారణంగా ఒత్తిడికి లోనవుతుంటారు. ఇలా రోజూ సూర్యనమస్కారాలు చేయడం వల్ల ఒత్తిడీ ఆందోళననూ తగ్గించుకోవచ్చు. జ్ఞాపకశక్తిని కూడా మెరుగుపరుచుకోవచ్చు. దానివల్ల మనసుకూ ప్రశాంతత లభిస్తుంది. నిద్రలేమి సమస్య ఉన్నా తొలగిపోతుంది.

# వ్యాక్సింగ్ ఇంట్లోనే ఇక !

దీర్ఘ కాలం పాటు అవాంఛిత రోమాలు రాకుండా ఉంటాయని చాలామంది వ్యాక్సింగ్ చేయించుకుంటారు. కానీ అన్నిసార్లూ పార్లర్‌కి వెళ్లడం కుదరకపోవచ్చు. ఇంట్లోనే చేసుకుందామంటేనేమో.. వాక్స్ ఆరిపోతోంటే పదే పదే వేడిచేయడం దగ్గర్నుంచి పూర్తయ్యాక ఆ పాత్రని శుభ్రపరచడం వరకు పెద్ద తతంగంలా తోస్తుంది. మరో విధంగా చూస్తే ఈ ప్రకియ సులవే.



**పెదాల కోసం...** పెదవి పైభాగం, కనుబొమలకీ వ్యాక్స్ చేయించు కుంటారా? అయితే వాటికోసం ప్రత్యేకంగా వ్యాక్సింగ్ స్ట్రిప్స్ ఉన్నాయని తెలుసా? వీటిని కావాల్సిన ప్రదేశంలో అతికించుకుని, కొద్దిసేపయ్యాక లాగేస్తే సరిపోతుంది. చిన్నగా ఉంటాయి కాబట్టి, ఇబ్బందీ ఉండదు. పైగా కూల్ వ్యాక్స్ కాబట్టి, కాలుతుందన్న భయమూ అక్కర్లేదు. వ్యాక్సింగ్ పెన్ అయినా ఉత్తమ ఎంపికే! దీన్ని కాసేపు వేడినీటిలో వేసి ఉంచితే.. లోపలి పదార్థం సులువుగా బయటకు వచ్చేలా తయార వుతుంది. కావాల్సిన ప్రదేశంలో రాసి, స్ట్రిప్‌తో లాగేస్తే సరి. పై పెదవి, కనుబొమలు,గడ్డం వంటి ప్రదేశాలకు చక్కని ఏర్పాటు కదూ.

**రోల్ చేయడమే...** కాళ్లు, చేతులకు కాస్త ఎక్కువ మొత్తంలోనే వ్యాక్స్ కావాలి. అలాగని పాత్రలో ఎప్పటికప్పుడు వేడిచేసుకుంటూ వాడుకోవాలంటే చిరాకే దాన్ని సులువు చేస్తుంది వ్యాక్సింగ్ రోలర్. ఇదో ఎలక్ట్రిక్ పరికరం కరెంటులో పనిచేస్తుంది. దీనిలో వ్యాక్స్‌తో నిండిన కాట్రిడ్జ్ ఉంటుంది. అవసరమైనప్పుడు బటన్ ఆన్ చేసుకుంటే వ్యాక్స్ వేడవుతుంది. దాన్ని కావాల్సిన ప్రదేశంలో రోల్ చేసుకుంటే వ్యాక్స్ పలుచని పొరలా అంటుకుంటుంది. స్ట్రిప్స్ సాయంతో అవాంఛిత రోమాలను లాగేయడమే. ఇదైతే అతిగా వేడెక్కడం, కాలుతుందేమో అన్న భయం ఉండదు. కావాల్సినప్పుడు స్విచ్ ఆన్ చేసుకుంటే సరిపోతుంది. **నొప్పి ఉండదు...** చాలకాలం పాటు రోమాలు రావన్నది వాస్తవమే కానీ, వ్యాక్సింగ్ చేయించుకునేప్పుడు కలిగే నొప్పి, మంటలను భరించడమే కష్టం కదూ. అయితే ఈ వ్యాక్సింగ్ పౌడర్లు ప్రయత్నించేయండి. చాక్లెట్, గంధం, రోజ్, పసుపు వంటి ఫ్లేవర్లలో. సహజ పదార్థాలతో చేస్తున్నారు. వేడిచేయాల్సిన పని ఉండదు నొప్పి భయం అసలే లేదు.

# పండ్ల పొడులన్నీ ఆరోగ్యానికే !

నెలవారీ పచారీ సరకులు రాసేటప్పుడు సాధారణంగా మన జాబితాలో బియ్యప్పిండి, గోధుమపిండి, సెనగపిండి.. ఇవి ఉంటాయి కదా! ఇక నుంచి వీటితోపాటు..





అనాసపిండి, స్ట్రాబెర్రీపిండి, పనసపిండి వంటి పండ్ల పిండ్లు కూడా తోడుకావొచ్చు. పండ్లతో పిండి ఏంటా అని ఆలోచిస్తున్నారా? ఇది నిజమే. బేకింగ్ చేయాలన్నా, కొన్ని రకాల పిండి వంటలు చేయాలన్నా.. మనకి మైదా తక్కువ గుర్తొస్తుంది. కానీ ఈ మైదాలో పీచు ఉండదు. పైగా కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. దాంతో ఆరోగ్యానికి ఎంత మాత్రం మంచిది కాదని తెలిపోయింది. దాని మోతాదుని తగ్గించుకొనేందుకు, ప్రత్యామ్నాయంగా మార్కెట్లో మనకి పండ్లతో తయారుచేసిన పనసపిండి, అరటిపిండి వంటి పండ్ల, పొడులు దొరుకుతున్నాయి. వీటిని గోధుమపిండి వంటి వాటితో కలిపి వాడటం వల్ల అదనపు పోషకాలూ అందుతాయి. రుచీ పెరుగుతుంది.

**పనసపిండి:..** దీనిని చపాతీ పిండిలోకి, కూరల్లోకి, సూపుల్లోకి వేసుకోవచ్చు. పీచుతో పాటు ప్రొటీన్‌ని సమృద్ధిగా అందిస్తుంది రుచి కూడా పెరుగుతుంది.

**నేరేడు పిండి :** సీజన్‌లో తప్ప మళ్లీ కనిపించని ఈ పండు పిండి రూపంలో రావడం మన అదృష్టమే. ఆంటీ ఆక్సిడెంట్లు నిండుగా ఉండే ఈ పిండి స్మూథీల్లో వాడుకోవచ్చు. దీనికుండే చక్కని రంగు కావాలనుకుంటే స్వీట్లలో కూడా వాడుకోవచ్చు.



**ఖర్జూరం :** వంటల్లో పంచదార వాడకుండా ప్రత్యామ్నాయంగా ఈ పిండిని వాడుకోవచ్చు. స్వీట్ల తయారీలో, బేకింగ్‌లో వడతారు.

**అనాసపిండి :** కేకులు, పుడ్డింగులు, మిఠాయిల తయారీలో ఈ పిండిని వాడుకోవచ్చు. అద్భుతమైన రుచి.. మనసు దోచే పరిమళం రెండూ వంటకాలకి తోడవుతాయి.



**దానిమ్మ:** కూరలకి పుల్లటి రుచి కావాలనుకున్నప్పుడు, చాట్‌మసాలాకి ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. బేకింగ్, సూపులకు మంచి రుచి ఇవ్వడానికి ఇది ఉపయోగ పడుతుంది.



**ఆరెంజ్, స్ట్రాబెర్రీ మామిడి** పొడులను కూడా బేకింగ్‌లో రుచి కోసం వాడుతుంటారు.



# జల వృద్ధికి ..!

సకల జీవరాశికీ మేలు చేసేది భగవంతుడు ఒక్కడే. కరువు కాటకాలు సంభవిస్తే దేవుడికే మొర పెట్టుకుంటారు. చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. కష్టాల నుంచి విముక్తి ప్రసాదించ మని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణుడే. ఈ లోకాన్ని సదా సంరక్షించే వరుణదేవుడి కరుణ అందరూ పొందాలి. పడమటి దిక్కును పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారతంలో విష్ణు ధర్మోత్తర పురాణాలోన కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే.. నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీనంలో ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిర్లక్ష్యంచేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని, వాటితో విశ్వాన్ని గమనిస్తూ.. ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తాడని పురాణ కథలు చెబుతున్నాయి. వరుణ దేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదీరి ఉంటాడు.ఓం జలబింబాయ విద్మ హే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణః ప్రచోదయాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు.. వరుణుడి సంతానం వరుణ దేవుడు చతుర్భుజాలతో దర్శనమిస్తాడు. భక్తితో ప్రార్థిస్తే ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అతివృష్టీ, అనావృష్టీ ఉండదు సకల సౌభాగ్యాలూ చేకూరతాయి. □

# అలా.. మాట్లాడుతూనే ఉండండి!



పిల్లల ఎదుగుదలలో భాషా నైపుణ్యాలు చాలా కీలకం. అందుకోసం వారికి బొమ్మల పుస్తకాలు చూపిస్తూ ఉంటాం. అయితే వాటినే పదేపదే చూడాలంటే పిల్లలకు బోర్ కొట్టొచ్చు. అందుకు ప్రత్యామ్నాయంగా గతంలో మనకు జరిగిన సంఘటనలను సున్నితంగా వారితో పంచుకోమంటున్నారు పరిశోధకులు. అలా చేస్తే ప్రీస్కూల్ పిల్లల భాషా నైపుణ్యాలు పెరుగుతా యని ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీ చేసిన అధ్యయ నంలో తేలింది. కొంతమంది తల్లిదంనరడులకూ, 3–5 ఏళ్ల పిల్లలకూ మూడు రకాల యాక్టివిటీలను ఇచ్చారు. బొమ్మలపుస్తకాలు, లెగో బ్రిక్స్, గతంలో జరిగిన విషయాల గురించి మాట్లాడటం.. వంటి యాక్టివిటీలు ఇచ్చారు. బొమ్మల పుస్తకాలు చూపిస్తూ మాట్లాడితే వచ్చేలాంటి ప్రయోజనాలే, గతంలో జరిగిన విషయాలను చర్చించి నప్పుడూ వచ్చాయట. అమ్మ, నాన్న ఇద్దరిలో ఎవరు మాట్లాడినా ఫలితాల్లో తేడా లేదట. అందుకే పిల్లలతో కేవలం సమయం గడపడమే కాదు, దాన్ని ఎంత నాణ్యంగా గడుపుతున్నామన్నదీ ముఖ్యమే అంటున్నారు పరిశోధకులు. అందుకే పిల్లలను నిద్రపుచ్చేటప్పుడో లేదా మీకు కుదరిన సమయంలో గతంలో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడుతుంటే వాళ్లలో భాషా నైపుణ్యాలు పెరగటమే కాదు ఊహాశక్తి పెరుగుతుంట.

# గోళ్ల రంగు ఇట్టే మాయం!

ఒక్కోసారి గోళ్ల రంగును తొలగించడానికి రిమూవర్ అందుబాటులో లేకపోవచ్చు. ఇంకొన్నిసార్లు రసాయనాలతో దీన్ని వాడాలనుకోకపోవచ్చు. ఇలాంటప్పుడు మీకీ చిట్కాలు పనిచేస్తాయి.

**డియోడరెంట్ స్ప్రే..** గోళ్ల రంగుపై డియోడరెంట్ని స్ప్రే చేయండి. ఆ వెంటనే టిష్యూతో తుడిచేయండి. నిజానికి ఒకసారి అది పోకపోవచ్చు. ఇలా మరో రెండు సార్లు ఇలా చేస్తే వదిలిపోతుంది.

**లెమన్‌వినెగర్ మిశ్రమం:** రెండు టేబుల్ స్పూన్ల చొప్పున నిమ్మరసం వినెగర్లను తీసుకుని అందులో ముంచిన దూదితో గోళ్లపై రాయండి. కాసేపు అలానే మరోసారి ఆ రసంతో తుడిచేయండి. సులువుగా రంగు పోతుంది.

**ఆల్కహాల్ లేదా పర్ఫ్యూమ్:** ఇవి రెండూ గోళ్ల రంగుని కాటన్ పై వీటిని స్ప్రే చేసి మృదువుగా రుద్దితే సరి.



**టూత్‌పేస్ట్:** జెల్కం కాకుండా వైట్ టూత్‌పేస్టు తీసుకుని గోళ్లపై రాయండి. కాసేపాగి చిన్న బ్రేష్‌తో రుద్దితే పాలిష్ ఊడి పోతుంది. ఒకేసారి పోకపోతే రెండు మూడు సార్లు ప్రయత్నించండి. □

# 'రావు బహాదూర్' నుంచి సెకండ్ సింగిల్ సాంగ్ లాంచ్



సూపర్‌స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, ప్రముఖ దర్శకుడు వెంకటేష్ మహా దర్శకత్వంలో, వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సైకాలజికల్ థ్రిల్లర్ 'రావు బహాదూర్' చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నారు. వెంకటేష్ మహా ఈ చిత్రానికి దర్శకత్వం వహించడమే కాకుండా కథ, ఎడిటింగ్ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్,'ఓ సుందరి' పాట, టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ రోజు చిత్ర బృందం రెండో పాట 'దేశ సంచారిని' విడుదల చేసింది. 'దేశ సంచార్ధి పాట ఆల్బమ్‌కు రెట్రో టచ్, విన్టేజ్ గ్లామర్‌ను తీసుకొచ్చే ప్రత్యేక గీతంగా నిలిచింది. సంగీత దర్శకుడు స్మరణ్ సాయి అందించిన ఈ కంపోజిషన్ ఉత్సాహ భరితమైన బీట్‌లు, ఆకట్టుకునే హుక్స్‌తో అదిరిపోతుంది. రెహమాన్ అందించిన సాహిత్యం, హేమచంద్ర, ప్రియాంక గజానన్ పాడిన తీరు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ చిత్రంలో దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాసర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాకా, మాస్టర్ కిరణ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'రావు బహాదూర్' చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

సత్యదేవ్ మాట్లాడుతూ అందరికీ డ్యాన్స్ విషయంలో ఈ ఒక పాటే కనిపిస్తుంది. కానీ ఇందులో ఇంకో రెండు పాటలు కూడా ఉన్నాయి. నా కెరీర్ లోనే ఫస్ట్ టైం ఈ స్థాయిలో డ్యాన్సులు చేశాను. ఇది సాల్సా స్టయిల్ డ్యాన్స్. నిజానికి ఇలాంటి డ్యాన్స్ చేయాలంటే పది, పదిహేనేళ్ల ప్రాక్టీస్ కావాలి. ఈ పాట చేసినప్పుడు నా కండరాలు, వెన్నుపూస కూడా కొంచెం దెబ్బతిన్నాయి (నవ్వుతూ). కానీ ఫైనల్‌గా పాట చాలా అద్భుతంగా వచ్చింది. ఈ పాటకు 'దేశ సంచారి' అనే లైన్ చాలా చక్కగా కుదిరింది. ఈ సినిమాలో మొత్తం ఏడు గెటప్స్ ఉన్నాయి. అందులో నాకు చాలా ఇష్టమైనది రామప్ప గెటప్.

**వెంకటేష్ మహా.. మిమ్మల్ని చూస్తుంటే మీరు సత్యదేవ్‌లా మారిపోయినట్టున్నారు?**

సత్య, నేను బ్రదర్స్‌లా ఉంటాం. సత్యకు ఏదైనా పెర్ఫార్మెన్స్ గురించి చెబితే, మనం ఏం కోరుకుంటామో దాన్ని అద్భుతంగా తెరపై చూపించగలడు. ఈ పాటలో సత్య డ్యాన్స్ చేస్తుంటే నేను మానిటర్ దగ్గర చాలా ఎక్సైట్ అయ్యేవాడిని. ఈ పాటను రెండు రోజుల్లో షూట్ చేశాం. ఆ రెండు రోజులు కూడా సత్యను చూస్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. ఈ పాట కోసం ప్రొఫెషనల్ క్లబ్ డ్యాన్సర్ హైడీ కరోలాను ఎంపిక చేశాం. ఆమె చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఇందులో ఇంకో రెండు పాటలు కూడా చాలా కొత్తగా ఉంటాయి. ఆ రెండు పాటలు కూడా థియేటర్లలో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని ఇస్తాయి. ఈ సందర్భంగా మీతో ఒక విషయం పంచుకోవాలి. కమల్ హాసన్ గారు ఒకసారి తన రిటైర్మెంట్ గురించి మాట్లాడుతూ, "నా తర్వాతి తరంలో నాలా పెర్ఫార్మ్ చేసే నటుడు కనిపిస్తే నేను రిటైర్ అవుతాను" అన్నారు. ఆయన ఎప్పటికీ రిటైర్ కాకూడదు. కానీ ఆయన స్థాయిలో పెర్ఫార్మ్ చేసే నటుడు మా తరానికి దొరికాడు. ఆయనే సత్యదేవ్. ఈ సినిమాతో సత్య అది ఎచీవ్ చేశాడు.

# 'కామ్రేడ్ కళ్యాణ్' నుంచి సాంగ్ విడుదల

భిన్నమైన కథలు, ఎంటర్‌టైనింగ్ పెర్ఫార్మెన్స్‌తో అలరిస్తున్న 'కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్' శ్రీ విష్ణు, సరికొత్త నేపథ్యంతో కూడిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కామ్రేడ్ కళ్యాణ్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. జానకిరామ్ మారెళ్ల దర్శకత్వంలో, కోన వెంకట్ సమర్పణలో, స్కంద వాహన మోషన్ పిక్చర్స్ లిలిశి బ్యానర్‌పై వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కు ఇప్పటికే అద్భుతమైన స్పందన లభించింది. 1992 నాటి ఆంధ్రఒడిశా సరిహద్దు నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఇందులో మహిమ నంబియార్ కథానాయికగా నటిస్తోంది. చిత్ర బృందం ఈ రోజు ఈ సినిమాలోని మొదటి పాట 'ఒరియా పిల్ల'ను లాంచ్ చేశారు. సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఈ మెలోడీ, ఆకట్టుకునే ట్యూన్‌తో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలను పలికించింది. భాస్కరభట్ల అందించిన సాహిత్యం ఓ ఒరియా యువతిపై ప్రేమలో పడిన యువకుడి భావాలను ఎంతో అందంగా ఆవిష్కరించింది. ప్రేమలో మునిగిపోయిన యువకుడిగా శ్రీవిష్ణు తన సహజమైన నటనతో మెప్పించగా, మహిమా నంబియార్ తన అందంతో, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ చిత్రంలో రాధిక శరత్ కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ ఛాయాగ్రహణం అందించగా, విజయ్ బుల్గానిన్ సంగీతం సమకూర్చారు. చోటా కె.



తృప్తి కలిగింది. ఈ సినిమా విషయంలో నేను చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను" అన్నారు. దర్శకుడు జానకిరామ్ మాట్లాడుతూ 'ఒరియా పిల్ల' పాటను ఒడిశాలో చిత్రీకరించాం. సినిమాలోని నాలుగు పాటలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. ఇంత మంచి ట్యూన్ ఇచ్చిన నా మిత్రుడు విజయ్ బుల్గానిన్‌కు ధన్యవాదాలు' అన్నారు. నిర్మాత వెంకట కృష్ణ కర్నాటి మాట్లాడుతూ 'ఈ పాట మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. శ్రీ విష్ణు నాకు ఒక సోదరుడిలా అండగా నిలిచారు' అన్నారు. సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ మాట్లాడుతూ 'నాకు ఇంత మంచి సినిమా అవకాశం ఇచ్చినందుకు కోనాకు ఎప్పటికీ కృతజ్ఞుడిగా ఉంటాను. జానకిరామ్ తొలి సినిమా చేస్తున్నప్పటికీ ఎంతో అనుభవం ఉన్న దర్శకుడిలా వ్యవహరించారు' అన్నారు. లిరిక్ రైటర్ భాస్కరభట్ల మాట్లాడుతూ 'శ్రీ విష్ణు నటనలో విశ్వరూపం చూపిస్తున్నారు. ఆయనకు పాటలపై కూడా ఎంతో మక్కువ ఉంది' అన్నారు. ఎడిటర్ చోటా కె. ప్రసాద్ మాట్లాడుతూ 'శ్రీ విష్ణుతో నా తొలి సినిమా సామజవరగమన. అది పెద్ద బ్లాక్‌బస్టర్ అయింది. 'కామ్రేడ్ కళ్యాణ్' ఆ విజయాన్ని పదింతలు మించి సాధించాలని కోరుకుంటున్నాను' అన్నారు.

# 'చెన్నై లవ్ స్టోరీ' నుంచి మరో సాంగ్ రిలీజ్



హీరో కిరణ్ అబ్బవరం 'చెన్నై లవ్ స్టోరీ' మూవీ నుంచి మరో సెన్సేషనల్ సాంగ్ 'జిగితార..' వచ్చేసింది. శనివారం సాయంత్రం తిరుపతిలో జరిగిన గ్రాండ్ మ్యూజికల్ ఫెస్ట్ లో ఈ పాటను రిలీజ్ చేశారు. 'జిగితార..' పాటకు అనంత శ్రీరామ్ బ్యూటిఫుల్ లిరిక్స్ అందించగా, సింగర్ కార్తీక్ లవ్ ఫీల్ ప్రతిధ్వనించేలా పాడారు. 'మెలొడీ బ్రహ్మ' మణిశర్మ తనదైన శైలిలో, తనకే సొంతమైన బాణీలో వినసొంపుగా కంపోజ్ చేశారు. 'జిగితార..' పాట ఎలా ఉందో చూస్తే 'జిగితార..జిగితార..దిగినావా మనసారా, ఆకసాన్ని వీడి ఈ ఆకతాయికై భూమి చేరినావు నా మోన దేవతై, బతకాలనున్నదే ఇక నీకు బానిసై, ప్రతి రోజు నీకిలా సేవ సేయడానికై..' అంటూ ప్రేయసి కోసం ఏదైనా చేసే ప్రేమికుడి మనసుకు అద్దం పడుతూ ఆకట్టుకునేలా సాగుతుంది పాట. 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాలో శ్రీ గౌరి ప్రియ హీరోయిన్ నటిస్తోంది. 'కలర్ ఫోటో', 'బేబి' వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్ లో ఈ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందించగా రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం 'చెన్నై లవ్ స్టోరీ' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. జూలైలో ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## తెర

# 26న 'ఒక్కడు' రీ రిలీజ్



సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎమ్మెస్ రాజు నిర్మాతగా ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ దర్శకత్వంలో 2003లో మహేష్ బాబు హీరోగా ప్రేక్షకులకు ముందుకు వచ్చిన చిత్రం ఒక్కడు. సుమారు 23 సంవత్సరాల తర్వాత ఆంధ్ర, తెలంగాణతో పాటు భారతదేశవ్యాప్తంగా 4రీలో తెలుగులో విడుదలవుతుంది. మహేష్ బాబు కమర్షియల్ యాస్పెక్ట్స్‌లో కర్నూలు కొండారెడ్డి బురుజు అంటే ఒక్కడు సినిమా అన్నట్లు ఒక మార్క్ సృష్టించి ఇండస్ట్రీ అంతా షేక్ చేసే విధంగా అద్భుతమైన విజయం సాధించిన ఈ చిత్రం రాధా మాధవి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ సమర్పణలో రామ కృష్ణ గారిచే జూన్ 26వ రీ రిలీజ్ కానుంది. గుణ శేఖర్ కెరియర్‌లో అలాగే మహేష్ బాబు కెరియర్‌లో ఒక మైల్ స్టోన్‌గా నిలిచిన ఈ చిత్రం ప్రేక్షకులందరికీ మరోసారి అలరించేందుకు రానుంది. భూమిక చావ్లా హీరోయిన్గా నటించిన చిత్రంలో ప్రకాష్ రాజ్ విలన్ పాత్రలో నటించారు. ముఖేష్ రిషి, తెలంగాణ శకుంతల, అజయ్, గీత, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, రాజన్, అచ్యుత్ తదితరులు కీలకపాత్రను పోషించారు. ఈ సందర్భంగా దర్శకుడు గుణశేఖర్ మాట్లాడుతూ..... "ఒక్కడు, ప్రతి సంవత్సరం మరింత క్రేజ్ పెంచుకుంటూ ఇప్పటికే ఎన్నోసార్లు రీ రిలీజ్ అయినప్పటికీ మరోసారి రీ రిలీజ్ కు సిద్ధమైంది. ఈ నెల 26వ తేదీన సినిమాను 4రీలో విడుదల కానుంది. అందరిలాగా నేను కూడా ఈ సినిమాను చూసేందుకు చాలా ఎక్సైటింగ్ గా ఉన్నాను. ప్రేక్షకులంతా ఈ సినిమాను మరోసారి 4రీలో చూసి అభినందించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

# 'లవ్ జాతర' నుంచి పోస్టర్ విడుదల



అంకిత్ కొయ్య, మానస చౌదరి హీరో హీరోయిన్లుగా యూజీ ప్రొడక్షన్ బ్యానర్ లో "సమ్మతమే" ఫేమ్ డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి రూపొందిస్తున్న సినిమా "లవ్ జాతర". ఈ చిత్రాన్ని ప్రొడ్యూసర్ కంకణాల ప్రవీణ నిర్మిస్తున్నారు. కంప్లీట్ రోలర్ కోస్టర్ లవ్ ఎంటర్‌టైనర్‌గా "లవ్ జాతర" సినిమా తెరకెక్కుతోంది. ఈ రోజు యంగ్ టాలెంటెడ్ హీరో అంకిత్ కొయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ "లవ్ జాతర" సినిమా నుంచి మేకర్స్ బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ బర్త్ డే పోస్టర్‌లో అంకిత్ కొయ్య కొత్త హెయిర్ స్టైల్‌తో క్యాజువల్ వేర్‌లో క్యూరియస్‌గా చూస్తూ కనిపిస్తున్నారు. ఆయన ఈ సినిమాలో త్రివిక్రమ్ అనే క్యారెక్టర్ లో ప్రేక్షకులకు ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ అందించనున్నారు. 'లవ్ జాతర' చిత్రానికి చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందిస్తుండగా..సుజాత సిద్ధార్థ్ డీవోపీగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలోనే మేకర్స్ ఇవ్వబోతున్నారు.

## గరివిడిలో ఘనంగా యోగా విన్యాసాలు



**గరివిడి , జూన్ 21, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగా దినాన్ని పురస్కరించుకుని గరివిడిలో నిర్వహించిన యోగా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. యోగా ప్రతీ ఒక్కరూ తమ దినచర్యల్లో భాగంగా యోగా సాధన చేయాలని వక్తలు కోరారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా డే కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ప్రదర్శించిన యోగా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ , పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్,వ్యాయమ అధ్యాపకులు పాల్గొన్నారు. విశ్వభారత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గరివిడి రతన్ చంద్ నగర్ కాలనీ లో యోగా గురువు అల్లం కనకేశ్వర రావు నేతృత్వంలో యోగా ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏ సత్య శ్రీనివాస్, బ్రహ్మ కుమారి లత, ఫేకర్ జి ఎం రామ కృష్ణ, ఫేకర్ పర్సనల్ ఆఫీసర్ వై ఆర్ వి సూర్యనారాయణ, మేఘాలయ ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమ డైరెక్టర్ ఎం వి కె నాగేశ్వరరావు, లక్ష్మీ బాయి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు, బ్రహ్మ కుమారి భోగాపురపు శ్రీదేవి, విశ్వ భారత్ ప్రతినిధులు మేధరమెట్ల వెంకటేశ్వర రావు, హరి గంగాధర రావు తదితరులు పాల్గొన్నారు. 150 మంది యోగా విన్యాసాలు చేసి అలరించారు. గరివిడి పశువైద్య కళాశాల లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన యోగా డే కార్యక్రమంలో విద్యార్థులు, ప్రొఫెసర్లు విన్యాసాలు చేశారు. కార్యక్రమంలో విద్యావ్యవహారాల అధికారి డాక్టర్ అన్నే సుప్రియ,డాక్టర్ రవి కుమార్, డాక్టర్ చందన,యోగా టీచర్ సుజాత, వ్యాయమ అధ్యాపకులు త్రినాద్ ప్రభృతులు పాల్గొన్నారు. కొండ పాలెం(గరివిడి)మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఎంపిడిఓ ఎంవిబి సుబ్రహ్మణ్యం, పంచాయతీ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రావు తదితరులు యోగా ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా యోగా గురువులు కనకేశ్వర రావు, సుజాత, తదితరులుకి ఆయా యాజమాన్యాలు దుస్సాలువతో సత్కరించి సముచిత గౌరవాన్ని అందించారు.

## యోగా దినోత్సవం పోటీలలో జిల్లా స్థాయి ఫస్ట్



**లక్క వరపు కోట, జూన్ 21 ప్రభాత వార్త :**

మండలంలోని కళ్ళేపల్లి రేగ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం కోమలి ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన పోస్టర్ మేకింగ్ కాంపిటేషన్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందడం జరిగింది ఈ సందర్భంగా ఆదివారం జరిగిన యోగా డే ఉత్సవాళ్ళో జిల్లా కలెక్టర్ గౌరవ కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి,ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. అని ఎచ్ ఎం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినికి ఎచ్ఎం, ఇతర ఉపాధ్యాయుల అభినందనలు తెలిపారు.

## యోగాతో ఆరోగ్యానికి ఎంతో దోహదం



**పాచిపెంట, జూన్ 21, ప్రభాత వార్త:**

యోగా చేయడం వలన మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహద పడుతుంది అని ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. మండలంలో పి కోన వలస ప్రభుత్వ గిరిజన కళాశాలలో ఆదివారం ఉదయం జాతీయ యోగాదినోత్సవ సంబరాల ఎంపీడీవో బి వి జె పాత్రో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు గూడెపు యుగంధర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన అన్నారు . అలాగే సూర్యనమస్కారాలు,యోగాసనాలు, మెడిటేషన్ చేయడం వల్ల వివిధ రోగాల బారి నుండి రక్షింప పడతామని ఆయన అన్నారు. అలాగే ఎంఈఓ వన్, సత్యనారాయణ మాట్లాడుతూరేపటి పౌరులుగా ఉండే మీరు ఈ కార్యక్రమంలో చేయించే యోగాసనాలు నిత్యం చేయడం ద్వారా శారీరక ధారుద్యం పెంపొందిస్తుందని అన్నారు. ఎంఈఓ2 సతీష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతూ నీ కార్యక్రమం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. అలాగే ఎంపీడీవో పాత్రో మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అదే మన ప్రధానమంత్రి మోడీ, మన ముఖ్యమంత్రి ఆకాంక్షలు అని చెప్పారు. కార్యక్రమము పీడీ , యోగా ఇంచార్జిలు నిర్వహించారు.

## ఎల్. కోటలో తీరని గ్యాస్ కొరత డెలివరీ

### కోడ్‌లు ముందే తీసుకుని గ్యాస్ ఇవ్వకపోవడంపై వినియోగదారులపై ఆందోళన

**లక్కవరపు కోట, జూన్ 21, (ప్రభాత వార్త ):**

లక్క వరపు కోట మండలం లో గల గృహ వినయోగ గ్యాస్ ఉనియోగ దారులకు సరిపడా గ్యాస్ ని భారత్ గ్యాస్ ఏజెన్సీ ఎస్ కోట వారు సరఫరా చేయక పోవడం తో వినియోగ దారులు చాలా ఇబ్బంది పడుతున్నారు బుకింగ్ చేసుకున్న వారి నుంచి ముందుగా ఫోన్ చేసి డెలివరీ కోడ్ లు తీసుకుని నెల రెండు నెలలు గడుస్తున్నా గ్యాస్ ఇవ్వకుండా మళ్ళీ బుక్ చేయమని గ్యాస్ తీసుకొని వచ్చిన సిబ్బంది చెప్పడం తో ఆదివారం ఉదయం వినయోగ దారులు సిబ్బంది తో వాదనకు దిగి ఇస్తే అందరికి గ్యాస్ ఇవ్వండి లేదా వెళ్లి పోండి అని నిరసన తెలిపారు తరువాత బుక్ చేసుకున్న వారందరికీ గ్యాస్ ఇచ్చేందుకు సిబ్బంది ఒప్పుకోవడం తో సమస్య సద్దుమానిగింది అయితే బుక్ చేసుకున్న వారికి 5 రోజుల్లోపు డెలివరీ చేయవలసి ఉండగా నెల రెండు నెలలు గడచినా గ్యాస్ ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు గ్యాస్ అమ్ముకుంటున్నారు అని రెండో సారి బుక్ చేసుకుంటే అప్పుడు గ్యాస్ ఇస్తున్నారు అని వినియోగ దారులు ఆరోపిస్తున్నారు యుద్ధం కారణంగా గ్యాస్ ఇబ్బంది వస్తుంది అని ప్రభుత్వం చెప్పిన మాటలు సాకు గా చూపించి యుద్ధం ముగిసినా గ్యాస్ సరఫరా లోటు లేకున్నా ఇలా వినియోగ దారుల్ని మోసం చేస్తున్నారు అని గ్యాస్ ని 1500 ధరకు అమ్ముకుంటున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి దీని పై మండల సివిల్ సప్లై అధికారిని ఇందిరా ని వివరణ అడగ్గా గ్యాస్ కొరత లేదు అని అందరికి గ్యాస్ అందించేందుకు చర్యలు తీసుకుంటాము అని ఎల్ కోట మేజర్ పంచాయతీ కి ఇతర గ్రామాల కి గ్యాస్ పంపిణి పెంచి ఇబ్బంది లేకుండా చూస్తాను అని చెప్పండము జరిగింది అధిక ధరలు కి గ్యాస్ అమ్మితే చర్యలు తీసుకుంటాము అని అన్నారు

## నెల్లిమర్లలో ఘనంగా యోగా దినోత్సవం



**నెల్లిమర్ల, జూన్ 21, ప్రభాతవార్త:**

మండల కేంద్రం నెల్లిమర్ల తో పాటు మండలంలోని పలుచోట్ల ఆదివారం ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భముగా యోగా గురువులచే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో కమిషనరు కిల్లాన అప్పలరాజు, పట్టణములో గల ప్రముఖులు లెంక అప్పలనాయుడు , జానా ప్రసాద్ , బైరెడ్డి కల్యాణ్ , సీఎంమ్ గేదెల.రాము , నగర పంచాయతీ సిబ్బంది, స్వర్ణ వార్డు సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానం కళ్యాణమండపం ఆవరణలో యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో కమిషనర్ వై. శ్రీనివాసరావు తో పాటు దేవస్థానం ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయి రామాచార్యులు అర్చకులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**రామభద్రపురం, జూన్ 21,ప్రభాత వార్త:**



రామభద్రపురం మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో రత్నం ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ యోగా వలన మానసిక, శారీరక ప్రశాంతత చురుకుదనం వస్తాయన్నారు. యోగా ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చుని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యోగా ట్రైనర్ వెంకట్రావు పాల్గొనేవారికి యోగా ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఏవో సన్యాసిరావు, డిప్యూటీ ఎంపీడీవోలు,పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి చదువుకు ఉపాధ్యాయుడు ఆర్థిక సాయం



**గరివిడి, జూన్ 21 ,ప్రభాత వార్త:**

ఓ పేద విద్యార్థి చదువుకు ఉపాధ్యాయుడు ఆర్థిక చేయూత అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండలం లోని కొండ పాలెం పంచాయతీ ఎస్ వి ఎన్ కాలనీ చెందిన నందు అనే నిరుపేద విద్యార్థి డిగ్రీ చదివేందుకు గాను మూడు వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని గెడ్డపువలస గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రాధానోపాధ్యాయులు రవి కుమార్ అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. విద్య పట్ల తన అభిమానాన్ని నిలుపుకున్నారు. పేద విద్యార్థి నందు ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉజ్వల గ్యాస్ సిలిండర్ల రాయితీలో కోత

### ఇకపై నాలుగు సిలిండర్లే..



**శృంగవరపుకోట,జూన్21, ప్రభాతవార్త :**

పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు అందించే ఉజ్వల గ్యాస్ సిలిండర్ల రాయితీలో కేంద్ర ప్రభుత్వం కోత విధించింది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ప్రధానమంత్రి ఉజ్వల యోజన(పీఎం యూవై)పథకం వినియోగదారులపై ఆర్థిక భారం పడనుంది. గతంలో తొమ్మిది సిలిండర్లను రాయితీపై సరఫరా చేయగా ప్రస్తుతం నాలుగు సిలిండర్లకు కుదించింది. పీఎంయూవై పథకం కింద గ్యాస్ ఏజెన్సీలు ఇప్పటి వరకు గ్యాస్ స్టవ్ తోపాటు సిలిండర్ ఉచితంగా మంజూరు చేశారు. అయితే పథకం ప్రారంభంలో ఏడాదికి తొమ్మిది సిలిండర్ల వరకు పంపిణీ చేసేవారు. ఒక్కోక్క సిలెండర్ పై 300వరకు రాయితీని లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగింది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు దృష్ట్యా ప్రభుత్వం నాలుగు సిలిండర్లకు పరిమితం చేసింది. ఇక నాలుగు మినహాయించి ఉజ్వల లబ్ధిదారులు సిలిండర్లు కొనుగోలు చేస్తే పూర్తి సొమ్ము చెల్లించి తీసుకోవలసిందే. మళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రకటించేంత వరకు ఉజ్వల యోజన లబ్ధిదారులకు రాయితీలో కొత తప్పదు. ఎస్.కోట భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో సుమారు ఐదు వేల ఉజ్వల యోజన కనెక్షన్లు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రెండు నెలలు నుంచి ఉజ్వల యోజన కొత్త కనెక్షన్ల జారీ ప్రక్రియను కూడా నిలిపివేసినట్లు తెలుస్తోంది.

## పోలీసు స్టేషన్‌లో యోగా దినోత్సవం



**శృంగవరపుకోట,జూన్21,ప్రభాతవార్త :**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎస్.కోట పోలీసు స్టేషన్ లో యోగా ఆసనాలు కార్యక్రమం నిర్వహించారు. సీఐ వివిఎన్.మూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు,పోలీసు సిబ్బందితో కలిసి స్టేషన్ ఆవరణలో యోగా ఆసనాలు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ రోజూ యోగా సాధన చేయడం వలన శారీరక దృఢత్వం,మానసిక ప్రశాంతత,రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుదని అలాగే ఒత్తిడి ఆందోళన తగ్గిస్తుందని,శారీరక బలం,గుండె ఆరోగ్యం,ఏకాగ్రత పెరుగదలకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

## శాశ్వత అన్నదానానికి వితరణ



**చీపురుపల్లి ,జూన్ 21, ప్రభాతవార్త :**

చీపురుపల్లి పట్టడానికి చెందిన కరణం మురళీమోహన్రావు న్యాయవాది దంపతులు దశలక్ష్మి ఆదివారం నాడు తమ కుమారుడు కరణం నాగేంద్ర నాయుడు జన్మదిన సందర్భంగా చీపురుపల్లిలో నిర్వహిస్తున్న శ్రీ బాపూజీ వృద్ధ ఆశ్రమానికి శాశ్వత అన్నదాన కార్యక్రమం కొరకు పదివేల రూపాయలు వితరణగా అందజేశారు. వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు కోట్ల లక్ష్మణ్ రావుకు దాతలు నగదును అందజేశారు. కార్యక్రమంలో వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు..

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : డిడిఓ హేమసుందర్



**చీపురుపల్లి, జూన్ 21, ప్రభాతవార్త :**

యోగాతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవాలని చీపురుపల్లి డి డి ఓ కే హేమ సుందర్ అన్నారు. ఆదివారం నాడు 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భముగా మండల ప్రజా పరిషత్, చీపురుపల్లి వారి కార్యాలయ ఆవరణలో మాస్ యోగా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యోగా శిక్షకురాలు గవిడి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి యోగ ఆసనాలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం త పాటు నిత్యజీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకుంటే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు మండల అభివృద్ధి అధికారి ఐ.సురేష్, పరిపాలన అధికారి టి.ప్రవీణ్ డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు, వెలుగు ఏపీఎం నాయుడు, మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బీ వి గోవిందరాజులు మండల స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారులు ప్రజా పతినిధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం

**కురుపాం, జూన్ 21, ప్రభాత వార్త:**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దుకాణంలో మంటలు చలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఆదివారం ఉదయం కురుపాం గ్రామంలో రావాడ రామభద్రపురం జంక్షన్ వద్ద ఉన్న కందుల విశ్వేశ్వరరావు షాపు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. పెద్ద ఎత్తున మంటలు చలరేగడంతో షాపులో ఉన్న విలువైన ప్లాస్టిక్ వస్తువులు వ్యవసాయ పనిముట్లు మంటలో పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు ఐదు లక్షల రూపాయలు వరకు నష్టం వాటిల్లినట్లు స్థానికులు భావిస్తున్నారు. అగ్నిమాపక వాహనము గుమ్మలక్ష్మీపురం నుండి రావడము ఆలస్యం కావడంతో ఈ లోపల మంటలు ఆర్పే ప్రయత్నం ఎస్సై నారాయణ రావు, చొరవతో స్థానికులు సహకారంతో వాటర్ ప్యాకెట్స్‌తో మంటలను అదుపు చేశారు. దట్టమైన పొగ రావటంతో చుట్టుపక్కల ఉన్న షాపులకు వ్యాపించింది. అగ్నిమాపక వాహనం వచ్చి పూర్తిగా మంటలను ఆర్పివేశారు . సంఘటన స్థలానికి పంచాయతీ ఇ ఓ వెంకటనాయుడు, వి ఆర్ ఓ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

**పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి**

అగ్ని ప్రమాదంలో దుకాణం దగ్ధ ము అయిన విషయము తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వెంటనే సంఘట న స్థలానికి చేరుకునే పరిశీలించి విషయం తెలుసుకొని పరామర్శించారు. విద్యుత్ హై వోల్టేజ్ రావటంతో షార్ట్ సర్క్యూట్ వలన షాప్ అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైందని స్థానికులు వివరించారు. కురుపాం లో అగ్నిమాపక కేంద్రము లేకపోవడంతో ప్రమాదం జరిగిన వెంటనే అందుబాటులో లేకుండా పోయిందని ఆమెకు వివరించారు అలాగే జంక్షన్ వద్ద బోర్ వెల్ లేకపోవడం వలన ఇటువంటి సంఘటన జరిగేటప్పుడు నీటి సమస్య ఎదురవుతుందని అంతేకాకుండ వచ్చి పోయే ప్రజలు కు కూడా నీటి సరఫరా కలుగుతుంద ని వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలి అని స్థానిక నాయకులు వివరించారు. సమస్యలు పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

## యోగా వల్ల మానసిక ప్రశాంతత, ఏకాగ్రత

**దత్తిరాజేరు, జూన్ 21, ప్రభాతవార్త :**



ప్రతిరోజు యోగ సాధన చేయడం వల్ల శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత మరియు ఏకాగ్రత పెరుగుతాయని ఎంపీడీవో కిషోర్ కుమార్ తెలిపారు అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా దత్తిరాజేరు జిల్లా పరిషత్ హై స్కూల్లో అధికారులతో కలిసి ఆదివారం యోగాసనాలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాసనాలు ప్రాణాయామం చేయడం వల్ల శారీరక మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు సంస్కృతంలో యూజ్ అనే పదము నుండి యోగ వచ్చిందని దీని అర్థం కలియక లేదా ఏకీకృత ఇది వ్యక్తిగత స్పృహను విశ్వస్పృహాలతో అనుసంధానం చేయడానికి చూచిస్తుంది ఇది కేవలం ఆసనాలు మాత్రమే కాదు శరీరశీ మనస్సు మరియు శ్వాసలమధ్య సమతుల్యతను సాధించే ఒక జీవన విధానం యోగ ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన యోగా దినోత్సవం జరుపుకుంటారు దీని కారణం ఆ రోజున ఉత్తరార్థ గోళంలో అత్యధిక పగటి సమయం ఉంటుంది ఎక్కువ పగటి సమయం ఉండడంతో ఈ రోజున యోగా దినోత్సవం గా 2015 జూన్ 21 నుంచి ప్రారంభమైంది జరిగిందన్నారుకేంద్రియాలను వశపరచుకుని చిత్తమని ఈశ్వరుడు మీద పెట్టడమే యోగ అని తెలిపారు ఆయన వెంట ఏ.వో శివాజీ ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు.

## రోడ్డు ప్రమాదాలు , గంజా రవాణాపై అవగాహన

**లక్కవరపు కోట, జూన్ 21, (ప్రభాత వార్త):**



మండలం లోని ఆటో డ్రైవర్ లకు యూనియన్ నాయకులకు ఎల్ కోట పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రామకృష్ణ రోడ్డు ప్రమాదాల నివారణ గంజాయి అక్రమ తరలింపు పై ఆదివారం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్ పి కార్యాలయం నుంచి వచ్చిన అవగాహనా పోస్టర్లు ఆటో లకు అతికించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు నివారణలలో ప్రజలు భాగస్వామ్యాల చేస్తూ ట్రిఫిక్ రూల్స్ పాటించానివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ జే.రామకృష్ణ హెచ్చరించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25

## ప్రశాంతంగా ముగిసిన నీట్ పునః పరీక్ష

**విజయనగరం, జూన్ 21, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో నీట్ పునః పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. విజయనగరంలో ఏర్పాటు చేసిన ఆరు కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పునః పరీక్షకు మొత్తం 1,901 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, వారిలో 1,745 మంది విద్యార్థులు మాత్రమే పరీక్ష రాశారు. మిగిలిన 156 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశాలమేరకు పరీక్షా నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ నేరుగా రంగంలోకి దిగి, పలు పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా, నిబంధనలకు అనుగుణంగా పరీక్ష జరుగుతున్న తీరును ఆయన పర్యవేక్షించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో పరీక్షా ప్రక్రియ సజావుగా సాగింది.

## ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం

**విజయనగరం, జూన్ 21, ప్రభాతవార్త:**



నేడు యాత్రికం అవుతున్న దైనందిక జీవితంలో యోగా ఆరోగ్యానికి రక్షణ ఇస్తుంది అని, మానవునికి యోగ మరియు జ్ఞానం మానవ జీవితానికి ఆరోగ్యం ప్రశాంతను కలుగ జేస్తుంది అని గౌరవ బబితా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ అధికార సంస్థ చైర్మన్ విజయనగరం ఈ రోజు రాజీవ్ ఇండోర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగ దినోత్సవంగా సందర్భంగా పేర్కొనిరి, ప్రస్తుతం దైనందన జీవితంలో మారుతున్నా వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఆహార పదార్థాలను మార్చుకొని ఆరోగ్యానికి సరిపడే ఆహారం తీసుకొని వ్యాయామం, యోగా, మెడిటేషన్ ద్వారా మనిషి జీవన ప్రమాణాన్ని పెంచుకొని ఆరోగ్యంగా జీవించవచ్చు అని కోర్ట్ సిబ్బంది మరియు జూనియర్, సీనియర్ న్యాయవాదులను ఉద్దేశించి పేర్కొన్నారు. వ్యాయామం వల్ల దీర్ఘ కాలిక వ్యాధులను తగ్గించుకోవచ్చు అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పేర్కొనిరి. ఈ కార్యక్రమం లో గౌరవనీయులైన శ్రీమతి ఖ. విజయకళ్యాణి మొదటి శ్రేణి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, గౌరవనీయులైన దీ. అప్పలస్వామి , కుటుంబ న్యాయ స్థానంమూడవ అదనపు జిల్లా న్యాయ మూర్తి, గౌరవ వీ. శ్రీధర్ గారు స్పెషల్ జడ్జి ఫర్ ట్రయిల్ అఫ్ కేసు అండర్ నాల్గవ అదనపు జిల్లా న్యాయ మూర్తి, గౌరవ +.దుర్గయ్య,ౡూౡూఖూ జడ్జి, గౌరవ ఐతీ.ౘా. కృష్ణ ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి జిల్లా న్యాయ అధికార సంస్థ, విజయనగరం, గౌరవ రమేష్ నాయుడు , సీనియర్ సివిల్ జడ్జి విజయనగరం, గౌరవ వి. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, గౌరవ చీూ ఎ= తేజా చక్రవర్తి, మొదటి శ్రేణి జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, గౌరవ కుమారి బుజ్జి గారు, మొబైల్ కోర్టు న్యాయ మూర్తి, గౌరవ శ్రీమతి శ్రీవిద్య, ఇఎఅంవ కోర్టు న్యాయ మూర్తి, గౌరవ బెల్లనా రవి నలితం రమేష్,ప్రెసిడెంట్ విజయనగరం అసోసియేషన్, ఇతర సీనియర్ జూనియర్ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, లైజెన్ అధికారులు పాల్గొన్నారు. యోగ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి విజయనగరం దీూ= అసోసియేషన్ తరుపున సిబ్బందికి బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేసారు

## కేజీబీఎస్ విద్యార్థిని ఆకస్మిక మృతి

**వేపాడ, జూన్ 21 ప్రభాతవార్త :**

మండలం బక్కు నాయుడుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జాకేరు గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని వారధి బిందు మాధవి హాస్టల్ గదిలో ఆకస్మికంగా అస్వస్థతకు గురై మృతి చెందింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. హాస్టల్ గదిలో ఉన్న సమయంలో బిందు మాధవి నోటిలో నుంచి నురగ రావడం గమనించిన తోటి విద్యార్థినులు వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. దీంతో పాఠశాల సిబ్బంది ఆమెను అత్యవసరంగా వేపాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె అపస్మారక స్థితిలో ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఆసుపత్రిలో 108 అంబులెన్స్ సిబ్బంది సీపీఆర్ నిర్వహించినప్పటికీ ఫలితం లేకపోవడంతో విద్యార్థిని మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. అనంతరం మృతదేహాన్ని స్వగ్రామమైన జాకేరుకు తరలించారు. ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. విద్యార్థిని ఆకస్మిక మృతితో పాఠశాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం



**సాలూరు, జూన్ 21, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 12వ ఇంటర్నేషనల్ యోగా డే ఉత్సవాలలో భాగంగా కమీషనర్ టిటి రత్నకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మెగా ఈవెంట్ వేడుకగా నిర్వహించారు. అందులో భాగం యోగాంధ్ర ప్రోగ్రామ్స్ కోసం మాస్టర్ ప్లానర్స్ 13 మందిని సెలెక్ట్ చేసారు. ఈ మేరకు యోగాంధ్రను విజయవంతం చేయడంతో వారికి కమీషనర్ చేతుల మీదుగా దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం కాలేజ్ ఆవరణలో ఉన్నతాధికారులు ఇంకా మున్సిపల్,సచివాలయ సిబ్బంది, మహిళలు,యూత్ పాలని యోగభ్యాసం చేశారు. మున్సిపల్ డిఈ ప్రసాద్,ఆర్టీసీ డిఎం ఆచారి, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ చిట్టి,కేతిరెడ్డి.చంద్ర, చక్రి,తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి రూ. 1,50,000 విరాళం

**దత్తిరాజేరు, జూన్ 21, ప్రభాతవార్త :**

మండల పరిధిలోగల పాచలవలస గ్రామంలో నూతనంగా నిర్మించన శ్రీశ్రీశ్రీ కోదండరామ రామాలయ నిర్మాణము కొరకు మరియు విగ్రహాలుకు విశాఖ జిల్లాకు చెందిన క్రీస్తు శేషులు కనుమూరి సీతారామరాజు జ్ఞాపకార్ధ కొరకు ఆయన భార్య అయిన చంద్ర కుమారుడు వరుణ్ బాబు తండ్రి జ్ఞాపకార్థం కోసం రామాలయ నిర్మాణానికి మరియు విగ్రహాలు కొరకు రూ 1,50,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని గ్రామ పెద్దలకు కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ రామాలయానికి విగ్రహాలకు విరాళాలు ఇచ్చిన చంద్ర వరుణ్ బాబు వారి కుటుంబ సభ్యులకు సీతారాములు ఎల్లవేళలా ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు సిద్ధించాలని శ్రీరాముని ప్రార్థిస్తున్నాము.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ

**విజయనగరం, జూన్ 20, ప్రభాతవార్త:**



మండలంలో జొన్నవలస గ్రామం లో స్థానిక ఎంపీటీసీ సభ్యులు పూసపాటి రాజేష్ బాబు అధ్యక్షతన జరిగిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమానికి విచ్చేసిన విజయనగరం లోక్ సభ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు రైతాంగానికి యూరియా వాడకం తగ్గించి నాణ్యమైన ఉత్పత్తులు పండించే అవకాశం ఉంటే ఎగుమతులకు మంచి అవకాశం ఉంది అని...మరియు ఆఫైమ్స్ యాప్ విధానం ఎరువు కార్డుల వలన రైతులకు సంబంధించిన పంట భూమికి నిర్దేశించబడిన యూరియా డీ ఏ పి బాగ్స్ తప్పని సరిగా అతనికి అందేలా ప్రభుత్వం ఆఫైమ్స్ యాప్ ను రూపొందించడం జరిగింది అని...ఈ విధానం లో ఆ రైతు కు రావాల్సిన ఎరువు ఆ రైతు వెళ్ళి తీసుకోవాలి తప్ప ఇంక ఎవరికీ ఇవ్వడం జరగదు...కావున ఎరువు తప్పుదారులు పట్టడం అనేది జరగదు అని హామీ ఇచ్చారు...మండలం లో 4605 లబ్ధి దారులకు సంబంధించి రూ.2 కోట్ల 95 లక్షలు విడుదల జరిగినట్లు ప్రకటించిన పిదప రైతులకు కౌలు కార్డులు,ఎరువు కార్డులు, ఖరీఫ్ 2026 కి సంబంధించి వరి విత్తన పంపిణీ కార్యక్రమాన్ని కూడా లాంఛనంగా ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రోతు బంగార్రాజు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జొన్న వలస అధ్యక్షులు పి. వి. నరసింహ రాజు ,స్థానిక ఎంపీటీసీ సభ్యులు పి. రాజేష్ బాబు ,రాకోడు ఎంపీటీసీ సభ్యులు వేచలపు శ్రీనివాస్ రావు , గంట పోలి నాయుడు ,పి.అప్పల నాయుడు ,వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.మహారాజన్ ,ఎంపీడీఓ నాయకులు,సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

22-06pg10.qxdo/p:22-06pg10.qxd 1/1/02 7:06 AM Page 1






# విధ్వంసంతో జవాబిచ్చిన వైభవ్

## ట్రై సిరీస్ యువ భారత్ కైవసం

**దంబుల్లా, జూన్ 21:** ఏ జట్ల ముక్కోణపు వన్డే టోర్నీలో భారత్ యువ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్లో శ్రీలంక-ఏ జట్టును చిత్తు చేసింది. తిలక్ వర్మ నేతృత్వంలోని యువ భారత్ ఏకంగా 66 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ట్రోఫీ అందుకుంది.

378 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక-ఏ బ్యాటింగ్‌లో విఫలమైంది. ఆరంభంలోనే యష్ ఠాకూర్.. లంకేయులు టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. ఓపెనర్లు నిరోషన్(25), అవిష్క ఫెర్నాండో(3), నువిందు ఫెర్నాండో(21)ను అవుట్ చేయడంతో శ్రీలంక-ఏ 75 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ తరుణంలో సమరవిక్రమ (44 బంతుల్లో 52), సహన్ అరచ్చిగే(39),వనుజ సహన్(69 బంతుల్లో 62), విజయకాంత్(39) నిలకడగా రాణించడంతో శ్రీలంక-ఏ స్కోరు 300 పరుగుల దాటింది.రన్ రేట్ ఒత్తిడి పెరగడంతో శ్రీలంక వరుస క్రమంలో వికెట్లు కోల్పోయింది. చివరకు 47.1 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. స్పిన్నర్ విజయ్ నిగమ్ కూడా 3 వికెట్లతో చెలరేగి శ్రీలంక జట్టు పతనాన్ని శాసించాడు. యువ భారత్ బౌలర్లలో యష్ ఠాకూర్, విజయ్ నిగమ్ చెరో మూడు వికెట్లు, అనుకుల్ రాయ్ 2 వికెట్లు పడగొట్టారు.

అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్-ఏ జట్టుకు 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ(29 బంతుల్లో 94; 10 ఫోర్లు, 8 సిక్స్‌లు) కళ్లు చెదిరే స్టార్టింగ్ ఇచ్చాడు. లంక బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ ప్రియాన్ష్ ఆర్య(39)తో కలిసి తొలి వికెట్‌కు 9 ఓవర్లలో 132 పరుగులు అందించి పటిష్ట పునాది వేశారు. అయితే నాలుగు పరుగుల తేడాతో వైభవ్, ప్రియాన్ష్ ఆర్య అవుటవడంతో కాస్త తడబడింది.

**తిలక్ కెప్టెన్ ఇన్నింగ్స్...ఆఖర్లో అనుకుల్ మెరుపులు**

ఈ దశలో రుతురాజ్ గైక్వాడ్(51 బంతుల్లో 40), కెప్టెన్ తిలక్ వర్మ(90 బంతుల్లో 67) ఇన్నింగ్స్‌ను నిలబెట్టే బాధ్యత తీసుకున్నారు. మరో వికెట్ కోల్పోకుండా భారత్ స్కోరును 200 మార్కు దాటించారు. రుతురాజ్ అవుటైనా కుమార్ కుషాగ్ర(36)తో కలిసి తిలక్ వర్మ నాల్గో వికెట్‌కు 63 రన్స్ జోడించారు. అర్ధసెంచరీ చేసిన తిలక్, కుషాగ్ర వెంటవెంటనే అవుటైనా స్లాగ్ ఓవర్లలో బ్యాటింగ్‌కు వచ్చిన అనుకుల్ రాయ్ కేవలం 15 బంతుల్లోనే 39 రన్స్‌తో మెరుపులు మెరిపించడంతో భారత్ భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 377 పరుగుల భారీ స్కోరు చేసింది.

*వైభవ్ సునామీ ఎలా ఉంటుందో.. ఎలా గాయ్ గత్తర్ చేస్తుందో ప్రతి టోర్నీల్లోనూ కనబడుతూనే ఉంది. ఐపీఎల్‌లోనూ మహామహా అనుకున్న బౌలర్లను నిలబెట్టి సిక్సుల వర్షం కురిపించాడు. అయినా ఇంకా అతన్ని పిల్ల బచ్చాగాడిగానే తలపోశారు లంకేయులు.తెలియక అపుడు కన్నెంచి ఇపుడు దెబ్బతిన్నారు. వైభవ్ కూడా తనకు కోపమొస్తే ఆ విధ్వంసం ఎంతలా ఉంటుందో లంక ఆటగాళ్లకు బ్యాట్‌తో రుచి చూపించాడు. పూనకం వచ్చినట్లు వైభవ్ వచ్చిన బంతిని వచ్చినట్లే బాదేస్తుంటే లంక బౌలర్లు చేష్టలుడిగిపోయారు. తొలి బంతితో మొదలైన విధ్వంసం 28వ బంతి వరకూ కొనసాగింది.ఆడుతోంది వన్డేనా టీ20 అన్న భ్రమలో లంకేయులను ముంచితేల్చాడు.*

**దంబుల్లా, జూన్ 21:** భారత్-ఎకు తొలిసారి ఎంపికై ఆడుతున్న వైభవ్.. ఈ ముక్కోణపు ఏ సిరీస్‌లో పెద్దగా ఆడిందేమీ లేదు.లీగ్ స్టేజ్‌లో శ్రీలంకపై 14, 21 పరుగులు.. ఆఫ్ఘనిస్తాన్‌పై 44, 38 పరుగులు... ఇక సూపర్ ఓవర్‌లో వైభవ్ వైఫల్యం చూశాక.... అతన్ని లంకేయులు గెలికారు. దీంతో వైభవ్ కూడా వారికైతే దూసుకెళ్లడం.. ఇది అనవసర రాద్ధాంతానికి దారితీసింది. తనపై వచ్చిన విమర్శకులు, అనవసరంగా గెలికిన లంక ఆటగాళ్లకు ఒక్క ఇన్నింగ్స్‌తో వైభవ్ దిమ్మతిరిగి పోయే సమాధానమిచ్చాడు. ఎందుకురా అనవసరంగా 90లోకి పెట్టుకున్నాం వీడితో అనేంతలా వైభవ్ రెచ్చిపోయాడు.శ్రీలంకతో వచ్చింది మొదలు బాదుడే పనిగా పెట్టుకున్న వైభవ్... తాను ఎదుర్కొన్న తొలి బంతినే బౌండరీగా మలిచాడు. 28 బంతుల వరకు వైభవ్‌ను ఇన్నింగ్స్ కొనసాగించాడు.

**4,4,4,6,6,0,6,4,4,6,6**

ఈ 11 బంతుల్లో వచ్చిన పరుగులు చూస్తే వైభవ్ విధ్వంసం ఎంతలా కొనసాగిందో ఊహించుకోవచ్చు. తాను ఎదుర్కొన్న 11 బంతుల్లో ఒకే ఒక డాట్ బాల్. మిగతా అన్ని బంతులు ఫోర్లు, సిక్సర్లే. 5 ఫోర్లు, మరో అయిదు సిక్స్‌లతో లిస్ట్-ఏ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును తన పేరిట లిఖించాడు. వైభవ్ ఆ తర్వాత సెంచరీ వైపు పరిగెత్తాడు. చూస్తుండగానే 90లోకి వచ్చిన వైభవ్ 29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 94 పరుగులు చేసి ఔటయ్యాడు. వైభవ్ కాస్త కొంచెం ఓపిక వహించి ఉండుంటే లిస్ట్-ఏ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు కూడా ఖాతాలో చేరేది. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఏబీ డివిలియర్స్ 16 బంతుల్లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ, 31 బంతుల్లో ఫాస్టెస్ట్ సెంచరీ సాధించాడు. ఆ విధంగా చూస్తే ఏబీ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ గాల్లో కలిసింది.

వైభవ్ దెబ్బకు లంక పేసర్ షిరాజ్, సమురిక జడుసుకున్నారు. షిరాజ్ ఓవర్లో 4, 6, 6, 6, 4తో 26 రన్స్... సమురిక ఓవర్లో 4, 1, 4, 6, 6, 4తో 25 రన్స్ సాధించాడు. వైభవ్ విధ్వంసంతో భారత్ స్కోరు మూడో ఓవర్లోనే 50 మార్కు, ఆరో ఓవర్లో వంద మార్కు దాటింది. వైభవ్ అవుటయ్యేటప్పటికీ భారత్ స్కోరు 8.5 ఓవర్లలో 132 రన్స్. వన్డేను సైతం టీ20లా వైభవ్ దుమ్మురేపుతుంటే మరో ఎండ్‌లో ప్రియాన్ష్ ఆర్యా ప్రేక్షకుడిగా చూస్తుండిపోయాడు. మొత్తం మీద తృటిలో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు మిస్‌చేసుకున్న వైభవ్ తనను అనవసరంగా గెలికి తప్పు చేసిన లంక ఆటగాళ్లకు బ్యాటింగ్ పవర్ రుచి చూపించడంతో పాటు ప్రతీకారం తీర్చుకున్నాడు. మెన్ ఇన్ బ్లూ సీనియర్ టీమ్ ఎంట్రీకి తనకున్న అర్హతేమిటో చాటిచెప్పాడు.

# భారత్ గెలుపును లాక్కెళ్లిన కాప్




**మాంచెస్టర్, జూన్ 21:** మహిళా టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌కు తొలి ఓటమి ఎదురైంది. టీమిండియా గెలుపు ఆశలకు మరిజాన్నే కాప్(45 బంతుల్లో 81; 7 ఫోర్లు, 4సిక్స్‌లు) గండి కొట్టింది. ఒంటరిపోరాటంతో సౌతాఫ్రికాకు మరో అయిదు బంతులుండగానే 6వికెట్ల విజయాన్ని అందించింది. భారత్ విమెన్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 158 రన్స్ చేయగా, సౌతాఫ్రికా 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి గెలుపొందింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో పాకిస్తాన్, న్యూజిలాండ్‌లపై నెగ్గిన భారత్ విమెన్ టీమ్... ఈ మ్యాచ్‌లోనూ బ్యాటింగ్‌లో రాణించింది. స్మృతి మంధాన(17), షఫాలీ వర్మ(31) తొలి వికెట్‌కు 30 పరుగులు అందించారు. ఆ తర్వాత తడబడింది. 83 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సింగ్ 24 రన్స్,దీప్తి శర్మ 29 రన్స్,రిచా ఘోష్ 15 రన్స్‌తో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 158 రన్స్ చేయగలిగింది.

159 రన్స్ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా 25 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి తడబడింది. కడప బిడ్డ శ్రీచరణి ఖాతాలో ఈ రెండు వికెట్లు చేరాయి. అయితే తాజ్మిన్ బ్రిట్స్(40), మరిజాన్నే(81) నిలకడగా ఆడుతూ మూడో వికెట్‌కు 97 పరుగులు సాధించి పటిష్ట పరిచారు. చివర్లో ఓ రెండు వికెట్లు వేగంగా కోల్పోయినా మరో ఎండ్‌లో మరిజాన్నే బౌండరీ, సిక్స్‌తో మ్యాచ్ ముగించింది. భారత విమెన్ బౌలర్లలో శ్రీచరణి మూడు వికెట్లు తీసింది.



# ట్రోఫీతో మెరిసిన ఉమెన్ హాకీ

**ఆక్లాండ్, జూన్ 21:**ఎఫ్ఐహెచ్ హాకీ విమెన్స్ నేషన్స్ కప్‌లో అజేయ జైత్రయాత్ర కొనసాగించిన భారత అమ్మాయిలు ట్రోఫీతో మెరిశారు. ఫైనల్లో అతిథ్య న్యూజిలాండ్ జట్టును 2-0 గోల్స్ తేడాతో చిత్తుచేసింది. ట్రోఫీ అందుకోవడంతో పాటు ఈ అద్భుత విజయంతో వచ్చే సీజన్ ఎఫ్ఐహెచ్ హాకీ విమెన్స్ ప్రో లీగ్‌కు అర్హత సాధించింది. గ్రూప్ స్టేజ్‌లో అమెరికాపై 3-2తో, జపాన్‌పై 2-1తో, ఉరుగ్వేపై 3-2తో ఓడించిన భారత్ విమెన్స్.. సెమీఫైనల్లో చిలీపై 6-0 గోల్స్‌తో చిత్తు చేసింది. ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించి, రెండోసారి ఈ ప్రతిష్టాత్మక నేషన్స్ కప్‌ను అందుకుంది. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచిన హాకీ మహిళల జట్టును ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారు.

**ఆరంభం నుంచే ఆధిక్యం**

ఫైనల్ మ్యాచ్ ప్రారంభమైన కొద్ది నిమిషాలకే భారత్ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఆట 4వ నిమిషంలోనే నవనీత్ కౌర్ అద్భుతమైన ఫీల్డ్ గోల్ తో భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత 15వ నిమిషంలో సునేలితా టొప్పో మరో గోల్ చేయడంతో భారత్ ఆధిక్యం 2-0కు చేరుకుంది.సొంత ప్రేక్షకుల మధ్య ఆడిన న్యూజిలాండ్ జట్టు పుంజుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, ఇండియన్ డిఫెండర్లు ప్రత్యర్థికి గోల్ చేసేందుకు అవకాశమివ్వలేదు.న్యూజిలాండ్ గోల్స్ అవకాశాలకు భారత గోల్‌కీపర్ అడ్డుగా నిలిచింది.

**ఆ ఇద్దరికి అవార్డులు**

ఫైనల్లో ఆల్‌రౌండ్ పర్ఫామెన్స్‌తో అదరగొట్టిన భారత ప్లేయర్ లాల్‌రెమ్‌సియామి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకుంది. మరోవైపు, 6 గోల్స్‌తో భారత స్టార్ స్ట్రైకర్ దీపిక...అమెరికా ఫార్వర్డ్ యాష్లే సెస్సాతో కలిసి టోర్నీ జాయింట్ హైయెస్ట్ స్కోరర్‌గా నిలిచింది.

# ఇంగ్లండ్‌తో సిరీస్‌కు కోహ్లీ ఇన్, యశస్వీ ఔట్

**ముంబై, జూన్ 21:** ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. అఫ్గాన్‌తో వన్డేలకు గాయం కారణంగా దూరమైన స్టార్ విరాట్ కోహ్లీ తిరిగి జట్టులోకి వచ్చాడు. అతడితో పాటు ఏస్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కూడా పునరాగమనం చేశాడు. విరాట్ కోహ్లీని ఎంపిక చేసినప్పటికి సిరీస్ ఆరంభానికి ముందు తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఇక అఫ్గాన్‌తో ఆఖరి వన్డేలో సెంచరీతో సత్తాచాటిన యువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్‌కు మాత్రం చోటు దక్కలేదు. తన చివరి మూడు వన్డేలలో రెండు శతకాలు సాధించినప్పటికీ జైస్వాల్‌ను సెలక్టర్లు పక్కన పెట్టారు. మూడు వన్డేల సిరీస్ జూలై 14 నుంచి ప్రారంభం కానుంది. తొలి వన్డే 14న ఎడ్జ్‌బాస్టన్‌లో, ఎండో వన్డే 16న కార్డిఫ్‌లో, మూడో వన్డే 19న లార్డ్స్‌లో జరగనుంది.

**భారత జట్టు:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, గుర్నూర్ బ్రార్



**తెలంగాణ టి20 లీగ్ అట్టహాసంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మహ్మాద్ సిరాజ్, బ్రాండ్ అంబాసిడర్ విజయ్ దేవరకొండ హాజరయ్యారు. మ్యూజిక్ దర్శకుడు తమన్ ప్రత్యేక ప్రదర్శన టోర్నీ ఆరంభ వేడుకల్లో హైలైట్‌గా నిలిచింది. 8 జట్లు, 21 రోజుల పాటు 32 మ్యాచ్‌లు ఆడనున్నాయి. తొలి మ్యాచ్‌లో పాలమూరు స్ట్రయికర్స్‌పై అన్విత ఖమ్మం ఏసెస్ గెలుపొందింది.**

# టాప్ తొమ్మిది కంపెనీల మార్కెట్ క్యాప్




# రూ.2.15 లక్షల కోట్లు పెరుగుదల

**న్యూఢిల్లీ, జూన్ 21:** ప్రపంచ మార్కెట్లలో రిస్క్ సెంటిమెంట్ మెరుగుపడటంతో గత వారం దేశంలోని టాప్10 అత్యంత విలువైన కంపెనీలలో తొమ్మిది సంస్థల సంయుక్త మార్కెట్ విలువ రూ.2.15 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఇందులో భారతి ఎయిర్‌టెల్ అత్యధిక లాభం పొందిన సంస్థగా నిలిచింది.భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడం, ముడి చమురు ధరలు క్షీణించడం, అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల వాతావరణం నెలకొనడం వల్ల భారత ఈక్విటీ మార్కెట్లు కోలుకున్నాయని మార్కెట్ నిపుణులుఅంచనావేసారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, వెల్త్ టెక్ సంస్థ ఎన్‌రిచ్ మనీ సీఈఓ పొన్‌ముడి ఆర్ మాట్లాడుతూ, చర్చలు ఇంకా కొనసాగుతున్నప్పటికీ భౌగోళిక రాజకీయ అనిశ్చితి తగ్గడం మార్కెట్ సెంటిమెంట్‌ను గణనీయంగా మెరుగుపరిచిందని పేర్కొన్నారు.

టాప్10 కంపెనీల్లో భారతి ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ అత్యధికంగా రూ.52,432.67 కోట్లు పెరిగి రూ.11.63 లక్షల కోట్లకు చేరుకుంది.ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ.51,675.23 కోట్లు పెరిగి రూ.5.57 లక్షల కోట్లకు చేరుకుంది.బజాజ్ ఫైనాన్స్ విలువ రూ.26,553.71కోట్లు పెరిగి రూ.5.99 లక్షల కోట్లకు చేరుకోగా, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.22,464.02 కోట్లు పెరిగి రూ.17.72 లక్షల కోట్లకు చేరింది.అలాగే లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.21,929.12 కోట్లు పెరిగి రూ.5.79 లక్షల కోట్లకు చేరగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) విలువ రూ.16,753.57 కోట్లు పెరిగి రూ.9.55 లక్షల కోట్లకు చేరింది.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువ రూ.11,948.72 కోట్లు పెరిగి రూ.12.01 లక్షల కోట్లకు చేరగా, హిందుస్థాన్ యూనిలీవర్ విలువ రూ.6,661.10 కోట్లు పెరిగి రూ.5.16 లక్షల కోట్లకు చేరింది.

ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ.4,724.22 కోట్లు పెరిగి రూ.9.66 లక్షల కోట్లకు చేరుకుంది.అయితే, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ విలువ మాత్రం రూ.12,699.49 కోట్లు తగ్గి రూ.7.69 లక్షల కోట్లకు పడిపోయింది.

# బలంగా తెలంగాణ ఆర్థిక పునాది

## తగ్గుతున్న అప్పుల భారం ప్రపంచ బ్యాంకు నివేదిక

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త**

తెలంగాణలో ఆర్థిక స్థిరత్వం ఎంతో మెరుగ్గా ఉందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్‌పాలసీ(ఎన్ఐపీఎఫ్‌పీ) ప్రపంచ బ్యాంకు నివేదిక తెలిపింది. రుణాలు, హామీలు, ఇతర భారాలు ఆందోళనకరంగా ఉన్నా, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు బలమైన ఆర్థిక సామర్థ్యం ఉందని స్పష్టం చేసింది.ప్రపంచ బ్యాంకుతో కలిసి గత ఏడాది అక్టోబరులో జరిపిన 3వ రాష్ట్రాల ఫోరమ్‌చర్చల ఆధారంగా ఎన్ఐపీఎఫ్‌పీ తాజా నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రాలు ఆర్థికంగా బలంగా, అభివృద్ధి దృక్పథంతో, ఆర్థికంగా స్థిరత్వంతో ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని స్పష్టం చేసింది. బడ్జెట్‌లో పేర్కొన్న అంచనాల కన్నా మించి తెలంగాణ ప్రభుత్వం అధికంగా అప్పులు చేసిందని పేర్కొంది. అయితే, గత మూడేళ్లుగా ఈ అప్పులు తగ్గిపోతుండటం మంచి పరిణామంగా వ్యాఖ్యానించింది. తెలంగాణను తీవ్ర ఒత్తిడి కలిగిన రాష్ట్రాల క్యాటగిరీలో చేర్చలేమని, కానీ రుణానికి సంబంధించిన ముప్పులు తెలంగాణకు కూడా తీవ్రంగా ఉన్నాయని వివరించింది. తెలంగాణలో సామాజిక దృక్పథంతో బడ్జెట్ వ్యూహాలను రూపొందిస్తున్నారని, మౌలిక సదుపాయాల ఆధారిత అభివృద్ధి వ్యూహాలపై కాకుండా సంక్షేమం,ఆరోగ్యం, విద్య, సామాజికాభివృద్ధిపై దృష్టి సారించారని నివేదిక పేర్కొంది. రెవెన్యూ సమీకరణ,ఆరోగ్యకరమైన ఆర్థిక చర్యల మూలంగా తెలంగాణ స్థూలంగా ఆర్థిక ఆరోగ్య సూచికలో అగ్ర స్థానంలో చేరిందని తెలిపింది. ఇందుకు బలమైన పన్ను వసూళ్లు, ఆదాయాన్ని సేకరించగలిగిన మెరుగైన సామర్థ్యం, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆర్థిక పునాది బలంగా ఉండడం కారణమని విశ్లేషించింది. ఆర్థిక స్థిరత్వం తెలంగాణలో మెరుగ్గా ఉన్నప్పటికీ, బలంగా లేదని తేల్చింది. రాష్ట్రంలో ఆర్థిక ఆర్థిక స్థిరత్వం 61.9 శాతంగా ఉందని వివరించింది. దీంతో తెలంగాణను దిగువన ఉన్న రాష్ట్రాల జాబితాలో కాకుండా మధ్యశ్రేణి రాష్ట్రాల్లో చేర్చవచ్చని పేర్కొంది. తెలంగాణలో కూడా రెవెన్యూ వసూళ్ల కంటే హామీల భారం కూడా అధికంగా ఉందని, ఇది జీఎస్‌డీపీలో 15 శాతం మేరకు ఉంటుందని వెల్లడించింది. అలాగే రాష్ట్ర ఆర్థిక లోటు జీఎస్‌డీపీలో 3.4 శాతంగా ఉందని పేర్కొంది. తెలంగాణకు ఆర్థిక సౌలభ్యం ఎక్కువే అని, ఖర్చును భరించేందుకు అప్పులు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

# కిసాన్ క్రెడిట్‌కార్డు రుణాల్లో ఆర్బీఐ మార్పులు

**ముంబయి, జూన్ 21:** దేశంలోని రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా సకాలంలో, ఈజీగా రుణాలు అందించడమే లక్ష్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. లోన్ల మంజూరు, రుణాల తిరిగి చెల్లిపుల కాల పరిమితిలో దేశవ్యాప్తంగా ఒకే విధమైన పారదర్శకత తీసుకురావడానికి పంట కాలాల నిర్వచనాన్ని ఆర్‌బీఐ ప్రామాణీకరించింది. కొత్త రూల్స్ 2027, జనవరి 1వ తేదీ నుంచే అమలులోకి వస్తాయని స్పష్టం చేసింది.బ్యాంకుల ఆదాయ గుర్తింపు, ఆస్తుల వర్గీకరణ రూల్స్‌కి అనుగుణంగా పంట కాలాన్ని రిజర్వ్‌బ్యాంక్ నిర్దేశించింది. స్వల్ప కాలిక పంటల కాలాన్ని గరిష్ఠంగా 12 నెలలుగా, దీర్ఘకాలిక పంట కాలాన్ని గరిష్ఠంగా 18 నెలలుగా ఖరారు చేసింది.

వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకు ఒక వ్యక్తి తీసుకునే రూ.2 లక్షల లోపు లోన్లకు బ్యాంకులు ఎటువంటి మార్జిన్ మనీ,అదనపు ష్యూరిటీ అడగకూడదు. హామీ లేని లోన్ల పరిమితిలోపు, రైతులు స్వచ్ఛందంగా బంగారం లేదా వెండిని తాకట్టు పెట్టి లోన్ తీసుకుంటే దానిని కొలెటర్ ఫ్రీ రూల్స్ ఉల్లంఘనగా పరిగణించరు. దేశంలోని రైతులకు పెట్టుబడి కష్టాలు తీర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం 1998లో ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకమే ఈ కిసాన్ క్రెడిట్ కార్డు.రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసేందుకు, సాగు ఖర్చుల కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లి మోసపోకుండా, బ్యాంకుల ద్వారా చాల తక్కువ వడ్డీకే రుణాలుఅందించడం ఈ కార్డు ఉద్దేశం. సాధారణంగా బ్యాంకులు ఇచ్చే రుణాలతో పోలిస్తే కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఇచ్చే రుణాలపై వడ్డీ చాలాతక్కువగా ఉంటుంది. కేసీసీ కింద లభించే రుణాలపై బేసిక్ వడ్డీ రేటు 7 శాతంగా ఉంటుంది. ఒక వేళ రైతు తీసుకున్న లోన్ రూ.3 లక్షల వరకు ఏడాదిలోపు కరెక్ట్ గా తిరిగి చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం అదనంగా 3 శాతం వడ్డీ సబ్సిడీ ఇస్తుంది. అంటే క్రమం తప్పకుండా రుణాలు చెల్లించే రైతులకు కేవలం 4 శాతం వడ్డీకే ఈ రుణం లభిస్తుంది. రూ.1.60 లక్షల వరకు ఎలాంటి షురిటీ అవసరం లేదు. కొన్ని బ్యాంకుల్లో దీనిని రూ.3 లక్షల వరకు కూడా పొడిగించారు. ఈ కార్డు కాల పరిమితి 5 సంవత్సరాల వరకు ఉంటుంది, రైతు క్రెడిట్ హిస్టరీ బాగుంటే ప్రతి ఏటా లోన్ లిమిట్ 10 శాతం పెంచుకుంటూ వెళ్తారు.




# వారంలో మూడు కంపెనీల ఐపిఒలు




**ముంబయి, జూన్ 21:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడంతో పబ్లిక్ ఇష్యూల సందడిషురూ అయింది. మెయిన్ బోర్డు కేటగిరీ నుంచి ఈవారం 3 కంపెనీలు ఐపీఓల ద్వారా నిధులు సమీకరించేందుకు సిద్ధమవుతున్నాయి. వాటర్ వేస్ లీజర్ టూరిజం (కార్డెలియా క్రూయిజెస్),జైపూర్‌కు చెందిన జువెలరీ కంపెనీ అద్వైత్ జువెల్స్, ఐటీ సొల్యూషన్స్ కంపెనీ సీఎస్ఎం టెక్నాలజీస్ కంపెనీలు ఐపీఓకు వస్తున్నాయి. ప్యాకింగ్ సొల్యూషన్స్ అందించే న్యాక్ ప్యాకేజింగ్ వచ్చే వారమే ప్రైస్ బ్యాండ్ నిర్ణయించనున్నాయి. వాటర్ వేస్ లీజర్ టూరిజం కంపెనీ పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ.585 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.769 నుంచి రూ.808గా నిర్ణయించారు. ఈనెల 23 నుంచి 25 వరకు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉండనుంది. పూర్తిగా షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా జారీ చేయనున్నారు. అద్వైత్ జువెల్స్ కంపెనీ ఐపీఓ ద్వారా రూ.165.16 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈనెల23వ తేదీన సబ్‌స్క్రిప్షన్ మొదలయి 25వ తేదీ ముగుస్తుంది. ధరల శ్రేణిని రూ.130 నుంచి రూ.138గా కంపెనీ నిర్ణయించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా 1.20 కోట్ల ఈక్విటీ షేర్లను కంపెనీ జారీచేస్తోంది. అప్పులు తీర్చేందుకు, నిర్వహణ ఖర్చులకు ఈ డబ్బులు వినియోగించనుంది. ఐటీ సేవల సంస్థ సీఎస్ఎం టెక్నాలజీస్ రూ.146 కోట్లను ప్రాథమిక మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.107 నుంచి రూ.113గా నిర్ణయించారు. ఈనెల 24వ తేదీ న ఈ సబ్‌స్క్రిప్షన్ మొదలై 27వరకు కొనసాగనుంది. ఇది కూడా పూర్తి ఫ్రెష్ షేర్లను జారీ చేయనుంది. క్విక్ కామర్స్ కంపెనీ జెప్టో ఐపీఓ ద్వారా రూ.10 వేల కోట్లు సమీకరించనుంది. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ రూ.13 వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ, రిలయన్స్ జియో సంస్థలు ముసాయిదా పత్రాలను సమర్పించాయి.

# టాటా మోటార్స్‌కు కమర్షియల్ ఈవీల ఆర్డర్




**న్యూఢిల్లీ:** దేశీయ ఆటో మొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలవిభాగంలో మరో రికార్డు సాధించింది.సరుకు రవాణా, లాజిస్టిక్స్,ప్రయాణికుల రవాణా విభాగాలకు చెందిన వివిధ సంస్థల నుంచి కంపెనీకి 3,400కుపైగా ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాల ఆర్డర్లు లభించినట్లు ఆదివారం ప్రకటించింది.ఈ ఆర్డర్లలో సుమారు 2,000చిన్న వాణిజ్య వాహనాలతోపాటు పికప్ వాహనాలు,900 ట్రక్కులు, 500 బస్సులు ఉన్నాయి. ఈ వాహనాలను ఈ కామర్స్, లాజిస్టిక్స్,ఎఫ్ఎంసీజీ,వినియోగ వస్తువుల పంపిణీ, నగర అంతర్గత రవాణా సేవలతో పాటు సిమెంట్, ఉక్కు, గనుల పరిశ్రమలు, విమానాశ్రయ కార్యకలాపాల్లో వినియోగించనున్నారు.ఈభారీ ఆర్డర్‌బుక్ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలపై వినియోగదారుల విశ్వాసం పెరుగుతున్నట్లు సూచిస్తోందని తెలిపింది.దేశంలో అతిపెద్ద కమర్షియల్ వెహికల్ తయారీ సంస్థ అయిన టాటామోటార్స్,విస్తృత ఎలక్ట్రిక్ వాహనాల శ్రేణితో పాటు ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు,ఫైనాన్సింగ్ పరిష్కారాలు, ఫ్లీట్ మేనేజ్‌మెంట్ సేవలు మరియు వాహనాల నిరంతర వినియోగాన్ని నిర్ధారించే కార్యక్రమాల ద్వారా ఈ మార్పుకు మద్దతు అందిస్తున్నట్లు తెలిపింది.గత ఏడాదిలో కంపెనీ ఏస్ ప్రో ఈవీ, ఏస్ ఈవీ, ఇంట్రా ఈవీ వంటి కొత్త మోడళ్లను ప్రవేశపెట్టి సరుకు రవాణా విభాగాన్ని బలోపేతం చేసింది.అల్ట్రా ఈవీ శ్రేణి, ప్రైమా ఈవీ 55టీ ట్రాక్టర్, ప్రైమా ఈవీ 28టీ టిప్పర్ వంటి మధ్యస్థ, భారీ వాణిజ్య వాహనాలను కూడా మార్కెట్లోకి తీసుకొచ్చింది. ప్రయాణికుల రవాణావిభాగంలో స్టార్‌బస్ ఈవీ మరియు అల్ట్రా ఈవీ బస్సులు కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత విస్తరించేందుకు టాటా మోటార్స్ 14కు పైగా ఛార్జింగ్ పాయింట్ ఆపరేటర్లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది.

# ఆస్ట్రియాకు 22.6టన్నుల కోడిగుడ్ల పొడి ఎగుమతి




**న్యూఢిల్లీ:** ఎగుమతుల్లో ప్రత్యేకించి శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతుల రంగంలో కొత్త అధ్యాయానికి భారత్ నాందిపలికింది. దేశ చరిత్రలో తొలిసారిగా ఎండిన కోడిగుడ్ల పొడి (డ్రైడ్ హోల్ ఎగ్‌పౌడర్) వాణిజ్యపరంగా ఆస్ట్రియాకు ఎగుమతి అయ్యింది. ఒడిశాలోని బాలాంగిర్ జిల్లా నుంచి 22.6 మెట్రిక్ టన్నుల సరుకును యూరప్‌కు పంపడం ద్వారా భారత్ మరో కీలక మైలురాయిని అధిగమించింది.

ఒడిశాకు చెందిన ఓవో ఫార్మ్ ప్రైవేట్ లిమిటెడ్ ఉత్పత్తి చేసిన ఈ సరుకును వర్చువల్ విధానంలో అధికారులు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అపెడా చైర్మన్ అభిషేక్ దేవ్, ఒడిశా మత్స్య మరియు పశుసంవర్ధక శాఖ కమిషనర్ కమ్ సెక్రటరీ ప్రేమ్‌చంద్, బాలాంగిర్ కలెక్టర్ గౌరవ్‌శివాజీ ఇసల్వార్ తదితరులు పాల్గొన్నారు. కోడిగుడ్లను పాశ్చరైజేషన్, స్ప్రేడ్రైయింగ్ పద్ధతుల్లో పొడిగా మార్చడం ద్వారా అవి ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి. బేకరీ, కాన్ఫెక్షనరీ, నూడుల్స్ వంటి ఆహార తయారీ పరిశ్రమల్లో ఈ పొడికి విశేష డిమాండ్ ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ శుద్ధి చేసిన పౌల్ట్రీ ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణకు ఈ పరిణామం నిదర్శనంగా నిలుస్తోంది.

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని అపెడా ఈ ఎగుమతి ప్రక్రియకు పూర్తి స్థాయి సహకారం అందించింది.

తాజా విజయంతో యూరప్ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు మరింత గుర్తింపు లభించడమే కాకుండా, ఒడిశాలోని వ్యవసాయాధారిత శుద్ధి రంగంలో (ఆగ్రోప్రాసెసింగ్) పెట్టుబడులకు మార్గం సుగమం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.